RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 53 | ఎడిటర్ : బి. వెంకటేశం | సోమవారం,జూన్ 09 , 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## ప్రభుత్వ లాంఛనాలతో మాగంటి గోపీనాథ్ అంత్యక్రియలు పూర్తి



**హైదరాబాద్,జూన్ 07:** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అంత్యక్రియలు ముగిశాయి. జూబ్లీహిల్స్ మహా ప్రస్థానంలో అంత్యక్రియలను మధ్యాహ్నం ప్రభుత్వ అధికారిక లాంఛనాల మధ్య నిర్వహించారు. గోపీనాథ్ అంతిమ సంస్కారాలకు బీఆర్ఎస్ నేతలు హాజరయ్యారు. మాగంటి గోపీనాథ్ భౌతికకాయానికి పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అంతకు ముందు గాల్లోకి మూడురౌండ్లు కాల్పులు జరిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు పలువురు నేతలు అంతిమ సంస్కారాల్లో పాల్గొన్నారు. అంతకు ముందు అంతిమయాత్రలో పాడెను మోశారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అయిన మాగంటి గోపీనాథ్ ?గత మూడు రోజులుగా గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో ఆరోగ్య సమస్యలతో చికిత్స పొందు తున్నారు. ఆదివారం ఉదయం వేకువ జామున 5.45 గంటల ప్రాంతంలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గుండెపోటుతో ఈ నెల 5న ఆయన ఏఐజీలో చేరారు. ఈ నెల 5న ఇంట్లో ఉన్న సమయంలో హఠాత్తుగా గుండెపోటుకు గురయ్యారు. దాంతో వెంటనే కుటుంబీకులు గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రికి తరలించారు.పరీక్షించిన వైద్యులు, ఎమ్మెల్యే కార్డియాక్ అరెస్ట్‌కు గురైనట్లు గుర్తించారు.

### మాగంటి భౌతికకాయాన్ని చూసి విలపించిన కేసీఆర్

**హైదరాబాద్,జూన్ 07:**మాగంటి గోపీనాథ్ కు టుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ అధి నేత, మాజీ సీఎం కేసీఆర్.. గోపీనాథ్ భౌతికకా యాన్ని చూసి విలపించారు. గంభీరమైన వ్యక్తి త్వంతో కనిపించే ఆయన కంటతడి పెట్టుకున్నారు. బీఆర్ఎస్‌కు చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాంగటి అకాల మృతిపట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ అధినేత , మాజీ సీఎం కేసీఆర్ గోపీనాథ్ భౌతికకాయాన్ని చూసి విలపించారు. గంభీరమైన వ్యక్తిత్వంతో కనిపించే ఆయన కంటతడిపెట్టు కున్నారు. బీఆర్ఎస్‌కు చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాంగటి అకాల మృతిపట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. మాగంటి గోపినాథ్ మృతి వార్త తెలియగానే ఎర్రవల్లి ఫాంహౌస్ నుంచి మాదాపూర్‌లోని మాగంటి నివాసానికి చేరుకున్న



కేసీఆర్.. గోపినాథ్‌ను అలా చూసి కంటతడి పెట్టుకున్నారు. కేసీఆర్ వెంట కేటీఆర్, హరీష్ రావు సహా.. పలువురు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు ఉన్నారు. అంతకు ముందు.. మాగంటి గోపీనాథ్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ మాజీ సీఎం కేసీఆర్ సంతాపం ప్రకటించారు.

# తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ

## నూతన మంత్రులు, డిప్యూటీ స్పీకర్ నియామకం

**వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరికి మంత్రి పదవులు**

**శాసనసభ ఉపసభాపతిగా రామచంద్రు నాయక్ నియామకం**

**ఈ నలుగురు నేతలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు**





**హైదరాబాద్,జూన్ 07:**తెలంగాణ క్యాబినెట్ విస్తరణ జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, నూతన మంత్రులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విషెస్ తెలియజేశారు. నూతన మంత్రులుగా వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి అవకాశం దక్కించుకున్న సంగతి తెలిసిందే. అదేవిధంగా, శాసనసభ ఉపసభాపతి (డిప్యూటీ స్పీకర్)గా రామచంద్రు నాయక్ నియమితులయ్యారు. దీనిపై రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. "నూతన మంత్రులుగా బాధ్యతలు స్వీకరించబోతున్న వివేక్ వెంకట స్వామి గారు, అడ్లూరి లక్ష్మణ్ గారు, వాకిటి శ్రీహరి గారికి నా అభినందనలు. శాసనసభలో ఉప సభాపతి బాధ్యతలు స్వీకరించబోతున్న రామచంద్రు నాయక్ గారికి నా అభినందనలు..." అని పేర్కొన్నారు.కాగా, మంత్రివర్గంలో చాన్స్ దక్కించుకున్న ఈ ముగ్గురు కూడా తొలిసారి ఎమ్మెల్యేలు కావడం విశేషం. వివేక్ వెంకట స్వామి గతంలో ఎంపీగా పనిచేసిన సంగతి తెలిసిందే. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన చెన్నూరు నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఇక వాకిటి శ్రీహరి మక్తల్ అసెంబ్లీ స్థానం నుంచి గెలుపొందగా, అడ్లూరి లక్ష్మణ్ ధర్మపురి సెగ్మెంట్లో విజేతగా నిలిచారు. శాసనసభలో ఉప సభాపతి బాధ్యతలు స్వీకరించబోతున్న రామచంద్రు నాయక్ గారికి నా అభినందనలు...ఈసారి తెలంగాణ కేబినెట్ విస్తరణలో కాంగ్రెస్‌లో మంత్రి పదవులు ఆశించి పలువురు నేతలు భంగపడ్డారు. వారిని అగ్రనేతలు బుజ్జగిస్తున్నారు. పదవులు రాలేదని నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అసంతృప్తితో ఉన్న నేతలకు ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రి పొన్నం ప్రభాకర్, మహేష్‌గౌడ్, వేం నరేందర్‌రెడ్డి సర్దిచెబుతున్నారు. అయితే మాజీమంత్రి సుదర్శన్‌రెడ్డి నివాసానికి కాంగ్రెస్ పెద్దలు చేరుకున్నారు. మంత్రివర్గ విస్తరణపై సుదర్శన్‌రెడ్డి మొదటి నుంచి ఆశలు పెట్టుకున్నారు. కేబినెట్ విస్తరణలో తనకు అవకాశం రాలేదని అసంతృప్తిలో ఆయన ఉన్నారు. ఎమ్మెల్యే రాజ్‌గోపాల్‌రెడ్డితో సహా ఇతర నేతల ఇళ్లకు మీనాక్షి నటరాజన్, నేతలు వెళ్లారు.

### దత్తాత్రేయది ఆదర్శ రాజకీయ జీవితం: చంద్రబాబు




అమరావతి: హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ ను దత్తన్న అని అభిమానంగా పిలుచుకుంటారని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. జెంటిల్ మెన్ కు ప్రతిరూపం బండారు దత్తాత్రేయ అని సిఎం కొనియాడారు. హైదరాబాద్ లో ' ప్రజల కథే నా ఆత్మకథ' బండారు దత్తాత్రేయ ఆటోబయోగ్రఫీ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. సాధారణ కార్యకర్త నుంచి జాతీయ నేతగా ఎదిగారని, ఎన్నో పోరాటాలు చేశారని, ఉద్యమాలు, సంఘర్షణలు ఎదుర్కొన్నారని అన్నారు. దత్తాత్రేయ కోరుకుంది జనహితం.. ఆయనది లౌకికవాదం అని చెప్పారు. బండారు దత్తాత్రేయ పాటించేది మత సామరస్యం అని అలయ్ బలయ్ పేరుతో అన్నివర్గాలను ఏకతాటిపైకి తెచ్చారని ప్రసంసించారు. అందరినీ కలిపేందుకు దత్తాత్రేయ వేదిక రూపొందించారని, బండారు దత్తాత్రేయకు విరోధులు ఎవరూ ఉండరని అన్నారు.

## స్కూల్ మోడీ.. కాలేజ్ చంద్రబాబు

# దగ్గర చదువుకున్నా..

## పుస్తకావిష్కరణలో సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర ప్రసంగం



**హైదరాబాద్,జూన్ 07:**హైదరాబాద్‌లోని శిల్పకలావేదికలో ఆదివారం హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ జీవిత చరిత్ర ఆధారంగా రాసిన ప్రజల కథే నా ఆత్మకథ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలతో అనుబంధాన్ని ఆత్మకథ పుస్తకంలో దత్తాత్రేయ పంచుకున్నారని తెలిపారు. ఆయన నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమం తెలంగాణ ఉద్యమానికి ఒక స్ఫూర్తిగా పనిచేసిందని కొనియాడారు. గౌలిగూడ గల్లీ నుంచి హర్యాణ గవర్నర్‌గా దత్తాత్రేయ ఎదిగారని అన్నారు. తన సుదీర్ఘ ప్రయాణంలో దత్తాత్రేయ ఎన్నో ఒడిదుడుకులు చూశారని తెలిపారు. ఏ రోజూ దత్తాత్రేయ ప్రజలతో సంబంధాలు కోల్పోలేదన్నారు. దత్తాత్రేయ, కిషన్ రెడ్డితో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని వివరించారు. అలయ్ బలయ్‌తో రాజకీయలకు అతీతంగా కార్యక్రమం నిర్వహించే వారని తెలిపారు. పుస్తకావిష్కరణకు అన్ని పార్టీల నేతలు వచ్చారని, దత్తాత్రేయ బీజేపీ నేత అని.. పార్టీ కార్యక్రమం అనే భావన ఎవరికీ లేదని, ఒక మర్యాద కలిగిన రాజకీయ నాయకుడిగా చూస్తారని హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా రాజకీయాల్లోకి వచ్చే వారు దత్తాత్రేయ ఆటో బయోగ్రఫీ పుస్తకం చదవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఆయనను చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉందన్నారు. జాతీయ స్థాయిలో వాజ్‌పేయికి ఉన్న గౌరవం.. రాష్ట్ర స్థాయిలో బండారు దత్తాత్రేయకు ఉ ందన్నారు. హైదరాబాద్‌లో నేతలు పీజేఆర్, బండారు దత్తాత్రేయ పేదల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని అన్నారు. ఎవరికీ ఏ కష్టమొచ్చినా.. ఏదైనా అవసరం ఉ న్నా.. జంటనగరాల్లో పేదలకు కష్టం వచ్చినపుడు గుర్తొచ్చేది వీరు ఇద్దరే అని కొనియాడారు. తాము తీసుకునే నిర్ణయాల్లో పీజేఆర్, దత్తాత్రేయ స్ఫూర్తి ఖచ్చితంగా ఉంటుందని అన్నారు. ఇటీవల ప్రధాని మోడీతో నీతి ఆయోగ్ కార్యక్రమంలో పాల్గొన్న విషయాన్ని గుర్తుకు చేశారు. మధ్యాహ్నం తినే సమయంలో ప్రధానితో ఈ విషయం మాట్లాడినట్లు చెప్పుకొచ్చారు. స్కూల్ మోడీ దగ్గర, కాలేజ్ ఏపీ సీఎం చంద్రబాబు దగ్గర చదువుకున్నా.. ఇప్పుడు ఉద్యోగం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దగ్గర చేస్తున్నానంటూ రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

### లాస్ ఏంజిల్స్‌లో హైటెన్షన్..



అమెరికాలోని అక్రమ వలసదారుల ఏరివేత నేపథ్యంలో ఫెడరల్ అధికారులు లాస్ ఏంజిల్స్ లో చేపట్టిన ఆకస్మిక తనిఖీలు తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీశాయి. ఈ నేపథ్యంలో తాజాగా యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆందోళనకారులను తీవ్రంగా హెచ్చరించారు. ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఒక పోస్టు పెట్టారు.. అందులో కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్, లాస్ ఏంజెలెస్ మేయర్ కరెన్ బాస్ తమ బాధ్యతలను నిర్వర్తించలేరనే.. విషయం అందరికీ తెలుసు అని రాసుకొచ్చారు. ఇక, ఫెడరల్ ప్రభుత్వం జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరిస్తుంది అని తేల్చి చెప్పారు. నిరసనకారులు, దోపిడీదారుల సమస్య వలే పరిష్కరిస్తామని ట్రంప్ వెల్లడించారు. ఇక, లాస్ ఏంజెలెస్ ఘటనపై శ్వేత సౌధం డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ స్టీఫెన్ మిల్లర్ తీవ్రంగా మండిపడ్డారు.

## మరోసారి భగ్గుమన్న మణిపూర్

**న్యూఢిల్లీ,జూన్, 08:**మణిపూర్ ఆదివారం మరో సారి భగ్గుమంది. తెగల మధ్య ఇన్నాళ్ల సంకుల సమరం మరింత అరాచకానికి దారితీసింది. మైతీ తెగ నాయకుడు అరంబాయ్ టెన్గోల్ (ఎటి) వర్గం నాయకుడు కన్నన్‌సింగ్ అరెస్టు తరువాత నిరసనలు చెలరేగాయి. ఈ దశలోనే నిరసనకారులు తమ వంటిపై పెట్రోలు పోసుకుని , ఆత్మాహుతికి పాల్పడుతామని బెదిరించిన ఘటనల వీడియోలు ఇప్పుడు మణిపూర్ అంతటా ప్రచారంలోకి వచ్చాయి. పరిస్థితిని చక్కదిద్దేందుకు అధికార యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టింది. ఇంఫాల్ లోయ ప్రాంతంలోని ఐదు జిల్లాలో వెంటనే ఇంటర్నెట్ సౌకర్యం నిలిపివేశారు. వదంతులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. భద్రతా బలగాలు పలు చోట్ల పహారా సాగిస్తున్నాయి. జిల్లాల్లో నిషేధాజ్ఞలు వెలువరించారు. శనివారం రాత్రి మైతీ తెగ నేతను పోలీసులు అరెస్టు చేసి తీసుకువెళ్లారు. విషయం సామాజిక మాధ్యమాల ద్వారా తెలియగానే ఆయన అభిమానులు పెద్ద ఎత్తున వీధులలోకి వచ్చారు.కొన్ని ప్రాంతాలలో నల్లటి దుస్తులు వేసుకున్న నిరసనకారులు తమను తాము కాల్చుకుంటామని బెదిరించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. తమ నేతను విడిచిపెట్టాలని నిరసనకారులు పోలీసులతో తలపడ్డారు.



ఈ దశలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. పలు చోట్ల తెగల నడుమ ఘర్షణలు చోటుచేసుకుంటున్నట్లు అనధికారిక వార్తలు వెలువడ్డాయి. తమ ముందు కన్పించిన ప్రభుత్వ సిబ్బందితో నిరసనకారులు ఘర్షణలకు దిగారు. దీనితో వీరిని అదుపులో పెట్టడం సమస్య అయింది. భద్రతా బలగాలతోనే నిరసనకారులు తలపడిన వార్తలతో ఉద్రిక్తతలు రాజుకున్నాయి. ఇంఫాల్‌లో పరిస్థితి దిగజారింది. ఓ గుంపు ఖురాయ్ లాంలంగ్ ప్రాంతంలో ఓ బస్సుకు నిప్పు అంటించింది. రాజ్‌భవన్‌కు అతి సమీపంలోనే ఈ ఘటన జరిగింది. అల్లరిమూకలను చెదరగొట్టేందుకు భద్రతా బలగాలు శ్రమించాల్సి వచ్చింది.

### దేశంలో ఆరువేలకు పైగా పెరిగిన కరోనా కేసులు

**న్యూఢిల్లీ,జూన్, 08:**గత రెండు రోజుల్లో కొత్తగా 769 కరోనా సాంక్రమిక కేసులు పెరగడంతో దేశంలో కరోనా క్రియాశీలక కేసుల సంఖ్య ఆరువేల మార్కును దాటేసింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదివారం డేటాను విడుదలచేసింది. పెరుగుతున్న కేసుల నేపథ్యంలో కేంద్రం మాక్ డ్రిల్స్ చేపట్టి సంసిద్ధతను తనిఖీ చేసింది. అంతేకాక తగినంత ఆక్సిజన్, ఐసోలేషన్ బెడ్స్, వెంటిలేటర్స్, అత్యవసర ఔషధాలు ఉండేలా చూసుకోవాలని అన్ని రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు జారీచేసింది.



## తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో ఎన్‌డిఏ ప్రభుత్వాలు వస్తాయి: అమిత్ షా

**న్యూఢిల్లీ,జూన్, 08:**తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో జరిగే 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రాష్ట్రాల్లో ఎన్‌డిఏ ప్రభుత్వాలు అధికారంలోకి వస్తాయని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆదివారం అన్నారు. ఆయన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మదురై 'పరివర్తన' నగరంగా కీర్తించారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి, ఎఐఎడిఎంకె కలసి ఎన్‌డిఏ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. తమిళనాడులోనే కాదు పశ్చిమ బెంగాల్‌లో కూడా ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. ఏప్రిల్‌లో తాను తమిళనాడు సందర్శిస్తానని, ఎఐఎడిఎంకెతో సంబంధాలు పునరుద్ధరిస్తానని అన్నారు. ఇదిలావుండగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నాయినార్ నాగేంద్రన్ డిఎంకె ప్రభుత్వాన్ని తన ప్రసంగంలో విమర్శించారు. పశ్చిమ కొంగు ప్రాంతంలో పోలీసులు వయో వృద్ధులపై లక్షిత దాడులు చేయడాన్ని ఆయన ప్రశ్నించారు. తమిళనాడులో శాంతిభద్రతల పరిస్థితి క్షీణించిందన్నారు. తాను వీలయినంత గరిష్ఠంగా అసెంబ్లీకి ఎంఎల్ఏలను తీసుకెళతానని ఆయన ప్రతిజ్ఞ చేశారు. ఇదిలావుండగా పార్టీ కార్యకర్తలు సంకల్పంతో పనిచేయాలని, డిఎంకెను అధికారం నుంచి దించేసే లక్ష్యంతో పనిచేయాలని బిజెపి నాయకుడు కె. అన్నామలై అన్నారు.



## నకిలీ విత్తనాలు అమ్ముతున్న వ్యాపారస్తులపై
# కఠిన చర్యలు తీసుకోవాలి

### రైతులను మోసం చేస్తున్న విత్తనాల వ్యాపారస్తులు-సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి. ప్రవీణ్ కుమార్



సదాశివపేట:సదాశివపేట పట్టణంలో ఉన్న ఎరువుల విక్రయ దుకాణాల్లో నకిలీ విత్తనాలు అమ్ముతున్న వ్యాపారస్తులపైన కఠిన చర్య తీసుకొని రైతులకు న్యాయం చేయాలని, సదాశివపేట లో ఉన్న ప్రతి దుకాణాల్లో జిల్లాస్థాయి అధికారుల పర్యవేక్షణ చేయాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుసదాశివపేట పట్టణంలో అనేక ఎరువుల దుకాణాల్లో నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్టు ప్రచారం జరుగుతుంది. ఈ ప్రచారం వలన రైతులు నష్టపోయే పరిస్థితి ఉంది అన్నారు. పట్టణంలో ఏ దుకాణాల్లో నకిలీ విత్తనాలు అమ్ముతున్నారో అధికారులు పర్యవేక్షణ చేసి నిజానిజాలను బయటపెట్టాలని ఆయన కోరారు. గతంలో కూడా బొబ్బిలిగామ గ్రామం రైతులు పత్తి విత్తనాలు తీసుకొని పోతే అసలు పత్తి పంట రాలేదు నకిలీ విత్తనాలు కొన్నాము మేము మోసపోయామని గతంలో పెద్ద ఎత్తున ఆందోళన జరిగింది . నకిలీ విత్తనాలు వాడడం వల్ల పత్తి పంట రాకపోవడం వల్ల అప్పులపాలై రైతులు ఆత్మహత్య చేసుకున్న పరిస్థితి ఈ ప్రాంతంలో ఉంది అన్నారు . ప్రతి సంవత్సరం కూడా వ్యాపారస్తులు కొంతమంది నకిలీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేస్తున్నారు. రైతులను మోసం చేస్తే వ్యాపారస్తులపైన అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అగ్రికల్చర్ అధికారులు ఎందుకు ప్రతి దుకాణాలు పర్యవేక్షణ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. అధికారుల యొక్క నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. లాభాలే పరమ వదిగా పనిచేసే వ్యాపారస్తులు నకిలీ విత్తనాలు అమ్ముతున్నారు ఈ ప్రాంతంలో గతంలో లాగా జరగకుండా ఇప్పటినుండే అధికారులు వెంటనే స్పందించి నకిలీ విత్తనాలు అమ్ముతున్న వారిపైన కట్ల చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు

## మాగంటి గోపీనాథ్ పార్థివ దేహాన్ని సందర్శించి
# నివాళులర్పించిన మాజీ ఎంపీ నామ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 8):జూబ్లీ హిల్స్ శాసన సభ్యులు, హైదరాబాద్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాగంటి గోపినాథ్ పార్థివ దేహాన్ని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు లతో కలిసి బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సందర్శించి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజకీయాల్లో అంచలంచెలు గా ఎదుగుతూ ప్రజా తీర్పుతో మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన ఆయన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేశారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ లో ఉన్న నాటి నుండి నేటి వరకు గోపీనాథ్ తో ఉన్న సుధీర్ఘ అనుబంధాన్ని ఈ సందర్భంగా మాజీ ఎంపీ నామ గుర్తు చేసుకున్నారు. హాస్పిటల్ లో చేరిన రోజు వెంటనే వెళ్లి ఆయనను పరామర్శించడం జరిగిందని ఆనారోగ్యం నుండి కోలుకొని త్వరలోనే తిరిగి మన ముందుకు వస్తారని అనుకున్నానని కానీ ఇలా జరుగుతుందని ఊహించలేదన్నారు. గోపినాథ్ మృతితో మంచి మిత్రుడని కోల్పోవడం దురదృష్టకరమన్నారు. ఆయన మృతి పార్టీకి, హైదరాబాద్ జిల్లా ప్రజలకు తీరని లోటని నామ పేర్కొన్నారు. ఆయన ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సమయంలో భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని అందించాలని నామ ఆకాంక్షించారు.

# చదువు జీవితాన్ని వెలిగించే దీపం

### - గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలు - విశ్రాంత ఉద్యోగుల ప్రోత్సాహం మరువలేనిది - డి.ఎస్.పి అబ్దుల్లారెహమాన్



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 08జూన్ ( తెలంగాణ పత్రిక) కొత్తగూడెం పట్టణంలో గల జిల్లా గ్రంధాలయం నందు సీనియర్ సిటిజన్స్ విద్యానగర్ కాలనీ వారి ఆధ్వర్యంలో పదివేల రూపాయలు విలువ చేసే సాధారణ వేడి , చల్లని , త్రాగునీరు అందించే వాటర్ కూలర్ ను జిల్లా గ్రంథాలయానికి డి.ఎస్.పి ఆర్ఎస్ రెహమాన్ గారు ఆధ్వర్యంలో అందజేశారు . ఈ సందర్భంగా డివిస్పీ గారు మాట్లాడుతూ చదువు జీవితాలనివెలిగించే చక్కటి దీపం అని, సామాన్య కుటుంబాన్ని సంపన్న కుటుంబం గా తీర్చిదిద్దుతుందని ఆయన అంటూ కష్టపడి, ఇబ్బందులను ఓర్చుకుని మంచిగా చదువుకున్న వారు నేడు ఉన్నత స్థానాల్లో నిలిచారని చెప్పారు. నేటి రోజుల్లో చదువుకునేందుకు ప్రభుత్వాలు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నాయని, కనీస మౌలిక సదుపాయాలు లేని రోజుల్లో వీధి దీపాలు కిరోసిన్ లాంతర్ల ముందు కూర్చుని చదువులు సాగించారని చెప్పుకొచ్చారు. విద్యార్థులు ఓ లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని చదివిన నాడు లక్ష్యం సహకారం అవుతుంది, కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదన్నారు. గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలు వంటివనీ, వాటిని సద్వినియోగం చేసుకొని మంచి వాతావరణంలో చదువుకోవాలని సూచించారు. గ్రంథాలయాలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు సదుపాయాలు కల్పిస్తుందని మెరుగైన సమాజాన్ని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. విశ్రాంత ఉద్యోగులు తమకు వచ్చే నెలవారి పింఛన్లలో మంచి సమాజాన్ని ఏర్పాటు చేసేందుకు గ్రంథాలయాల్లో ఉన్న అవసరాలను గుర్తించి వాటిని సమకూర్చేందుకు ముందుకు రావడం గర్వకారణం అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బ్రతుకులను బంగారు మయంగా మలుచుకోవాలని, మన ప్రవర్తన ఆధారంగానే జీవితాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు జి మణి మృదుల సీనియర్ సిటిజెన్ సభ్యులు ప్రెసిడెంట్ కోట్ల నాగేశ్వరరావు, సెక్రటరీ సురేష్ కుమార్ ట్రెజరర్ ధర్మరాజు, కేశవరావు విద్యార్థిని విద్యార్థులు పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## పల్లెప్రజల జీవన ప్రమాణాల
# మార్పుకు నాంది పలికింది ఎర్రజెండానే

### - అసమానతలులేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం- అన్యాయం, దోపిడీ, అణచివేతలున్నంతకాలం ఎర్రజెండా ఉంటుంది- 'ఆపరేషన్ కాగార్'తో ప్రజలనుంచి ఎర్రజెండాను దూరం చేయలేరు- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా- ఉల్లాసంగా ఉమ్మడి బంగారుచెలక, మైలారం జీపీల సిపిఐ గ్రామశాఖల మహాసభలు- తిప్పగుట్ట గ్రామంలోర్యాలీ-భారీగా తరలివచ్చిన గిరిజనం



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ ,08 జూన్( తెలంగాణ పత్రిక):కొత్తగూడెం/ లక్ష్మీదేవిపల్లి : దోపిడీ, అణచివేతకు గురవుతూ దుర్భరజీవితం గడుపుతున్న ఏజెన్సీ పల్లె ప్రజల జీవన ప్రమాణాల మార్పుకు నంది పలికి ఆధునికతవైపు నడిపించింది ఎర్ర జెండానేనని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. రాష్ట్ర వ్యాపిత జరుగుతున్న మహాసభల్లో భాగంగా ఆదివారం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని మైలారం, బంగారుచెలక, చింతకుంట, పూనుకుడుచెలక, లక్ష్మీపురం, బొజ్జలగూడెం గ్రామపంచాయతీల పరిధిలోని 31 గ్రామశాఖల సంయుక్త మహాసభ తిప్పగుట్ట గ్రామంలో జరిగింది. మహాసభ సందర్భంగా గ్రామంలోని వీధిలో భారీ ప్రదర్శన నిర్వహించారు. పార్టీ జెండాను ఎగురవేసిన మహాసభను సాబీర్ పాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని, అన్యాయం, దోపిడీ, అణచివేతలున్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని స్పష్టం చేశారు. ఉమ్మడి బంగారుచెలక, మైలారం గ్రామపంచాయతీ పరిధిలో పేదల పక్షాన నిలబడి అనేక భూపోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వహించి వేలాది ఎకరాలను పేదలకు పంచి బతుకు దారి చూపిందని, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషిచేసిందని, ఆ పోరాటాల ఫలితంగానే గ్రామీణ జనం కమ్యూనిస్టు పార్టీకి బలమయ్యారన్నారు. ఇక్కడి ప్రజలను చైతన్యవంతం చేసి ప్రశ్నించే, ఎదురించే, పోరాడే తత్వాన్ని నేర్పిందని పేర్కొన్నారు. కమ్యూనిస్టులు లేకుండా చేయాలని కుట్రలు చేసిన వారిని ఇండ్లకే పరిమితం చేసిన పోరాట పటిమా ఈ ప్రాంత గ్రామీణ ప్రజలదని అన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను, కమ్యూనిస్టులను లేకుండా చేయాలని కేంద్రంలోని మోడీషా ద్వయం కలలు కంటోందని, ఎర్ర జెండాను, కమ్యూనిజాన్ని ప్రజల నుంచి దూరం చేయలేరన్నారు. మావోయిస్టులను, కమ్యూనిస్టులను లేకుండా మోయాలనుకోవడం వారి అవివేకమని, ఆపరేషన్ కగార్ చర్యలకు స్వస్తి చెప్పి ప్రజలకు కావాల్సిందేంటో గుర్తించి వాటిని ప్రజల ధరించేందుకు కేంద్రం పూనుకోవాలని సూచించారు. అనంతరం 31 గ్రామాల నూతన కమిటీలను పార్టీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు దీటి లక్ష్మీపతి, నాయకులు నూనావత్ గోవిందు, కంటెం సత్యనారాయణ, దారా శ్రీనివాసరావు, జోగా రామయ్య, సపావట్ రవి, బానోత్ నెహ్రు, జర్పుల ఉపేందర్, పరిపర్తి రాజు, జోగా రాజబాబు, కోడి లింగయ్య, జలీల్ పాషా, శర్వన్, జనార్ధన్, లాలూ, లక్ష్మీనారాయణ, వరుస రామస్వామి, ముత్తయ్య, మోహన్, శంకర్, గోపాల్, జానయ్య, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ వనపర్తి
# పట్టణ నూతన ఇన్చార్జిగా బి.శ్రీశైలం

### - బిజెపి పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ

వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 08 తెలంగాణ పత్రిక: వనపర్తి పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు ఉందేకోటి అంజి, జి.ఉపేందర్ యాదవ్ కాటమోని రాణి గౌడ్, అశ్విని గోవింద్ పట్టణ ప్రధాన కార్యదర్శులుగా దంతోజు నవీన్ చారి నల్లవోతుల అరవింద్, కార్యదర్శులుగా కడమంచి శివ అశ్విని పవన్ మందడి మనిషా కే.రేణుక పట్టణ కోశాధికారిగా కూన శ్రీకాంత్ సోషల్ మీడియా కన్వీనర్ గా వంశీ యాదవ్ పట్టణ కార్యవర్గ సభ్యులుగా వసంత్ కుమార్ రెడ్డి కిషోర్ కుమార్ ఉందే కోటి వెంకటేష్ శ్రీకాంత్ లతో కలిపి 46 మందితో వనపర్తి పట్టణ కార్యవర్గాన్ని పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ నూతనంగా నియామకమైన వనపర్తి పట్టణ కమిటీ పదాధికారులు కార్యవర్గం మున్సిపాలిటీలో పార్టీ విస్తరణకు అహర్నిశలు క్షమించి రాబోయే మున్సిపల్ ఎన్నికలలో మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగరవేసే విధంగా కార్యాచరణ రూపొందించుకొని స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో



బిజెపి రాష్ట్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి చదువు రాజేందర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి వనపర్తి పట్టణ ఇన్చార్జి బి శ్రీశైలం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి మహిళా మోర్చా రాష్ట్ర సహకోశాధికారి జ్యోతి రమణ జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి వెంకటేశ్వర్ రెడ్డి సీతారాములు మాజీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు జూన్ 8( తెలంగాణ పత్రిక)యోజకవర్గ పరిధిలోని ముదిరాజుల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారుఅమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని నవ్య రోడ్డులో నూతనంగా నిర్మించ తలపెట్టిన ముదిరాజ్ భవనం పనులకు ఆయన ఆదివారం ఉదయం శంకుస్థాపన చేశారుఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సేవా దృక్పథం.. ధైర్యానికి మారుపేరైన ముదిరాజులు తెలంగాణ సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారనిఅన్నారునియోజకవర్గంలో ముదిరాజుల కోసం సొంత నిధులచే సంక్షేమ సంఘ భవనాలు నిర్మించడం జరుగుతుందని తెలిపారు పటాన్చెరులోని ముదిరాజ్ భవన్ను రెండు కోట్ల రూపాయల సొంత నిధులతో ఆధునీకరించడం జరిగిందని గుర్తు చేశారు అమీన్పూర్ లో నిర్మిస్తున్న ముదిరాజ్ భవన్ నిర్మాణానికి సైతం త్వరలోనే నిధులు అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ ముదిరాజులకు తగు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని తెలిపారు పటాన్చెరు నియోజకవర్గము నుండి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందడంలో ముదిరాజులు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు చంద్రకళ గోపాల్, కొల్లూరి మల్లేష్, బాలరాజు, ఉపేందర్, కృష్ణ, బిజీలీ రాజు, చదువుల మల్లేష్, రాములు, బాశెట్టి అశోక్, రాజేష్, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పందిపేట విద్యార్థులు ఆదర్శప్రాయులు

### ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి , జూన్ 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం పందిపేట గ్రామ పూర్వ విద్యార్థులు విద్యార్థులకు ఆదర్శవంతంగా జిల్లాలో నిలుస్తూ తమ వంతు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు కామారెడ్డి పాల్వంచ మండలం ఫరీద్ పేట గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ మరియు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ షట్కార్గారు. రేరా కమిషనర్. కామారెడ్డి పూర్వ కలెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు పాఠశాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఫరీద్ పేట పూర్వ విద్యార్థులు నియోజకవర్గానికి ఆదర్శంగా నిలిచారు అందరూ కలిసి గ్రామ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు అలాగే బాధ్యతగా గ్రామస్తులు అందరూ కలిసి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించేలా చూడాలన్నారు తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో విద్య భివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యా రంగాల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలబెట్ట పోతున్నారు విద్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించింది డీఎస్సీ ప్రకటించి 10వేల మందికి





పైగా ఉపాధ్యాయులను నియమించాం. విద్య, వైద్య రంగాల్లో ప్రక్షాళనకు విప్లవాత్మక చర్యలు తీసుకున్నాం. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని మేం విశ్వసించాం. ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ప్రమాణాలు పెంచేందుకు విద్యా కమిషన్ ను నియమించాం. మెరుగైన విద్య వ్యవస్థ ఏర్పాటుకు సమగ్ర విధానాన్ని రూపొందించాలని కమిషన్ ను ఆదేశించాం. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రీ స్కూల్ విధానం తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నాం. ప్రభుత్వ గురుకులాలు, హాస్టల్స్ లో మెస్ చార్జీల సమస్యను పరిష్కరించాం. గతంలో ఎప్పుడూ లేని విధంగా డైట్ చార్జీలను 40శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో చదువుకునేలా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. తొలి దశలో రూ. 11,600 కోట్లతో 58 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపట్టాం. అన్నారు జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ గారు మాట్లాడుతూ విద్య అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుండి కూడా ప్రత్యేక శ్రద్ధ చూపించింది గత ప్రభుత్వాలు ప్రైవేటు విద్యాసంస్థలతో చేతులు కలుపుకుని ప్రభుత్వ విద్యాసంస్థలను భ్రష్టు పట్టించాయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్య పై ప్రత్యేక దృష్టి సారించి విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసి ముందుకు తీసుకెళ్తున్నాం విద్యాలయాల అభివృద్ధికి తన వంతు కృషి కూడా చేస్తానన్నారు

# అధిక దిగుబడికి వరినీ ముందుగా సాగు చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి

వరంగల్ జిల్లా జున్ 08 (తెలంగాణ పత్రిక) మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రం అధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ యాత్ర సందర్భంగా నర్సంపేట మండలంలోని ముద్దంపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ సంధ్యా రాణి ముఖ్య అతిథిగా పాల్గొని వరి పంటను ముందుగా సాగు చేయడం వల్ల అధిక దిగుబడి, తెగుళ్ల చీడపీడల ప్రభావం తగ్గించవచ్చని రైతులకు సూచించారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలన్నారు. వ్యవసాయంతో పాటు పశుపోషణ, చేపల పెంపకం వంటి అనుబంధ రంగాలలోనూ రైతులు దృష్టి పెట్టాలన్నారు. మెట్ట పంటల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డా. శ్రీధర్ ప్రభుత్వ పథకాలు, ఎండా బీడు భూముల్లో సాగు చేయదగిన పంటలు, నీరు తక్కువ ఉన్న భూమిల్లలో నీటి కుంటల ప్రాముఖ్యత, డ్రిప్ స్ప్రింక్లర్ సేద్యం ద్వారా నీటి సమర్థవంతమైన వినియోగం గురించి వివరించారు. అధిక నీటిని వినియోగించే వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు ఎంచుకోవాలని సూచించారు. కృషీ విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. రాజు వికసిత్ కృషి సంకల్ప్ యాత్ర యొక్క ముఖ్య లక్ష్యాలు, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతుల అమలు, కేంద్ర ప్రాయోజిత పథకాల ప్రయోజనాలపై రైతులకు అవగాహన కలిగించారు.

జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ ఖరీఫ్ సీజన్లో అనుసరించవలసిన యాజమాన్య పద్ధతులు, అధిక దిగుబడి రకాల వివరాలతో పాటు, శాస్వత సాగు కోసం రైతులు వ్యవస్థాత్మకంగా ప్రణాళిక చేయాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమం రైతుల్లో శాస్త్రీయ అవగాహనను పెంపొందిస్తూ, సమగ్ర వ్యవసాయ విధానాల అమలుకు మార్గం వేసింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. వెంకన్న, డా. వీరన్న, అసిటెంట్ డైరెక్ట్ ఆఫ్ అగ్రికల్చర్ నర్సంపేట డా. దామోదర రెడ్డి, వ్యవసాయ అధికారి కృష్ణ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# సంపాదకీయం

## హిందుత్వ భావజాల విస్తరణే ప్రధాన లక్ష్యం

ఆర్ఎస్ఎస్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్. ఇప్పుడు తెలంగాణలో విస్తరించడమే టార్గెట్ గా పెట్టుకుంది. ప్రతి గ్రామంలో శాఖ ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. సంఘ్ ఏర్పడి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. ఇటీవలే బెంగళూరులో జరిగిన అఖిల భారతీయ ప్రతినిధి సభలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా ఏం చేయబోతున్నారు? ఎలా విస్తరణకు ప్లాన్ చేశారన్నది ఇంట్రెస్టింగ్ గా మారింది. 1925 సెప్టెంబర్ 27న నాగ్ పూర్ లో ఏర్పాటైంది. ఈ సెప్టెంబర్ 27 వస్తే వందేళ్లు. అంటే శతాబ్ది ఉత్సవాలు ఓ రేంజ్ లో ఉండేలా ప్లాన్ ప్రిపేర్ చేసింది. అంతే కాదు.. విస్తరణ కూడా ఎవరూ ఊహించని వేగంతో చేయాలనుకుంటోంది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా ఈ మాస్టర్ ప్లాన్ అమలు చేయబోతోంది. ఇప్పుడు రాబోయే విజయదశమి రోజున చరిత్ర తిరగరాయాలని ఆర్ఎస్ఎస్ అనుకుంటోంది. తమిళనాడు మొదలుకుని కశ్మీర్ దాకా పథసంచలన్, శోభాయాత్రలు, ఘోష్ ఇవన్నీ చేయబోతున్నారు. ఈ ఏడాది దసరా నుంచి 2026 దసరా మధ్యలో శతాబ్ది వేడుకల కోసం సంఘ్ వేసుకున్న ప్లాన్ ఓ రేంజ్‌లో ఉంది. 1925లో సంఘ్ ప్రారంభమైనప్పటి నుంచీ చాలా సమస్యలు, సవాళ్లను ఎదుర్కొంది. దేశవ్యాప్తంగా మొత్తం 51,570 స్థలాల్లో ఖీూ రోజువారీ శాఖలు 83,129 నడిచేదాకా వెళ్లాయి. నాలుగైదేళ్లుగా శాఖలు, పాల్గొంటున్నవారి సంఖ్య దేశవ్యాప్తంగా పెరిగినట్లు సంఘ్ అంటోంది. గతేడాదితో పోల్చితే 10 వేలకు పైగా కొత్త శాఖలు ప్రారంభమయ్యాయన్నారు తెలంగాణ ప్రాంత కార్యదర్శి కాచం రమేశ్. వీటితో పాటు 32,147 వీక్లీ శాఖలు, 12,091 నెలవారీ శాఖలు నడుస్తున్నాయని, మొత్తంగా అన్నీ కలిపి 1,27,367 శాఖాపరమైన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. గ్రామీణ లేదా పట్టణ ప్రాంతాలలో 10 వేల జనాభా ఉన్న ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా పరిగణిస్తారు. ఆ లెక్కన శాఖలకు ప్లాన్ చేస్తున్నారు. వీటితో పాటే స్లమ్స్‌లో సేవాబస్తీల పేరిట సంఘ్ విస్తరణ ప్రయత్నం చేసుకుంటున్నారు. అంటే హిందూ సొసైటీలో ఏ వర్గాన్ని కూడా పక్కన పెట్టకుండా అందరినీ కవర్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. గతేడాది తెలంగాణలో విజయదశమి వేడుకల సందర్భంగా 161 ప్రదేశాలలో జరిగిన రూట్ మార్చ్‌లలో 50 వేల మందికి పైగా స్వయంసేవకులు పాల్గొన్నారు. ఇందులో 28 వేల మందికి పైగా స్వయం సేవక్స్ సంఘ యూనిఫామ్‌లో పాల్గొన్నారని తెలంగాణ ఆర్ఎస్ఎస్ శాఖ అంటోంది. ఈ సెప్టెంబర్ వస్తే ఆర్ఎస్ఎస్ ఏర్పడి వందేళ్లు అవుతుంది. మరి ఈ వందేళ్లలో సంఘ్ ఏం చేసింది? నేడు దేశంలో 1 కోటి మందికి పైగా స్వయంసేవకులు ఉన్నారని చెబుతున్న సంఘ్ పెద్దలు ఎలాంటి ఫ్యూచర్ టార్గెట్స్ పెట్టుకున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న సామాజిక సమస్యలపై సంఘ్ ప్లాన్స్ ఎలా ఉన్నాయి? తమ అనుబంధ సంస్థలకు పొలిటికల్ ప్లాట్ ఫామ్ గా ఆరెస్సెస్ శాఖలు ఉపయోగపడుతున్నాయారాజకీయ పార్టీలతో పోలిస్తే ఆర్ఎస్ఎస్ ప్రణాళిక భిన్నంగా ఉంటుంది. హిందుత్వ భావజాల విస్తరణే ప్రధాన లక్ష్యం అయినా సామాజిక అంశాలపై స్పందించడం ద్వారా ప్రజల్లోకి వెళ్లడం సంఘ్ స్పెషాలిటీ. ఈ విషయంలో మరింత పదును పెట్టడం ద్వారా తెలంగాణ పల్లెల్లో జెండా ఎగరేయాలనేది ఆర్ఎస్ఎస్ తాజా ఆలోచన. కేవలం సంఘ్ భావజాల వ్యాప్తే కాదు.. ఇంకొన్ని లక్ష్యాలు కూడా ఇప్పటికే వారు పెట్టుకున్నారు. సామాజిక అంశాలైన ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, మొక్కల పెంపకం, జల సంరక్షణ కార్యక్రమాలు చేపట్టడం, కులాల మధ్య అంతరాల వల్ల హిందుత్వ భావజాలానికి ఇబ్బందిగా మారిందన్న ఉద్దేశంతో ఈ విషయంలో కూడా ఫోకస్ పెంచుతున్నారు. అంతే కాదు.. గ్రామ వికాస కార్యక్రమాల పేరుతో మద్యపానం తగ్గించడం, అక్షరాస్యత పెంపు, మహిళలను గౌరవించడం, వారికి ఆపద వస్తే రక్షణగా నిలబడడం, వలసల నివారణ, సేంద్రియ వ్యవసాయం, గోసంపద వృద్ధి, కుటుంబాల్లో మనస్పర్థలు తగ్గించేలా, వృద్ధులను ఆదరించేలా, పాశ్చాత్య సంస్కృతిపై ఆకర్షణ తగ్గించేలా చేయడం, సోషల్ మీడియా అనర్థాలపైనా కార్యక్రమాల నిర్వహణ ప్రధాన లక్ష్యంగా ఉంది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా 5 అంశాలపై యూత్ కు ట్రైనింగ్ ఇవ్వాలనుకుంటున్నారు. అందులో సామాజిక సామరస్యం, కుటుంబం, పూర్వీకులు కుల దేవత గురించి స్మరించుకోవడం, పర్యావరణ పరిరక్షణ, మాతృభాషలో మాట్లాడటం, భారతీయ సాంప్రదాయ దుస్తులు వేసుకోవడం, సంస్కృతిని కాపాడడం, ప్రజల బాధ్యతల గురించి తెలిపేలా శిక్షణ ఉండబోతోంది. సంఘ్ వందేళ్ల ఆవిర్భావ వేడుకల్లో భాగంగా ఖీూ ఆలోచనలు, భావాలను సమాజం వద్దకు తీసుకెళ్లేలా వచ్చే నవంబర్–డిసెంబర్–జనవరి నెలల్లో దేశంలో ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి వెళ్లడానికి జన సంపర్క అభియాన్ కార్యక్రమం జరగబోతోంది. ఇందులో హిందూ సంస్థలకు భాగస్వామ్యం కల్పించి హిందుత్వాన్ని, ధర్మాన్ని సమాజంలోకి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తామంటున్నారు సంఘ్ పెద్దలు. గతేడాది సర్ సంఘచాలక్ మోహన్ భగవత్.. సంఘ్ కార్యకలాపాల విస్తరణ, ఏకీకరణ కోసం 2 ఏళ్లు కేటాయించే కార్యకర్తలను ఆహ్వానించారు. ఈ పిలుపుతో 2,453 మంది స్వయంసేవకులు తమ ఇళ్లు వదిలి పూర్తిస్థాయి సంఘ్ కార్యకలాపాల్లో పాల్గొన్నారు. అటు సంఘ్ కార్యకలాపాల్లో చేరే యువకుల సంఖ్య పెరుగుతోంది. ప్రతి ఏడాది, లక్షలాది మంది యూత్, ముఖ్యంగా 14–25 ఏళ్ల మధ్య వయసున్న వారే సంఘ్ లో చేరుతున్నారంటున్నారు. ఆర్ఎస్ఎస్ అంటే సామాజిక సేవలో ముందుంటుందన్న అభిప్రాయం ఉంది. వరదలు వచ్చినా, భూకంపాలు వచ్చినా, కొండ చరియలు విరిగిపడ్డా.. సమస్య ఏదైనా విపత్తుల్లో సహాయాలు చేస్తూ స్వయం సేవకులు కనిపిస్తుంటారు. ఇలాంటి సేవా కార్యక్రమాల పట్ల యువతలో ఆసక్తి పెంచేలా కార్యక్రమాలు నిర్వహించబోతున్నారు. సమాజానికి సేవ అన్నది ఆర్ఎస్ఎస్ కార్యకలాపాల్లో ప్రధాన అంశం. ఇటీవల కుంభమేళలోనూ వచ్చిన వారికి కంటి పరీక్షలు చేయించడం, పర్యవరణ పరిరక్షణ కోసం ఏక్ థైలా ? ఏక్ థాలి ప్రచారం చేసింది సంఘ్. ప్లాస్టిక్ ప్లేట్లు, పాలిథిన్ బ్యాగుల వాడకం తగ్గించడానికి ప్రయత్నించింది. ఇవే కాదు.. సౌత్ నార్త్ విషయాల పైనా సంఘ్ రియాక్ట్ అయింది. ఇది రాజకీయంగా ప్రేరేపితమైన విషయమన్నది. అలాగే మాతృభాష విషయంలోనూ స్పష్టత ఇచ్చింది. మాతృ భాషను విద్యలోనే కాకుండా మన దైనందిన జీవితంలోని అన్ని అంశాలలో ఉపయోగించాలన్నది ఆర్ఎస్ఎస్ మాట. మాతృ భాషపై ఆర్ఎస్ఎస్ ఒక తీర్మానాన్ని కూడా ఆమోదించింది. బహుళ భాషలు నేర్చుకుంటే ఉపయోగమని, కెరీర్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ అని నేర్చుకుంటే తప్పులేదన్నది. సో సంఘ్ మ్యాటర్ ఖుల్లం ఖుల్లాగా ఉంది.

## వివేక్ ,అడ్లూరి నియామకంపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు

పెద్దపల్లి ప్రతినిధి జూన్ 08 ( తెలంగాణ పత్రిక ) :పెద్దపల్లి జిల్లాలో అతిపెద్ద పుణ్యక్షేత్రం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ,ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లను ప్రజా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నియమించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ సీట్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక పెద్దపెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి మూడు మంత్రి పదవులు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ కి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ , పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు నాయకత్వంలో ఓదెల మల్లన్న ఆశీస్సులతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నారు ఉద్యమ నేత చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి , ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి



లక్ష్మణ్ కుమార్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా వారికి శుభాకాంక్షలుతెలియజేశారు. మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి సీట్ల పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లం సతీష్, హరీష్ , శ్రీధర్ , సురేష్ , లక్మయ్యా , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

## కౌండిన్య కళ్యాణ మండపమే లక్ష్యంగా గౌడ వెల్ఫేర్ సొసైటి

### గౌడ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షుడు గండి లింగయ్య. - ఘనంగా 3 వ వార్షిక మహాసభ విజయవంతం



నర్సంపేట జూన్ 08 (తెలంగాణ పత్రిక) నర్సంపేట డివిజన్ పరిధిలో కౌండిన్య కళ్యాణ మండపం లక్ష్యంగా గౌడ వెల్ఫేర్ సొసైటి అడుగులు వేసిందని గౌడ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షుడు గండి లింగయ్య అన్నారు. ఆదివారం గౌడ సంక్షేమ సంస్థ 3 వ వార్షిక మహాసభ అధ్యక్షుడు గండి లింగయ్య గౌడ్ అధ్యక్షతన పట్టణంలోని సిటిజన్ క్లబ్ లో జరిగింది. ఈ నేపథ్యంలో వార్షిక నివేదికను అధ్యక్షుడు ప్రవేశపెట్టి సంస్థ స్థితిగతులు పట్ల వివరించారు. నర్సంపేట డివిజన్ పరిధిలో గల గౌడ వెల్ఫేర్ సంస్థ గత మూడు సంవత్సరాలుగా వివిధ రూపాల్లో అభివృద్ధి చెందుతున్నదని ఆయన పేర్కొన్నారు. అలాగే భవిష్యత్తు కార్యాచరణ పట్ల సభ్యులకు వివరించారు. నమ్మకంతో,సమాజ సేవతో ముందుకుపోతున్న గౌడ వెల్ఫేర్ సొసైటిలో ఎలాంటి అపోహలు ఉండవని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గండి నర్సయ్య గౌడ్, బూర అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మాచర్ల ఐలుమల్లు గౌడ్, సహాయ కార్యదర్శి ఊడుగుల శ్రీనివాస్ గౌడ్, ఆర్థిక కార్యదర్శి గండి రాము గౌడ్, రామగిరి సుధాకర్ గౌడ్,ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్, బూర వేణు గౌడ్, రావుల లక్ష్మీ నారాయణ గౌడ్, గందం చంద్రమౌళి గౌడ్, కక్కెర్ల అశోక్ గౌడ్, తాళ్ళపెల్లి చంద్రమౌళి గౌడ్, కందుల శ్రీనివాస్ గౌడ్, గిరగాని సాంబయ్య గౌడ్,వల్లాల శ్రీహరి గౌడ్,విజయ్ గౌడ్,ముఖ్యులు వేముల సాంబయ్య గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, తండ సారంగపాణి గౌడ్, వేముల రవి గౌడ్, గంప రాజేశ్వర్ గౌడ్, పీఈటి శ్రీలత గౌడ్, గౌరవ సభ్యులు గౌడ సంఘ సభ్యులు సర్వ సభ్యులు పాల్గొన్నారు.

## కాలంతో పోటీ పడి కట్టింది కూలిపోయే ప్రాజెక్టు

### టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి

నంగునూరు, జూన్ 8 (తెలంగాణ పత్రిక)::కెసిఆర్, హరీశ్ రావులు కాలంతో పోటీపడి కట్టింది కూలిపోయే ప్రాజెక్టులేనని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి విమర్శించారు. ఆదివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మామ అల్లుళ్ళు నీటి బొట్లను ఒడిసి పడుతున్నామనే పేరుతో లక్షల కోట్ల రూపాయలను ఒడిసి పట్టుకున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పది పిల్లర్లు కుంగాయని ఎన్డీఎస్ఏ నివేదిక ఇస్తే, రెండే పిల్లర్లు కుంగాయని హరీశ్ రావు, కేటీఆర్ బుకాయిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్, హరీశ్ రావులు కాలంతో పోటీపడి కూలిపోయే ప్రాజెక్టులు కట్టారని మండి పడ్డారు. నాణ్యత ప్రమాణాలు గాలికొదిలి ఆగమేఘాల మీద నాసిరకంగా ప్రాజెక్టులు కడితే సంవత్సరంలోనే కూలిపోయిందని అన్నారు. నిపుణులను, ఇంజనీర్లను పక్కనపెట్టి సొంత నిర్ణయాలతో ప్రాజెక్టులు నిర్మిస్తే పది పిల్లర్లు కుంగాయని అన్నారు. పది పిల్లర్లు కూలి పోయాయని నివేదిక ఇచ్చిన ఎన్డీఎస్ఏ తక్షణమే అదే నిర్మాణ కంపెనీతో నిర్మింపజేయాలని కేంద్ర జల వనరుల శాఖకు నివేదిక ఇచ్చిన విషయం గుర్తు చేశారు. ఒప్పందం ప్రకారం అదే కంపెనీ పునర్నిర్మాణం చేస్తామని కేంద్రానికి చెప్పిందని తెలిపారు. అలా నిర్మిస్తే బీఆర్ఎస్ బండారం బయట పడుతుందనే భయంతో ప్రభుత్వమే నిర్మాణం చేయడం లేదని తప్పుడు ప్రచారం మొదలు పెట్టారని తెలిపారు.



తెలంగాణ సంపదను అప్పనంగా దోచుకున్న కేటీఆర్, హరీశ్ రావులు ఇప్పటికీ రెండే పిల్లర్లు రిపేర్ చేయాలని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరంలో భాగంగా నిర్మించిన అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కూడా మేడిగడ్డ తరహాలోనే కుంగి పోయే ప్రమాదం ఉందని గతంలోనే చెప్పారన్నారు. అన్నారం ప్రాజెక్టు లీక్ అవుతోందని, దానిలోని నీటిని తొలగించాలని ఎన్డీఎస్ఏ సూచించిందని చెప్పారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌ల నిర్మాణంలో నాణ్యత లేకపోవడంతో పగుళ్ళు వచ్చాయన్నారు. ఇంజనీర్ల మాట వినకుండ ఎన్డీఎస్ఏను సంప్రదించకుండా వారి అనుమతులు సహకారం లేకుండా నిర్మించి తెలంగాణ సంపదను దోచుకుని ఎదురు దాడికి దిగుతున్నారని అన్నారు. అన్నారం బ్యారేజీ లీక్ అవుతున్న సమాచారం అందిన వెంటనే ఎన్‌డీఎస్ఏ నీటిని నింప వద్దని చెప్పిందన్నారు. దీంతో ప్రభుత్వం నీటిని తొలగించిందని తెలియ జేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అద్భుతమని గత ప్రభుత్వం చెప్పుకుందని, కరెంట్ కోసం ఏడాదికి రూ. 10 వేల కోట్ల ఖర్చు అవుతుందని కాగ్ నివేదిక ఇచ్చిందని చెప్పారు. డీపీఆర్ ఆమోదం పొందకుండానే గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు రూ. 20 వేల కోట్లు కట్టబెట్టిందని కాగ్ నివేదికలో పేర్కొందన్నారు. కాగ్ సూచించిన అంశాలపై ప్రభుత్వం కమిషన్ వేసి విచారణ చేస్తున్నారని తెలిపారు.

## లంబాడీ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలి

### - గిరిజన సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు భుక్యా బిక్షపతి నాయక్

నంగునూరు, జూన్ 8 (తెలంగాణ పత్రిక): రాష్ట్రంలో 58 లక్షల మంది జనాభా కల్గి ఉన్న లంబాడీ సామాజిక వర్గానికి మంత్రి వర్గంలో చోటు కల్పించాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు భూక్య బిక్షపతి నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గాంధీ భవన్ ముట్టడి కార్యక్రమానికి తరలి వెళ్ళకుండా లంబాడి, గిరిజన సంఘాల నేతలను ముందస్తు అరెస్ట్ చేశారు. దీంట్లో భాగంగా సిద్దిపేట జిల్లా గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు భూక్యా బిక్షపతి నాయక్ ను ఆదివారం ముందస్తుగా అరెస్ట్ చేసి సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బిక్షపతి నాయక్ మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం మంత్రి వర్గంలో చోటు కల్పించాలని కోరుతూ హైదరాబాద్ తరలి వెళుతున్న తమను అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధం అన్నారు. రాష్ట్ర మంత్రివర్గం లంబాడి సామాజిక వర్గానికి చోటు కల్పించాలని కోరారు. వెంటనే నూతన గ్రామ పంచాయతీలు అన్నింటినీ రెవిన్యూ గ్రామ పంచాయతీలుగా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలలో గత 15 సంవత్సరాల నుంచి కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా అరెస్టు చేసిన లంబాడ, గిరిజన నాయకులను వెంటనే విడుదల చేయాలన్నారు. నూతన గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.

## కేటీఆర్ సేన ఓదెల మండల అధ్యక్షులుగా మద్దెల శ్రీనివాస్ నియామకం

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 08 ( తెలంగాణ పత్రిక ) స్థానిక వివరాలకు వెలితే పెద్దపల్లి జిల్లా ఓదెల మండల లం కేటీ ఆర్ అధ్యక్షులు గా మద్దెల శ్రీనివాస్ ని స్థానిక కేటీఆర్ జిల్లా అధ్యక్షులు మ్యాడగొని శ్రీకాంత్ నియమించారు. అనంతరం. శ్రీనివాస్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో నాకు ఓదెల మండలం అధ్యక్షులుగా అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ కి రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్ అన్న కి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని రేవంత్‌రెడ్డి ఏడాదిన్నర పాలనలో అన్ని రంగాలు కుదేలయ్యాయని విమర్శించారు. అబద్ధాలు చెప్పి, అలవికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. అన్ని వర్గాలను మోసం చేసిందని నిప్పులు చెరిగారు. కాం గ్రెస్ పాలనలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదని స్పష్టంచేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలపైన ఎప్పటికపుడు నిలధిస్తూనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ తీరును ప్రజల్లో ఎండగడ్తమన్నారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో తెలంగాణ అభివృద్ధిపథంలో ముందుకు సాగిందని వివరించారు. ఐటీతోపాటు అన్నిరంగాలు గణనీయంగా అభివృద్ధి సాధించాయని చె ప్పారు. ధీమా వ్యక్తంచేశారు. పెద్దపల్లి జిల్లాలోని కేటీఆర్ సేన ను గ్రామ గ్రామ నా బలంగా విస్తరింపజేస్తామన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీ ఇచ్చే ప్రతి పిలుపును విజయవంతం చేస్తూ నిరంతరం ప్రజాసమస్యలపైన పోరాటం చేస్తూనే కే సి ఆర్ ని మూడవసారి ముఖ్యమంత్రి చేసుకునే దిశగాకే టీ ఆర్ సేన పనిచేస్తుందన్నారు

## ప్రముఖులకు సన్మానం





మంగపేట,జూన్ 08 (తెలంగాణ పత్రిక) :మండలంలో కొత్తపేట(చేరుపెల్లి)లో జరుగుతున్నా బొడ్రాయి గ్రామదేవతల విగ్రహాల ప్రతిష్ట స్థాపనకు ఆదివారం ముఖ్య అతిథులుగా ఏటూరునాగారం సర్కిల్ ఇన్ స్పెక్టర్ అనుముల శ్రీనివాస్ స్థానిక ఎస్ఐ టీవిఅర్ సూరి హాజరుకాగా హైదరాబాద్ హైకోర్ట్ లో అడ్వకెట్ గా విధులు నిర్వహిస్తున్న పూజారి నాగేశ్వరావు గ్రామ యువకులతో కలసి ప్రతిష్ట కార్యక్రమం విజయవంతం అయిన సందర్బంగా సీఐ శ్రీనివాస్ ఎస్ఐ సూరి ని శాలువాతో గ్రామస్తులతో కలసి సన్మానించారు. అనంతరం ప్రగతి సేవ యూత్ బొడ్రాయి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు హైకోర్ట్ అడ్వకేట్ పూజారి నాగేశ్వరావు ని శాలువాతో సన్మానించారు అందరికి నాభిశిల బొడ్రాయి గ్రామదేవతల దీవెనలు ఉండాలని ప్రజలు అందరూ ఆరోగ్యాంగా గ్రామం సుభిక్షంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, యూత్ సభ్యులు బొడ్రాయి కమిటీ వారు పాల్గొన్నారు

## ములకలపల్లి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె





(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 8) అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ములకలపల్లి మండలంలో పర్యటించి పాలవాగు గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ అమ్మవారు పోతురాజుల విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు ఆలయకమిటీ బాధ్యులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మండలకేంద్రంలో గద్దే బుచ్చిబాబు అరుణ దంపతుల మనవరాళ్లు మనస్వి – కనిస్క ల ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు కమలాపురం గ్రామంలో గుజ్జుల వారి వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఆరెకోడు గ్రామంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు, ఉమ్మడి ఖమ్మం జిల్లా క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి ఆశీస్సులతో



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 8): మరికొన్ని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కు శంకుస్థాపన చేయడం జరిగింది అందులో భాగంగా గ్రామస్తులు వాళ్ళ సొంతింటి కల నెరవేరుతుందని ఆనందం వ్యక్తపరిచారులి ఈ కార్యక్రమం, గన్నోజు గోవిందమ్మ కుమార్తె ఇంటి శంకుస్థాపన కి విచ్చేసిన ఖమ్మం రూరల్ మండల నాయకులు సూదగాని ఉపేందర్,మాజీ సర్పంచ్ చిలివేరు బాబు, పొంగులేటి అనుచరుడు రమేష్ గునిగంటి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పుగండ్ల ప్రసాద్, మార్కం లింగయ్య, %+% గాంధీ,మారెమ్మ తల్లి డైరెక్టర్ కుసుమ రాజ, %ఖ% సీతయ్య,కాంగ్రెస్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## లింగరాజుపెల్లిలో బడిబాట గ్రామసభ కార్యక్రమం

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూన్ 8: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని లింగరాజుపల్లి గ్రామంలో బడిబాట గ్రామసభ కార్యక్రమం హెడ్మాస్టరు మరియు అంగన్వాడి టీచర్ పాఠశాల సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొని నిర్వహించినారు, మీడియాతో గ్రామ పెద్దలు మాట్లాడుతూ సంవత్సరాలు కష్టపడి సంపాదించి ప్రైవేటు పాఠశాల దోపిడీలకు ఇద్దామా ఓ తల్లిదండ్రులారా ఆలోచించండి అని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదువు పిస్తే స్కూలులో ఫీజులు ఉండవు ఉపాధ్యాయులు విజ్ఞానవంతులై ఉంటారు ఎగ్జామ్ ఫీజు ఉండదు పుస్తకాలు ఫ్రీగా ఇస్తారు యూనిఫామ్ ఇస్తారు విద్యార్థులకు బూట్లు మరియు మంచి భోజనం ఏర్పాటు చేస్తారు, ఈ విషయం తల్లిదండ్రులు గమనించి మంచి నిర్ణయం తీసుకోవాలని కోరినారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే మృతదేహానికి నివాళు లర్పించిన ఎంపీ ఈటెల



సికింద్రాబాద్/కంటోన్మెంట్/ జూన్ 08 తెలంగాణ పత్రిక : జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం ఉదయం 5.45 నిమిషాలకు తుదిశ్వాస విడిచారు.జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ పార్థివ దేహానికి నివాళులర్పించిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్.

## 1999 ఎస్ ఎస్ సి బ్యాచ్ స్నేహితులు ఆర్థిక సహాయం అందజేత



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూన్ 8: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని ఆరూరు గ్రామంలో స్కూల్ బ్యాచ్ 1999 విద్యార్థిని విద్యార్థులు స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం, చేసినారు వారు మాట్లాడుతూ, మా చిన్న నాటి స్నేహితుడు పసుల రఘుపతి అకాల మరణానికి చింతిస్తూ.. వారి కుటుంబ నికి ఆర్థిక సహాయం గా 42000/ తన 1999 బ్యాచ్ వారి కుటుంబనికి అంద చేయటం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో, బత్తిని కర్ణ గౌడ్, గొడ్డేటి సత్యం, పి. అశోక్ రెడ్డి, . శ్రవణ్, యాకుబ్ రెడ్డి, నర్సిరెడ్డి, వెంకటేష్, అనిల్, రాజకు మార్, నాగభూషణం, నగేష్, పి. మల్లేష్, గణేష్ వెంకటేష్ పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తాం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట జూన్ 08 (తెలంగాణ పత్రిక)నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్లో ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రతి నిరుపేద కుటుంబానికి నిలువ నీడనిచ్చే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని నూతనంగా ఇల్లు నిర్మించుకుంటున్న మద్దెల రామ వెంకటేశ్వర్లు దంపతులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు మాజీ కౌన్సిలర్లు, 22వ డివిజన్ మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్ మహిళా నాయకులుకాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల సారంగం గౌడ్, వేముల సారంగం గౌడ్, దండెం రతన్ కుమార్, ఎన్ఎస్ యు ఐ ప్రెసిడెంట్ ఉత్తమ్ కుమార్, వార్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తోకల శ్రీనివాస్, కాంగ్రెస్ వార్డు కమిటీ సభ్యులు తో గరు దేవేందర్, జీజుల కార్తీక్, ఎండి వాజిద్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల సంకల్ప సభ హాజరైన నాయకులు, కార్యకర్తలు

గజ్వేల్ ప్రతినిధి, జూన్ 08,(తెలంగాణ పత్రిక):బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల సంకల్ప సభ సమావేశం ఆదివారం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఒక ప్రయివేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించుకోవడం జరిగిందని మండల బీజేపీ అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమర్ధవంతమైన నిర్ణయాత్మక నాయకత్వంలో భారత దేశం ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందన్నారు. ఆపరేషన్ సింధూర్ తో చారిత్రాత్మక విజయం సాధించడంతో శక్తి వంతమైన భారత దేశాన్ని చూసి యావత్ దేశం గర్విస్తుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కుకునూరుపల్లి మండలంలో బీజేపీ పార్టీ అద్భుతమైన విజయాలు సాధిస్తుందని, కార్యకర్తలు, నాయకులు ఎన్నికలు ఎప్పుడు వచ్చిన సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గౌరారం కృష్ణ, బీజేపీ మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి, సీనియర్ నాయకులు సదానంద గౌడ్, బోనాల రాజు, దాసరి స్వామి, రెడ్డమైన నాగరాజు, గట్టు అనిల్, ఏలేశ్వరం నాగరాజు, ఈసాల నవీన్, మండల ముఖ్య నాయకులు దొంతి సత్తయ్య, రెడ్డమైన శ్రీనివాస్, సంతోష్, రాజ్ కుమార్, ఉమాకాంత్, క్రాంతి, కొక్కొండ రాజు, చింతల రమేష్, కనకయ్య, చందు, లస్కరి కిరణ్, ప్రేమ్ కుమార్ రెడ్డి, సూర్య రమేష్, రెడ్డమైన హరి, గ్రామ అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనులకు జీవనాధారంగా నిలుస్తున్న రాథోడ్ సురేందర్....

### - బంజారా జాతి అభివృద్ధి లక్ష్యం



ఎల్లారెడ్డి, జూన్8(తెలంగాణ పత్రిక):ఆపద ప్రతి కుటుంబంలో ఏదో ఒక రూపంలో వస్తూ ఉంటుంది.ఆ సమయంలో అయినవారున్నా దగ్గరకు రారు.బంధువులు కన్నెత్తి చూడరు.స్నేహితులకు తెలిసినా పట్టించుకోరు అలాంటిది బంజారాలకు ఏ సమస్యలు వచ్చిన నేనున్నానని ముందుకు వస్తాడు సదాశివనగర్ మండలం సజ్జనాయక్ తండా మాజీ సర్పంచ్,మాజీ ఎంపీటీసీ రాథోడ్ సురేందర్ ఎలాంటి అండ లేని బంజారా కుటుంబాలకు భరోసా ఇస్తున్నాడు.తమ తండా,మండలం కాకుండా ఉమ్మడి జిల్లాలో ఏ తండాలో బంజారాలకు ఏ సమస్య వచ్చిన వాటిని పరిష్కారం కోసం ముందుకు పెద్దన్నగా ముందుకొస్తాడు.చదివింది తక్కువ అయినా సరే బంజారా బతుకును వెలుగునిస్తున్నాడు కాబట్టి అయన బంజారా జాతికి చేస్తున్న సేవలను బట్టి కామారెడ్డి జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడిగా నియమించడం జరిగింది.బంజారా బిడ్డలకు ఏ సమస్య వచ్చిన ఆర్థికంగా చేయూతనందిస్తూ నిరుపేదలకు బతుకుతోవను చూపిస్తాడు.తండాలో అభ్యుదయ భావాలు ఉండటంతో బంజారా నాయకులతో కలసి ప్రతి ఎటా సేవాలాల్ మహారాజ్ జయంతి,బంజారాల హెూలీ మహెూత్సవం నిర్వహిస్తూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నాడు.తాండలో యువత కోసం క్రీడలను వివిధ క్రీడా పోటీలను నిర్వహించి బహుమతులు ప్రధానం చేస్తున్నాడు.ఆధునిక వ్యవసాయం చేసి వివిధ రకాల కూరగాయలను పండించి తాండ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.ఒకటి కాదు రెండు కాదు ఇలా అనేక సేవలు చేసి బంజారా ప్రజలకు అండగా నిలుస్తున్న బంజారా ముద్దుబిడ్డ సురేందర్ రాథోడ్ భవిష్యత్తు మరిన్ని ఉన్నత స్థానానికి వెళ్లి బంజారా జాతికి మార్గనిర్దేశకుడు కావాలని బంజారా నాయకులు పేర్కొంటున్నారు.గొప్ప ఆలోచనతో సేవ చేసే వ్యక్తి సదాశివ నగర్ మండల బంజారా వాసి కావడం గర్వకారణమన్నారు. వెనుకబడిన సదాశివనగర్ మండల బంజారాల కోసం జగదంబమాత,సేవాలాల్ ఆలయ నిర్మాణ కోసం కృషి చేయడంతో పాటు బంజారాల తీజ్,లేంగి వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి బంజారాలకు చైతన్యం కోసం కృషి చేస్తానని చెప్పడం జరిగింది.

## అధికార పార్టీ అండదండలతో పట్టాభూమి కబ్జా కోర్ట్ ఇంజెక్షన్ ఆర్డర్ ను ధిక్కరించారని ఆరోపణ

గజ్వేల్ ప్రతినిధి, జూన్08,(తెలంగాణ పత్రిక):అధికార పార్టీ అండదండలతో తమ పట్టాభూమిని కబ్జా చేశారని, కోర్టు ఇంజెక్షన్ ఆర్డర్ ను సైతం దిక్కరిస్తున్నారని, ఇదేమిటంటూ ప్రశ్నిస్తే దాడులకు పాల్పడితూ, మమ్మల్ని మానసిక వేదనకు గురి చేస్తున్నారంటూ ఓ రైతు మనోవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం సింగాటం గ్రామానికి చెందిన ఓ రైతు మీడియాతో మాట్లాడుతూ తనతండ్రి అదే గ్రామానికి చెందిన ఓ రైతు వద్ద పిడిచెడు గ్రామశివారులో సర్వే నంబర్193, 195 , 18గుంటలు, సర్వే నంబర్194 లో నాలుగు ఎకరాలు పంటభూమిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు.కాగా అదే గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు, అధికార పార్టీ అండ దండలు చూసుకొని మాపై దాడులు చేస్తూ మమ్మల్ని చిత్రహింసలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిపై గజ్వేల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసామని, కోర్ట్ ఇంజక్షన్ ఆర్డర్ వచ్చిందని, కోర్ట్ ఇంజెక్షన్ ఆర్డర్ ను ధిక్కరించారు అని ఆరోపించారు. తమ భూమిలో కనీలు పాతి కబ్జా చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వం స్థానిక రెవిన్యూ అధికారులు స్పందించి, దర్యాప్తు చేపట్టి మాకు తగిన న్యాయం చేయాలని మీడియా ముందు తమ గోడును వెళ్లబోసుకున్నారు. మా కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసిన వారిని శిక్షించాలని రక్షణ శాఖ వారిని కోరడం జరిగిందన్నారు.




## మునీర్ యాది కార్యక్రమంలో అల్లం నారాయణ



మందమరి టౌన్ జూన్ 8 (తెలంగాణ పత్రిక) మంచిర్యాల జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల అధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మునీర్ యాది కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నా అల్లం నారాయణ, తెలంగాణ యూనియర్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్షులు కి రెవల్యూషన్ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. మునీర్ విగ్రహం ఏర్పాటు, రాష్ట్రంలో ముఖ్యంగా సింగరేణి సంస్థలో మునీర్ పేరిట అవార్డులు కొరకు వినతి. ఈ సందర్భంగా అనిల్ భగత్ మాట్లాడుతూ సీనియర్ పాత్రికేయులు మునీర్ మృతి నల్ల నేలకు, కోల్ బెల్ట్ ప్రజలకు, జర్నలిస్టులకు తీరని లోటు అని అన్నారు. కత్తుల బోను లాంటి కలరి ప్రాంతంలో కనీస వసతులు, స్వేచ్ఛ, సమానత్వం కోసం హక్కుల గొంతుకగా తన గళం వినిపించిన మునీర్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతు చివరి నిమిషం వరకు ప్రజల యోగక్షేమాలు కోసం పాటుపడ్డారు అని గుర్తు చేశారు. బండ కింద బ్రతుకులకు బరోసా ఇస్తూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భాగంగా నల్ల నేలలో సింగరేణి "జె.ఏ.సి" గా మునీర్ అందించిన సేవలు అజరామరం, మునీర్ జీవితం ఆదర్శప్రాయం అందుకే 2013లో మునీర్ బస్తీలో జర్నలిస్టులు అనిల్ భగత్, అక్బర్ ల అధ్వర్యంలో పురుడు పోసుకున్న స్వచ్ఛంద సంస్థకు రెవల్యూషన్ పేరు నామకరణం చేసింది పెద్దలు మునీర్ మాజీ కార్మికుడిగా, కలం యోధుడిగా విరామం ఎరుగని అక్షర వీరుడిగా ప్రజల కట్టుబనిసగా నిలిచిన మునీర్ విగ్రహం ఏర్పాటు, అవార్డుల అందించేందుకు మీ పూర్తి సహకారం అందించాలని కోరుతూ ప్రభుత్వ పెద్దలకు కోల్ బెల్ట్ ప్రజల విజ్ఞప్తులను మీరు తెలుపాలని అల్లం నారాయణకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు దాసరి ఉమేష్, రవి నాయక్, రేణుకుంట్ల శ్రీనివాస్, యువజన సంఘం అధ్యక్షుడు అనిల్ భగత్, ఉపాధ్యక్షుడు అక్బర్ , మద్రి దీపక్, నోముల కృష్ణ, వెంకటేష్, శ్రీనాథ్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి మహిళలకు తప్పని తిప్పలు

### - రహదారి సౌకర్యం లేక పురిటి నొప్పులతో గర్భిణి అవస్థలు - మంచానికి కట్టి తీసుకువెళ్లిన స్థానికులు

పినపాక,, జూన్ 08 (తెలంగాణ పత్రిక) మారుమూల ఏజెన్సీ గ్రామాల వాసులకు తిప్పలు తప్పడం లేదు. స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు అవుతున్న రవాణా సౌకర్యం లేక ఆదివాసీలు అవస్థ పడుతూనే ఉన్నారు. ముఖ్యంగా గర్భిణులు తీవ్ర కష్టాలు ఎదుర్కోవడం పరిపాటిగా మారింది. ఆదివాసీ మహిళలు, ముఖ్యంగా గర్భిణులు, రహదారి సౌకర్యం లేకపోవటం వల్ల పురిటి నొప్పుల సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామానికి అంబులెన్స్ వెళ్లడానికి వీల్లేక, రోడ్డు మార్గం లేకపోవటం వల్ల వారు ఆసుపత్రికి చేరడానికి చాలా కష్టపడవలసి వస్తుంది, దీనివల్ల గర్భిణీలు మరియు వారి శిశువుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం టీ కొత్తగూడెం గ్రామపంచాయతీ ఉమేష్ చంద్ర నగర్ గ్రామంలో ఇలాంటి హృదయ విధాకర ఘటన ఆదివారం చోటు చేసుకుంది. మొడియం జానకి అనే గిరిజన మహిళకు కి పురిటి రావడంతో రహదారి సౌకర్యం లేక మంచానికి కట్టి మోసుకుపోయే పరిస్థితి ఏర్పడింది. ఉమేష్ చంద్ర నగర్ కు కనీసం రహదారి సౌకర్యం లేక ఆ పురిటి నొప్పులతోనే ఆ మహిళా పడ్డ వేదన వర్ణనాతీతం. రహదారి లేకపోవటం వల్ల అంబులెన్స్ ఆ ప్రాంతాలకు చేరుకోలేవు, దీనివల్ల గర్భిణీలు ఆసుపత్రికి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారు. రహదారి లేకపోవడంతో అక్కడే 108 రాలేక ఆగిపోయింది. దీంతో గ్రామస్థులు మంచానికి కర్రలు కట్టి గర్భిణిని అందులో పడుకోబెట్టి మోసుకెళ్లారు. అక్కడి నుంచి ఆమెను అం బులెన్స్లో జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు.



## దుబ్బాక నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ గా శ్రీ గాంధారి నరేందర్ రెడ్డి పాలకవర్గం ప్రమాణ స్వీకారం

మెదక్ జిల్లా చేగుంట మండల్ జూన్ 8 ( తెలంగాణ పత్రిక): దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్గా నియమితు లైన శ్రీ గాంధారి నరేందర్ రెడ్డి నీ శాలు మొత్తం సన్మానించిన చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మాజీ ఎఎంసి ఛైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్ మాజీ ఫ్యాక్స్ చైర్మన్ వెంగళరావు మాజీ సర్పంచ్ బాగ్యరాజ్ మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ పాల్గొన్నారు



## పూర్వ మహిళ కానిస్టేబుల్ కు సన్మానం



పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 8 ( తెలంగాణ పత్రిక ) :పోత్కాపల్లి పోలీస్ స్టేషన్లో మహిళ కానిస్టేబుల్ గా పనిచేసి విద్యాశాఖలో స్కూల్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించిన సూత్రపు లావణ్యను ఆదివారంపోత్కపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో పోలీసు నుండి టీచరుగా ఎంపికైన లావణ్యను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దీకొండ రమేష్ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం లో పని చేస్తూ టీచర్ గా ఉద్యోగం సాధించడం ఎంతో గొప్పతనమని మహిళా పోలీస్ కానిస్టేబుల్ గా స్థానిక స్టేషన్లో విధులు నిర్వహించిన లావణ్య ఎంతో నమ్మకంతో పేరు ప్రతిష్టలు సంపాదిస్తూ అందరి మన్ననలు పొందడం అభినందియమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బందితోపాటు లావణ్య మిత్ర బృందం పాల్గొన్నారు.

## నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వివేక్ వెంకటస్వామి





మందమర్రి టౌన్ జూన్0 8 (తెలంగాణ పత్రిక):తెలంగాణా రాష్ట్ర నూతన మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన తెలంగాణా ఉద్యమ నేత చెన్నూర్ శాసనసభ్యులు గౌరవ శ్రీ వివేక్ వేంకటస్వామి ని హైదరాబాద్ లోని తన నివాసం లో మర్యాద పూర్వకంగా కాలసి శాలువాతో సన్మానించి బొకే అందించి అభినందనలు తెలియజేస్తున్నా మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్ల రమేష్ .దుర్గం నరేష్ నేత నార్లపూర్ వెంకన్నా

## చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయ 78వ కార్యక్రమం




గజ్వేల్ టౌన్, జూన్ 08, (తెలంగాణ పత్రిక):గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామం లో రోజు వారి కూలీ పనుల నిమిత్తం వెళ్తున్న తలారి కర్ణాకర్ (వయస్సు 30 సంవత్సరాలు) ను అతివేగంగా వచ్చిన కారు డీకొట్టగ అక్కడికక్కడె చనిపోవడం జరిగింది.అతనికి రెండు సంవత్సరాల లోపు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.వారిది బీద కుటుంబం ,ఇట్టి విషయం చెలిమి ఫౌండేషన్ దృష్టికి రాగా ఫౌండేషన్ తరపున 78 వ సహయ కార్యక్రమం చేశారు. అతని కుటుంబానికి 11500 రుపాయల నగదు 3500రూపాయల నిత్యవసరాల వస్తువులు మొత్తం కలిపి 15000 రుపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని చెలిమి ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి చేపూరి సంతోష్, సభ్యులు గుంటుకు శ్రీనివాస్ ,నాగపూరి రమేష్, టెంటు నర్సింలు, ఇబ్రహీం సార్, కొడకండ్ల గ్రామస్థులు, కర్ణాల గణేష్, నరేష్, తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

## దేశం వ్యవసాయ రంగంలో గణనీయమైన అభివృద్ధి సాధిస్తోంది-బీజేపీ నాయకులు

నంగునూరు, జూన్ 8 (తెలంగాణ పత్రిక):ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం వ్యవసాయ రంగంలో గణనీయమైన అభివృద్ధిని సాధించిందని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతి రెడ్డి, బీజేపీ అధ్యక్షుడు చౌదు చర్ల వెంకట రాంరెడ్డి, బీజేపీ నాయకులు వల్లపు రెడ్డి రజనీకర్ రెడ్డి, జీడిపల్లి రజనీకాంత్ రెడ్డి, తుపాకుల నరేశ్ అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో 2014 సంవత్సరం నుండి భారతదేశం ఆర్థికంగా, సామాజికంగా, వ్యవసాయ పరంగా ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిచిందన్నారు. ముఖ్యంగా రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి, ప్రధాన మంత్రి మంధన్ యోజన, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, కిసాన్ క్రెడిట్ కార్డులు, మట్టి పరీక్షలు, నాణ్యమైన ఎరువులు, వ్యవసాయ పనిముట్లు సబ్సిడీలో అందిస్తున్నారని తెలిపారు. రైతులు పండించిన పంటలకు గత 11 ఏళ్లగా కాలంలో మద్దతు ధరలు పెంచుతూ రైతులకు వ్యవసాయ రంగానికి బాసటగా నిలుస్తున్నారని తెలిపారు.



# అట్టహాసంలో అగ్రస్థానం... ఫలితాల్లో అట్టడుగు స్థానం..

## - కార్పొరేట్ వసతులున్న..తగ్గిన ఫలితాల శాతం...-ఎంఈవో ప్రాతినిధ్యం వహిస్తున్న పాఠశాలలో ఫలితాలు ఇలా ఉంటే ఎలా..!?- ఫలితాలు వంద శాతం వస్తే మా ఘనత.. లేదంటే విద్యార్థులే బాధ్యులు- క్రీడలు, చదువుతో పాటు.. నైతికత, మానవ విలువలూ ముఖ్యమే...

గజ్వేల్ ప్రతినిధి, జూన్ 08, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండలం కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఒకప్పుడు పదవ తరగతి ఫలితాల్లో ముందుండేది. అది ఒకప్పుడు ఇప్పుడు పరిస్థితి మారింది. గత ఏడాది విడుదలైన ఫలితాల్లో పది మంది విద్యార్థులు 9.8జిపిఎ లు సాధించి, బాసర ట్రిపుల్ ఐటీ లాంటి విద్యా సంస్థల్లో సీట్లు సంపాదించడం గొప్ప విశేషం. ఈసారి విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో 15మంది విద్యార్థులు పాఠశాల చరిత్రలో ఎన్నడు లేని విధంగా ఫెయిల్ అవ్వడం ఏంటనే చర్చ ప్రస్తుతం జోరుగా సాగుతోంది. కార్పొరేట్ వసతులున్న, జిల్లాలోనే ఆదర్శంగా అన్ని రకాల సదుపాయాలున్నాయనే ప్రచారం జోరుగా సాగుతున్న ఫలితాలు మాత్రం తీవ్ర నిరాశను మిగిల్చాయాని విద్యార్తుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్ని సబ్జెక్ట్ లకు సంబందించిన ఉపాధ్యాలున్న, నిధుల కొరత, ఉపాధ్యాయుల కొరత లేకున్నా పరిస్థితి మాత్రం ఈ విధంగా ఉండడం గమనార్హం. ఇలాంటి ఫలితాలపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. కార్యక్రమం ఏదైనా అట్టహసం చేసే పాఠశాల నిర్వాహకులు.. ఫలితాల్లో మాత్రం వెనుక పోవడం ఏంటనే ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. ఒక మండల విద్యాధికారి, పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు గా ఉన్నటువంటి పాఠశాలలో ఇలాంటి పరిస్థితి ఎందుకు వచ్చిందనే విషయంపై విశ్లేషణ చేస్కోవల్సిన అవసరం ఎంతైనా ఉంది. దాతల పేరుతో ప్రతిసారి కార్యక్రమాలు జరిపే క్రమంలో ఇటు విద్యార్థులు, అటు ఉపాధ్యాయులు తరగతి గదులకు దూరంగా ఉండడంతోనే ఇలాంటి ఫలితాలు వచ్చాయా!? అనేది ప్రష్ణార్థకం. పాఠశాల అంటే దేవాయలంతో సమానం అందులో కేవలం పాఠాలు మాత్రమే చెప్పాలి. రాజకీయ నాయకులను కార్యక్రమాల పేరుతో పిలిచి వాళ్లపై పొగడ్తల వర్షం కురిపిస్తే, విద్యార్థులు కూడా బయట జరిగే రాజకీయాలకే ఆకర్షితులు అయ్యే అవకాశం లేకపోలేదు అన్న విషయాలను ఉపాధ్యాయులు గమనించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ నిధులతోనే నడుస్తాయి.. విరాళాలు, ఇతరుల సహకారంతో కానే కాదు... దాతల కన్నా ముందు బడి ఉంది. దాతల తర్వాత కూడా బడి ఉండాలి.. అది సమిష్టి ఆస్తి దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉంది.. పాఠశాలలో ఏదన్న విషయం గురించి ఎవరన్నా గ్రామస్థులు గాని, పూర్వ విద్యార్థులు గాని అడిగే ప్రయత్నం చేసినప్పుడు.. మీ కాంట్రిబ్యూషన్ ఏమిటి ఈ పాఠశాలలో అనే ప్రశ్న పాఠశాల నిర్వాహకులు నుండి రావడం పరిస్థితి ఎలా ఉందో ఆలోచన చేస్కోవల్సిన అవసరం ఉంది. విరాళాల తోనే పాఠశాల నడిచే పరిస్థితి ఉంటే, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలలకు దాతలు ఎవరు కూడా విరాళాలు ఇచ్చే పరిస్థితి లేకపోతే ఆ పాఠశాలలు ఎలా నడుస్తాయో మరి..!?.. అన్ని విరాళాలతోనే బడి నడుస్తే ప్రభుత్వం నుండి నిధులు రావడం లేదా..? వచ్చే నిధులు ఎటు వెళ్తున్నాయి అని ఒకరిద్దరు గ్రామస్థులు, మాజీ ప్రజాప్రతినిధులు ఒక సందర్భంగా చర్చించుకోవడం ఆలోచన చేయదగ్గ విషయం. ప్రభుత్వం నుండి పాఠశాలకు వస్తున్న నిధుల గురించి కూడా పాఠశాలలో నోటీసు బోర్డు ఏర్పాటు చేయాల్సిన అవసరం లేకపోలేదు. విద్యార్థులకు క్రీడలు, చదువుతో పాటు నైతికత, మానవ విలువలకు సంబందించిన విషయాలను చెప్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులందరిపై ఉంటుంది.. నిర్ణీత సమయంలో పిల్లలకు సిలబస్ పూర్తి చేసి, అదనపు తరగుతులు ఏర్పాటు చేసి విద్యార్థులకు గట్టి శిక్షణ ఇచ్చి, పరీక్షలకు సిద్ధం చెయ్యాలి. ఒక ఉపాధ్యాయుడు మాత్రం పాఠశాల ప్రారంభం అయిన మూడు నెలలకే స్పెషల్ క్లాసులు పెట్టడం, ఏంటని విద్యార్థులను అడిగి తెలుసుకోగా "మా సారుకు పని ఉండేనట సిలబస్ కాలేదు "అందుకే స్పెషల్ క్లాసులు పెడుతున్నారు అనే సమాధానం విద్యార్థుల నుండి వచ్చింది. కార్యక్రమాల పేరుతో రోజుల తరబడి తరగతి గదుల నిర్వహణ జరగకపోవడం, ఒకరిద్దరు రాజకీయ నాయకులను హైలెట్ చేసి కార్యక్రమాలు చేస్తుండడంతో వేరె ఇతర నాయకులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. బడి బడిలా ఉండాలి అతిగా కార్యక్రమాలు చేస్తే పాఠశాల వాతావరణం చెడిపోయే ప్రమాదం ఉంటుందని బయట అంతా చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగి అయిన, ప్రభుత్వ ఉపాధ్యాయుడు అయిన ఏదైనా సందర్భంలో తప్పు చెస్తే అడిగే అధికారం సామాన్య ప్రజలకు, సాధారణ పౌరులకు ఉంటుంది. సమాధానం చెప్పాల్సిన బాధ్యత కూడా సదరు ఉద్యోగి పై ఉంటుంది. విచారణలు జరిగే సమయంలో దాడులను ఎవరు ప్రోత్సహించరాదు. కొన్ని జాతీయత అంశాల విషయంలో ఉద్యోగులు గౌరవంగా, గంభీరంగా నడుచుకోవాలి.. అలాంటి అంశాల్లో కులాలు, మతాలను జోక్యం చేసే విధంగా ప్రవర్తన చేయడం వలన తరగతి గదిలో ఉన్న విద్యార్థులకు ఉపాధ్యాయులు తప్పు సంకేతం ఇచ్చినట్లు ఉంటుంది..




ఉపాధ్యాయులు అన్ని వర్గాలకు సంబందించిన విద్యార్థులను సమానంగా చూడాలి. క్రమశిక్షణ పేరుతో కొందరు ఉపాధ్యాయులు ఇష్టారీతిగా దుర్భాషలాడటం, దండించడం పట్ల విద్యార్థుల చదువుపై ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు. కొందరు వ్యక్తులే బడిని నడిపే ప్రయత్నం, ప్రయివేట్ యాజమాన్యంలా పాఠశాలను భావించడం ఏమాత్రము ఆమోద యోగ్యం కాదు. ఉపాధ్యాయుల ప్రతిభ విద్యార్థులకు మంచి మార్కులు వచ్చినప్పుడు నిరూపితం అవుతుందే తప్ప మాటలు చెప్పుకోవడంలో కాదనేదే విద్యావంతులు చెప్పే మాట..పాఠశాలలో బయట వ్యక్తుల మితిమీరిన జోక్యం, దాతల పేరుతో ఉపాధ్యాయులను దూషించడం పట్ల, ఆ ప్రభావం ఉపాధ్యాయులపై పడి వారు మానసిక క్షోభకు గురికావడం ఎంతకు మంచికాదన్న విషయాన్నీ ప్రతి ఒక్కరు గుర్తు ఎరగాలి. "విద్యాలయాలు సమాజ నిర్మాణ సంస్థలు, కారాదు రాజకీయ పునరావాస కేంద్రాలు ".. అనే అంశం మీద చర్చ జరగాల్సిన అవసరం ఉంది. రాజకీయ నాయకులు పాఠశాలలో ఆవేశంలో ప్రసంగాలు ఇచ్చే క్రమంలో ఆ ప్రభావం కూడా విద్యార్థులపై పడే అవకాశం లేకపోలేదు. ఈ విషయాన్ని కూడా ప్రతి ఒక్కరు గమనించాలి. దాతల విరాళాల తరవాత విద్యా ప్రమాణాలు ఎంత వరకు పెరిగాయో అన్న విషయం పై పాఠశాల ఉపాధ్యాయ బృందం ఫలితాలపై పునః సమీక్ష చేసుకొని, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చి దిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న తూంకుంట నర్సారెడ్డి



గజ్వేల్ ప్రతినిధి, జూన్ 08,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ఆదివారం నియోజకవర్గంలో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ములుగు మండలంలోని రామాపురం గ్రామంలో శ్రీ రామ భక్తి ఆంజినేయస్వామి దేవాలయ ధ్వజ స్థంభ పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. గజ్వేల్ పట్టణంలోని సంగాపూర్ రోడ్డుకి నూతనంగా కట్టిన బాక్స్ క్రికెట్ ప్రారంభోత్సవం చేశారు. గజ్వేల్ పట్టణంలోని 1వ వార్డులో పోచమ్మ గుడికి ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి లో బోరు మోటార్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గాడిపల్లి భాస్కర్, సర్దార్ ఖాన్, మోహన్నగారి రాజిరెడ్డి, జంగం రమేష్ గౌడ్, ఉడేం శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ రెడ్డి, నక్క రాములు గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో వైద్య ఖర్చులకు సహాయం..



గజ్వేల్ ప్రతినిధి, జూన్ 08,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గం కుకునూర్ పల్లి మండలం పిటీ వెంకటాపూర్ గ్రామం లో పక్షవాతం తో ఇబ్బంది పడుతున్న మహిళకు ఫ్రెండ్స్ ఫర్ సొసైటీ వారు ఆదివారం 16000 రూపాయలు ఆర్థికసాయం అందించారు. పిటీ వెంకటాపూర్ గ్రామంలో లక్ష్మీ నర్సవ్వ అనే మహిళకు ఇటివల పక్షవాతం వచ్చి ఆసుపత్రి పాలై, వైద్యఖర్చుల కోసం ఇబ్బంది పడుతున్న సందర్భాన్ని గుర్తించిన ఫ్రెండ్స్ ఫర్ సోసైటీ సభ్యులు గ్రామానికి వచ్చి పదహారు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఫ్రెండ్స్ ఫర్ సోసైటీ ద్వారా అవసరం ఉన్న వారికి మానవతా దృక్పథం తో గత కొన్ని సంవత్సరాలు గా సహాయం అందిస్తున్నాం అని ఇంకా అందజేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుప్పతి రాములు, దీకొండ శ్రీశైలం, గజ్వేల్ వెంకట్ కిరణ్, దూలం హనుమాన్ దాస్, ముత్యాల వేణుగోపాల్, అక్కిం స్వామి, దార ప్రభాకర్, పవార్ రాము, కూర నగేష్,గజ్వేల్ వేణుగోపాల్, నేతి వెంకటేశం, యాదగిరి, సాధుపల్లి విజయ్, చేర్యాల రామచంద్రం, మల్కగల్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని నూతన వస్త్రాలను అందజేసిన - రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట జూన్ 08 (తెలంగాణ పత్రిక): బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ శ్రీను ఏర్పాటు చేసిన నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో అచ్చ దయాకర్ ,అబ్బరబోయిన రాజు ,బానోత్ రాజేందర్ ,మురహరి విజయ్ ,ఎర్ర రాజు ,కొంకిస విఘ్నేష్ ,బానోతు రమేష్ ,జూలూరి మనీష్ ,చిలువేరు అన్వేష్ ,బత్తుల నాగరాజు ,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు%ౌ

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రాయికల్ జూన్ 08(తెలంగాణ ప్రతిక):జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో గల వివేకవర్ధిని హై స్కూల్ లో 2003 2004 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు 21 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ముందుగా కరోనా విపత్కర కాలంలో తమ తోటి విద్యార్థి జవ్వాజి నర్సయ్య కరోనాతో చనిపోగా, అతనిని గుర్తు చేసుకుని రెండు నిమిషాలు మౌనం పాటించారు. కరోనా మహమ్మారి భౌతికంగా నర్సయ్య ను మనకు దూరం చేసిన, అతను ఎల్లప్పుడూ మనతోనే ఉంటాడని అన్నారు.అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించి, మెమొంటో అందజేశారు. అలాగే విద్యార్థులందరూ వాళ్ళు చదువుకున్న చిన్న నాటి జ్ఞాపకాలను అందరితో పంచుకొని , ఆహ్లాదంగా, ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కూడా ఆనాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. వారు మాట్లాడుతూ వివిధ రంగాల్లో స్థిరపడిన విద్యార్థుల పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాల వలన మానసిక ఆనందం కలగడమే కాకుండా గట్టి స్నేహబంధాలు ఏర్పడతాయనీ, తద్వారా సేవా కార్యక్రమాలు చేయవచ్చన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.





# ప్రజలకు అండగా నిలుస్తున్న డిబిఎఫ్

## - రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్08 (తెలంగాణ పత్రిక): ప్రజలకు డిబిఎఫ్ నిరంతరంగా అండగా నిలుస్తుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు ఆదివారం నాడు సిద్దిపేట భారత్ నగర్ లో దళిత బహుజన ఫ్రంట్ సిద్దిపేట జిల్లా పదవ మహాసభ జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి డిబిఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. ఉపాధి హామీ చట్టం, ఎస్సీ, ఎస్టీ అట్రాసి చట్టం, భారత రాజ్యాంగం హక్కులు పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ డిబిఎఫ్ సమాజ మార్పుకు కృషి చేస్తుందని అన్నారు. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ మాట్లాడుతూ దళిత బహుజన ఫ్రంట్ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలన్నారు. డిబిఎఫ్ ను గ్రామ గ్రామాన పటిష్టవంతంగా మార్చాలని కోరారు, జూన్ 10 నుండి విద్యా పరిరక్షణ ప్రచార ఉద్యమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా డిబిఎఫ్ అధ్యక్షుడిగా భీమ్ శేఖర్ ఈ మహాసభలలో సిద్దిపేట జిల్లా డిబిఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. దుబ్బాక మండలం రాజక్క పేట ఎల్లాపూర్ గ్రామానికి చెందిన భీమ్ శేఖర్ డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా తుక్కొజి సతీష్ (కొమురవెల్లి), బొర్ర కనకవ్వ (చిన్నకోదూరు), ప్రధాన కార్యదర్శిగా పోతరాజు శంకర్ (చిన్నకోదూరు), కార్యదర్శిగా బ్యాగరి వేణు (గజ్వేల్) కార్యదర్శిగా పి.కిరణ్ (మిరుదొడ్డి), కోశాధికారిగా బెజ్జంకి తిరుపతి (చిన్నకోదూరు) ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ సభ్యులుగా పెద్ద లింగారెడ్డిపల్లి రేణుక, పరుశరాములు, ఆనంద్, దప్పు దశరథ్, మైసయ్య తదితరులను ఎన్నుకున్నారు. ఘనంగా డిబిఎఫ్ నేత శంకర్ జన్మదిన వేడుకలు దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ 50వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శంకర్ కు సన్మానం చేసి అభినందించారు. ఆత్మీయతకు శంకర్ మారుపేరుగా నిలుస్తాడని ప్రజల హక్కుల పరిరక్షణకు జీవితాంతం కృషి చేస్తున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్, రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండా స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దుబాషి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## అవుసులోనిపల్లి గ్రామంలో నాభిషిలా విగ్రహా ప్రతిష్ట మహోత్సవం



గజ్వేల్ ప్రతినిధి, జూన్08,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండలం అవుసులోనిపల్లి గ్రామంలో ఆదివారం నాభి శిలా విగ్రహ ప్రతిష్టా మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ నేటి నుంచి కొనసాగుతున్న ఉత్సవాలలో భాగంగా ఆదివారం యంత్ర, నాభిషిలా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండుగగ నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ మహోత్తర కార్యక్రమంలో పాల్గొని స్వామి అనుగ్రహం పొందారని, అలాగే భక్తులందరూ తీర్థప్రసాదాలు స్వీకరించారన్నారు. గ్రామ దేవతలను కొలుచుకున్నామన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, స్వామివారిని కోరడం జరుగిందన్నారు. ఈ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. నాభిషిలా విగ్రహా ప్రతిష్టా మహోత్సవానికి సహకరించిన దాతలకు, గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబానికి, ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండాలని, ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ టీం సభ్యులు, మహిళలు, చిన్నారులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగాపురం ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి జూన్ 8 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండలపరిధిలోని పాండురంగాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో, ఆదివారం అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవములు ఘనంగా నిర్వహించారు పాల్వంచకు చెందిన పేరు అందిన పురోహితులు,శ్రీమాన్ కందాల సింహాద్రి ఆనందకుమారాచార్యులు, ఆధ్వర్యంలో శుక్ర శనివారాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు చివరి రోజు ఆదివారం,విగ్రహ ప్రతిష్టతో పాటు ప్రాణ ప్రతిష్ట, ప్రాణాది దశ వాయున్యాసములు, నేత్రోన్మేళనము,వంటి పూజలు చేశారు ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో,కొత్వాల, ను శాలువాతో సత్కరించారు. సుమారు 5000 మంది భక్తులకు అన్న సంతర్పణ. ఈ సందర్భంగా సుమారు 5000 మంది భక్తులకు అన్నసంతర్పణ చేశారు ఈ అన్నసంతర్పణ కార్యక్రమాన్ని,కొత్వాల, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు అజ్మీర జగదీష్, బానోతు లక్ పతి, భానోత్ కుమార్, వాంకుడోత్ చిన్న వీరు, ఇస్లావత్ లాలు, గుగులోతు కిషోర్, బానోత్ ప్రసాద్, ఇస్లావత్ దేవి, మార్గం అంకయ్య, మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, పాకలపాటి రోశయ్య చౌదరి

## రాబోయే స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలి

### బిజెపి మండల అధ్యక్షులు కోడే రమేష్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 8:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గోరింటాల గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోడె రమేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ గత 11 సంవత్సరాలలో ప్రభుత్వం జాతీయ రహదారులు ,వన్ నేషన్ వన్ రేషన్ ఆపరేషన్ సింధూర్ వంటి పలు అభివృద్ధి ప్రజలలోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు వివరించారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వార్డ్ మెంబర్ నుండి మొదలుకొని సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ నాయకులు కాషాయం జెండాను రెపరెపలాడే విధంగా ప్రతీ కార్యకర్త కంకణ బద్ధుడై కృషి చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్, సత్యనారాయణ, రాజు, వినీత్, గోవర్ధన్ రెడ్డి, అరుణ్, సాయి గౌడ్. సాయి కిరణ్ ,ప్రశాంత్ గౌడ్, విగ్నేష్ గౌడ్, ఎక్కల దేవిచంద్రం, శ్రీనివాస్ చారి, నర్సింలు, హరీష్ ,రంగు దేవరాజు ,నరేష్, సంతోష్, మహేష్ , మధు, నవీన్ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికీ ఇల్లు పార్టీలకతీతంగా పంపిణీ

## - బీఆర్ఎస్ హయాంలో కేవలం కార్యకర్తలకే దళిత బంధు - ప్రజలకు దూరమైన నిధులు- కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అంకితంగా పనిచేస్తోంది- ఎర్రోళ్ల జగన్: సీఎం రేవంత్ ఆదేశాలతో షాద్‌నగర్‌లో అందరికీ ఇళ్లు



తెలంగాణ పత్రిక షాద్‌నగర్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ %-% "ఇందిరమ్మ రాజ్యంలో పార్టీలు, మతాలు, కులాలకు సంబంధం లేకుండా ప్రతి పేదవాడికి గృహ నిర్మాణం జరుగుతుంది. పక్కా ఇల్లు కలగాలన్న ప్రతి పేదవాడి కలను నిజం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం" అని చెప్పారు. అయితే గతంలో పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాత్రం న్యాయం జరగలేదని విమర్శించారు. "దళిత బంధు పేరుతో కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకే ప్యాకేజీలు ఇచ్చారు. కొన్ని ఊర్లకు ఒకటి రెండు ప్యాకేజీలే వచ్చాయి. ఎక్కడా సమానంగా అందజేయలేదు. పైగా దళితుల మధ్య చిచ్చు పెట్టే విధంగా పద్దతిలేకుండా పంపిణీ చేశారు. అర్హతలున్న పేదవారికి కాకుండా ఆర్థికంగా బలమైనవారికి బంధు ప్యాకేజీలు ఇచ్చారు," అని జగన్ పేర్కొన్నారు. అదే విధంగా, సీఎం రిలీఫ్ ఫండ్ కూడా బీఆర్ఎస్ కార్యకర్తలకే పరిమితమైపోయిందని, ప్రజలకు అన్యాయం జరిగిందని విమర్శించారు. కానీ ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క పేదవాడికి ఇంటి కల నెరవేర్చే విధంగా పథకాలు అమలు చేస్తున్నారని ఎర్రోళ్ల జగన్ తెలిపారు. "కాంగ్రెస్ అంటే కేవలం రాజకీయ పార్టీ కాదు, అది సామాజిక న్యాయం కోసం పోరాటం చేసే ఉద్యమం," అని స్పష్టం చేసారు.

## చెన్నూరులో సిమెంటు బ్రిక్స్ కంపెనీని ను ప్రారంభించిన ఎమ్మెల్యే

కల్లూరు, జూన్ 08 (తెలంగాణ పత్రిక)కల్లూరు మండలం, చెన్నూరు గ్రామం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కెవిఆర్ నూతన బ్రిక్స్ వర్క్స్ ను ఆదివారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నాణ్యమైన బ్రిక్స్ ను అందించాలని కోరారు అలాగే వ్యాపార అభివృద్ధికి చెన్నూరు, పరిసర ప్రాంతాల గ్రామస్తులు సహకరించాలని ఆమె సూచించారు



# పాల్వంచ అభివృద్ధి కోసం,ఫోరమ్ ఫర్ బెటర్ పాల్వంచ అహర్నిశలు కృషిచ్చేస్తుంది

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. నూకల రంగారావు




కొత్తగూడెం ఆర్ సి జూన్ 8 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ పట్టణ పరిధిలోని. బృందావన్ హోటల్లో. ఫోరం ఫర్ బెటర్ పాల్వంచ ఆదరణలో సమావేశం. నూకల రంగారావు అధ్యక్షా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో. ప్రముఖులు మాట్లాడుతూ "పాల్వంచ పట్టణానికి పునర్వైభావానికి ప్రజాప్రతినిధుల మీద ఒత్తిడి తెచ్చే బాధ్యత ఫోరం ఫర్ బెటర్ పాల్వంచ తీసుకుంటుందని పాల్వంచ పట్టణంలో నూతన 800 మెగా వాట్ పవర్ ప్లాంట్ స్థాపన, ఎన్ ఎం డి సి. పునర్వ్యవస్థీకరణ, పట్నానికి వివిధ కేంద్రీయ విశ్వ విద్యాసంస్థలస్థాపన, ఐటీ హబ్, ఇండస్ట్రియల్ పార్క్, ఆటోనగర్ ఏర్పాటు, పాల్వంచ పట్టణానికి చెందిన పట్టణానికి మౌలిక సదుపాయాలు కల్పన వివిధ ప్రాజెక్టు చేపట్టాలి. ప్రజాప్రతినిధులు మరియు ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకునేటప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలతోని, వివిధ రాజకీయ పార్టీలతోని ప్రజా సంఘాలతోని వివిధ అసోసియేషన్లతోని చర్చించి నిర్ణయం తీసుకోవాలి. పాల్వంచ పరిశ్రమలకు అనువైన ప్రదేశం. పాల్వంచ కరకవాగు ప్రాంతంలో రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయాలి. కిన్నెరసాని అభివృద్ధి చేసి జూ పార్క్ ఏర్పాటు చేయాలి. త్వరలో పాల్వంచ పట్టణంలో ప్రజల సందేహాలని నివృత్తి చేయడానికి స్థానిక ఎమ్మెల్యే,తోను మరియు అధికారులతోనూ సమావేశం నిర్వహించడానికి కృషి చేస్తాము. పాల్వంచ అభివృద్ధి కోసం ఫోరమ్ ఫర్ బెటర్ పాల్వంచ రాజీ లేని పోరాటం చేస్తుంది. పర్యాటక రంగపరంగా పాల్వంచని అభివృద్ధి చేసి టూరిజం హబ్ గా తీర్చిదిద్దాలి." ఈ కార్యక్రమంలో ముంతపురి రాజు గౌడ్, కాల్వ భాస్కర్, బుడగం రవి, కాపా కృష్ణమోహన్, వై.సాంబశివరావు, జమాల్ సైదులు, కట్టా వెంకట నారాయణ, కళ్యాణం లక్ష్మిపతి, పాటిబండ్ల అభినవ్, యడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, బుద్ది కిషోర్, పోనిశెట్టి వెంకటేశ్వర్లు, కత్తి శ్రీనివాసరావు, తులసి రామ్, ఆరుద్ర సత్యనారాయణ, సాధం రామకృష్ణ, మంజూర్, దున్నపోతుల రాజు, ఆలపాటి ప్రసాద్, నగేష్, చేనుమోలు శ్రీను, సాంబశివరావు, జైన్ కుమార్, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు...

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట జూన్ 08 (తెలంగాణ పత్రిక): నర్సంపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓబీసీ పట్టణ ప్రధాన కార్యదర్శి దేవండ్ల రాంబాబు తమ్ముడు దేవండ్ల రాధిక-బాలకృష్ణ దంపతుల కూతురు చిన్నారి నందన నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరై చిన్నారిని ఆశీర్వదించిన నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, నర్సంపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్ గౌడ్, నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పూరషోత్తం సురేష్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు, 16వ వార్డు ఇంచార్జ్ భాణాల శ్రీనివాస్, 8వ వార్డు అధ్యక్షులు గీరగాని రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు, దుసరి కర్ణాకర్, పున్నం రాజు, దుసరి రాజేందర్, దుసరి రవీందర్, అవుల శ్రీకాంత్, బానోతు సాయి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి చేతుల మీదుగా త్రీటౌన్ సీఐ శివప్రసాద్ కు అవార్డు. అందుకున్న సందర్భంగాఎస్ పి పి సమస్త జిఎం కాకి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం




కొత్తగూడెం ఆర్ సి జూన్ 8 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం-: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కొత్తగూడెం త్రీ టౌన్ సిఐ శివప్రసాద్ కి గ్యాలరీ అవార్డు అందించిన సందర్భంగా శనివారం ఎస్ పి పి సమస్త జీఎం కాకి ప్రసాద్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేసి ప్రతిమను అందజేసి శాలువాతో సత్కరించిన ప్రముఖ రిపోర్టర్ చదలవాడ సూరి, కండే మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐకి ఘన స్వాగతం పలికిన పోలీస్ సిబ్బంది




నర్సంపేట జూన్ 08 (తెలంగాణ పత్రిక) దుగ్గొండి మండలం నూతన ఎస్సైగా ఆదివారం రోజు రావుల రణధీర్ బాధ్యతలు స్వీకరించారు ఈయన ఇంతకుముందు వరంగల్ ట్రాఫిక్ ఎస్ఐగా విధులు నిర్వహించారు దుగ్గొండి లో విధులు నిర్వహించిన ఎస్సై వెంకటేశ్వర్లు ఇంతేజర్ గంజ్ బదిలీ అయ్యారు ఈ సందర్భంగా నూతన ఎస్సై రణధీర్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులకు సమన్వయ న్యాయం అందిస్తానని సమస్యలు పరిష్కరిస్తూ మండలంలో శాంతిభద్రతలకు విగాథం కలగకుండా కృషి చేస్తానని అదేవిధంగా మండలంలోని ప్రజలందరూ సహకరించాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు .బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐకి స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ, కానిస్టేబుల్ కుమారస్వామి, రంజిత్ ,కుమార్ ,శేఖర్ ,రాకేష్, రాజ్ కుమార్ ,సరిత ,శిరీష ,వేణు, రాజు , సాయికుమార్ , పూర్ణచందర్,

## రామలింగేశ్వర ఆలయం విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న వీరశైవ సమాజం అధ్యక్షులుఇప్పపల్లి నర్సింలు

సంగారెడ్డి కాంసెన్సీ తెలంగాణ పత్రిక జూన్ 8:సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం లోని నారాయణ్ నగర్ కాలనీలోని రామలింగేశ్వరా ఆలయం విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా వీరశైవ లింగాయత్ సమాజ్ అధ్యక్షులు ఇప్పపల్లి నర్సిములు దంపతులు మరియు జిల్లా వీరశైవ మహిళా గౌరవ అధ్యక్షురాలు అరుణ కౌలాస్ దంపతులు, ఇట్టి కార్యక్రమం లో జిల్లా వీరశైవ యువజన సంయుక్త కార్యదర్శి పోలీస్ ప్రవీణ్ పాటిల్, రాష్ట్రియ బసవదళ్ జహీరాబాద్ శాఖ అధ్యక్షులు శరణప్ప పాటిల్ మేదపల్లి మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్, లింగాయత్ సమాజ్ %తీవంబతీవతీ% రాజకుమార్ హోర్సూర్ మరియు భక్తులు పాల్గొన్నారు



# చదువు జీవితాన్ని వెలిగించే దీపం గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలు

## విశ్రాంత ఉద్యోగుల ప్రోత్సాహం మరువలేనిది-కొత్తగూడెం డి.ఎస్.పి ,ఏ ఆర్ అబ్దుల్. రెహమాన్



కొత్తగూడెం ఆర్ సి జూన్ 8 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం పట్టణంలో గల జిల్లా గ్రంధాలయం నందు సీనియర్ సిటిజన్స్ విద్యానగర్ కాలనీ వారి ఆధ్వర్యంలో పదివేల రూపాయలు విలువ చేసే సాధారణ వేడి , చల్లని , త్రాగునీరు అందించే వాటర్ కూలర్ ను జిల్లా గ్రంథాలయానికి డి.ఎస్.పి ఆర్ఏస్ రెహమాన్ ఆధ్వర్యంలో అందజేశారు . ఈ సందర్భంగా డిఎస్పీ, మాట్లాడుతూ చదువు జీవితాలనివెలిగించే చక్కటి దీపం అని, సామాన్య కుటుంబాన్ని సంపన్న కుటుంబం గా తీర్చిదిద్దుతుందని ఆయన అంటూ కష్టపడి, ఇబ్బందులను ఓర్చుకుని మంచిగా చదువుకున్న వారు నేడు ఉన్నత స్థానాల్లో నిలిచారని చెప్పారు. నేటి రోజుల్లో చదువుకునేందుకు ప్రభుత్వాలు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నాయని, కనీస మౌలిక సదుపాయాలు లేని రోజుల్లో వీధి దీపాలు కిరోసిన్ లాంతర్ల ముందు కూర్చుని చదువులు సాగించారని చెప్పుకొచ్చారు. విద్యార్థులు ఓ లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని చదివిన నాడు లక్ష్యం సహకారం అవుతుంది, కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదన్నారు. గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలు వంటివనీ, వాటిని సద్వినియోగం చేసుకొని మంచి వాతావరణంలో చదువుకోవాలని సూచించారు. గ్రంథాలయాలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు సదుపాయాలు కల్పిస్తుందని మెరుగైన సమాజాన్ని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. విశ్రాంత ఉద్యోగులు తమకు వచ్చే నెలవారి పింఛన్లలో మంచి సమాజాన్ని ఏర్పాటు చేసేందుకు గ్రంథాలయాల్లో ఉన్న అవసరాలను గుర్తించి వాటిని సమకూర్చేందుకు ముందుకు రావడం గర్వకారణం అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బ్రతుకులను బంగారు మయంగా మలుచుకోవాలని, మన ప్రవర్తన ఆధారంగానే జీవితాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు జి మణి మృదుల, సీనియర్ సిటిజెన్ సభ్యులు ప్రెసిడెంట్ కోట్ల నాగేశ్వరరావు, సెక్రటరీ సురేష్ కుమార్, ట్రెజరర్ ధర్మరాజు, కేశవరావు, విద్యార్థిని విద్యార్థులు పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వాకిటి శ్రీహరి ముదిరాజ్‌కు మంత్రిపదవి లభించిన సందర్భంగా శంషాబాద్ ముదిరాజ్ సంఘం తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు

### - బొబ్బిలి మనోజ్ ముదిరాజ్



షాద్ నగర్, జూన్ 8(తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన గౌరవనీయులు వాకిటి శ్రీహరి ముదిరాజ్, నూతనంగా మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం తరపున సంఘ అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్,హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "బీసీ వర్గాలకు, ముఖ్యంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి ఎంతో గర్వకారణమైన ఘట్టం ఇది. వాకిటి శ్రీహరి,చిన్నతనం నుండే ప్రజల మధ్య జీవిస్తూ, సామాజిక సేవతో ఎదిగిన నేత. సామాజిక న్యాయం కోసం పోరాడిన వ్యక్తి మంత్రిగా బాధ్యతలు చేపట్టడం ద్వారా రాష్ట్రంలో ముదిరాజ్ వర్గానికి గొప్ప గుర్తింపు లభించినట్టే" అని చెప్పారు. శ్రీహరి ముదిరాజ్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం ద్వారా రాష్ట్రంలోని అన్ని బీసీ వర్గాలకు న్యాయం జరిగే దిశగా చర్యలు తీసుకుంటారని, ముఖ్యంగా పేదల అభ్యున్నతికి, విద్యా, ఉపాధి రంగాలలో అనేక శ్రేయస్కరమైన కార్యక్రమాలు చేపడతారని మనోజ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంకా మాట్లాడుతూ "ముదిరాజ్ వర్గ ప్రజల తరపున, శంషాబాద్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం తరపున మేము ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము. ఆయన నాయకత్వంలో మా వర్గానికి వెలుగు తెచ్చే పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలవ్వాలని ఆకాంక్షిస్తున్నాము," అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు, స్థానిక ముదిరాజ్ పెద్దలు, యువ నాయకులు, మహిళా ప్రతినిధులు హర్షాతిరేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. వాకిటి శ్రీహరి ముదిరాజ్ గారి నాయకత్వం వల్ల బీసీల స్వాభిమానాన్ని మరింత బలపరచే అవకాశం ఏర్పడిందని వారు పేర్కొన్నారు.

## గొల్లగూడెంలో మేళతాళాలతో బోనాల జాతర బోనాల జాతరలో పాల్గొన్న, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు



కొత్తగూడెం ఆర్ సి జూన్ 8 (తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. సుజాతనగర్ మండల కేంద్రంలోని. గొల్లగూడెం గ్రామంలో ముత్యాలమ్మ గంగమ్మకు బోనాలు సమర్పించుకున్న గొల్లగూడెం గ్రామస్తులు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ వారు మాట్లాడుత ఈరోజు గంగమ్మ కి ముత్యాలమ్మ కి బోనాల సమర్పించుకున్నామని ప్రతి సంవత్సరం జూన్ మొదటి వారంలో ఈ జాతర జరుపుకుంటామని ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అందరూ కలిసి మేళ తాళాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి పసుపు కుంకుమ నైవేద్యం సమర్పించుకొని సకాలంలో వర్షాలు పడి పంట మంచిగా ఉండాలని ఆ దేవుని వేడుకుంటాం ఇది మా పూర్వీకుల నుంచి వస్తుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వీర్ల సత్యం,వీర్ల వసంత,బండారి రాంబాబు, బండారి నాగరాజు, జక్కుల వసంత,వీర్ల లింగేష్ కసనబోయిన ప్రసాద్, తంగల వెంకటరాజు,కాట్రల్ రాములు, కాట్రేవుల మల్లయ్య, జంగిలి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటికి శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్



సత్తుపల్లి, జూన్ 08 (తెలంగాణ పత్రిక)నిరుపేదలు కన్న కలలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నెరవేరుతున్నాయని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. పట్టణంలోని 22 వ వార్డ్ లోని నేతాజీ రోడ్ లో ఆదివారం జరిగిన ఇందిరమ్మ ఇంటి శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని ,భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు సొంతిల్లు ఒక కలని,పేదలకు కావాల్సింది కూడు,గూడని,ఇవి రెండు ఉన్న వారు హాయిగా జీవిస్తారన్నారు. సన్నబియ్యం పంపిణీతో పేదల కడుపులు నింపుతున్న ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ళను అందించి వారి స్వప్నాలను సాకారం చేస్తూ పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతున్నారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు భట్టి, పొంగులేటి,తుమ్మలలకు ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహా రావు, కమల్ పాషా,షరీఫ్, ఏ.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...



కోనరావుపేట జూన్ 8 (తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో 2005-2006 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను అందరిని ఆహ్వానించి వారిని ఘనంగా సత్కరించారు. 20 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరగడంతో విద్యార్థులందరూ వారు చదువుకున్న రోజులలో జరిగిన తమ మధుర జ్ఞాపకాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. ఓకే తరగతి గదిలో చదివిన వారందరూ ఎవరి వృత్తిలో వారు ఎదుగుతూ నైపుణ్యతను చాటుతూ ఉన్నప్పటికీ తమ స్నేహితులకు ఎవరికి ఆపద వచ్చినా అండగా ఉండి ఆదుకుంటున్నామని తెలిపారు.

## చాముండేశ్వరి ఆలయ అభివృద్ధికి అందరం కలిసి కృషి చేద్దాం:షబ్బీర్ అలీ



కామారెడ్డి , జూన్ 8,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి నియోజకవర్గం దోమకొండ మండల కేంద్రంలోనీచాముండేశ్వరి దేవి స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార మహెూత్సవం లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో చాముండేశ్వరి దేవి స్వామి దేవాలయ కమిటీ నూతన అధ్యక్షులు పాలకవర్గ సభ్యులతో షబ్బీర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు. చాముండేశ్వరి దేవి స్వామి ఆలయ కమిటీ ట్రస్ట్ బోర్డు మెంబర్లుగాపెద్దారెడ్డి సిద్ధారెడ్డి,నార్ల వెంకటేశం,నర్ర గుల్ల ఎల్లయ్య,నిమ్మ రాజేశ్వరి,పూల బోయిన రమేష్ గార్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాలు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ చాముండేశ్వరి దేవి స్వామి ఆలయం చాలా మహిమలు గలదని అన్నారు. నాకు ఆలయ అభివృద్ధి చేసే అవకాశం కల్పించిన అమ్మవారు ఆలయ కమిటీ సభ్యులు నిజాయితీగా అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని మీకు ఈ అవకాశం దొరకడం చాలా గొప్ప విషయమని అమ్మవారి కరుణతోనే మీకు ఈ పదవులు వచ్చాయని దాన్ని అభివృద్ధితో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కోరికలు కోరుకున్న వారికి కొంగు బంగారం అవుతుంది. ఆలయ అభివృద్ధికి నా వంతు శాయశక్తుల కృషి చేస్తామన్నారు

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

భీమదేవరపల్లి మండల ప్రతినిధి: జూన్ 8: (తెలంగాణ పత్రిక)మనదేశంలో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపిస్తున్నాయి ప్రపంచవ్యాప్తంగా పోగుపడుతున్న ఈ వ్యర్థాల్లో ఐదో వంతు ఇండియా ఏటా ఒక్కో భారతీయుడు సగటున 11 కిలోల ప్లాస్టిక్ ను వినియోగిస్తున్నట్లు అంచనం అలా దేశంలో సంవత్సర కాలంలో 93 లక్షల టన్నుల వ్యర్థాలు పోగుపడుతుంటే అందులో సుమారు 30 లక్షల టన్నులను పర్యావరణంలోకి వదిలేస్తున్నారు .ప్లాస్టిక్ సంచులు, స్ట్రాలు, ప్యాకేజింగ్ సామాగ్రి, జెండాలు, ఇయర్ బర్డ్స్ వంటి వస్తువుల వాడటం తగ్గించాలని లేకపోతే మనుషులు ప్లాస్టిక్ వాడకం వలన క్యాన్సర్ మరియు సంతాన అభివృద్ధి కలగడం లేదని సంస్థలు చెపుతున్న తరుణంలో ఈ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ఇప్పటికే ప్రమాదకర ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల నేలతో పాటు జల ,వాయు కాలుష్యం మితిరిపోయింది

## జాతీయ రహదారిపై పైవంతెనల నిర్మాణానికి కృషిచేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు



తెలంగాణ పత్రిక /షాద్ నగర్ నియోజకవర్గానికి చెందిన ప్రజల,మెరుగైన,రవాణా,సదుపాయాలను దృష్టిలో ఉంచుకొని, షాద్ నగర్ బైపాస్ ప్రాంతంలోని కొత్తూరు నుండి బూర్గుల వరకు జాతీయ రహదారిపై భారీ ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఈ క్రమంలో, 100 కోట్ల రూపాయల వ్యయంతో పైవంతెనల నిర్మాణానికి శ్రమించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు కేశంపేట మాజీ జడ్పిటిసి సభ్యురాలు శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి. ఈ పైవంతెనల నిర్మాణం వల్ల రహదారిపై జరిగే ప్రమాదాలు తగ్గుతాయని, ప్రాణనష్టాలు నివారించబడతాయని ఆమె పేర్కొన్నారు. అలాగే, కేశంపేట, కొత్తూర్, ఫరూక్‌నగర్ మండలాలకు చెందిన వేలాది మంది ప్రయాణికులు, రైతులు, వాణిజ్య కార్యకలాపాలలో పాల్గొనే వ్యాపారులకు ఇది పెద్ద ఊరటగా మారుతుందని తెలిపారు. ఇది మన ప్రాంత అభివృద్ధికి చక్కటి ఉదాహరణ. ప్రజల తరఫున ఎమ్మెల్యే హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ ప్రాజెక్టు త్వరగా పూర్తవ్వాలని ఆకాంక్షిస్తున్నాను," అని తాండ్ర విశాల స్పష్టం చేశారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు మరింత ప్రోత్సాహం పొందాలని, ప్రతి మండలానికి ఈ తరహా మౌలిక సదుపాయాలు కల్పించాలనే అభీష్టం తనదని ఆమె అన్నారు. ప్రజల సంక్షేమానికి అంకితమైన నాయకత్వం షాద్ నగర్ ప్రజలకు వరమని అభిప్రాయపడ్డారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మట్టా దయానంద్



సత్తుపల్లి, జూన్ 08 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి మండలం, రామానగరం గ్రామానికి చెందిన యలమర్తి భాస్కర్ రావు - సునంద కుమార్తె వివాహ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని నూతన వధూవరులు లావణ్య- వెంకటేష్ లను ఆశీర్వదిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు,పాల్గొన్నారు.

## సింగరేణి ఖాతాదారులకు ఎస్బిఐ శుభవార్త




కొత్తగూడెం ఆర్ సి జూన్ 8 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. సింగరేణి కంపెనీలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో సింగరేణి ఉద్యోగుల ఖాతాదారులకు వ్యక్తిగత ప్రమాద బీమా కోటి రూపాయలు ఖాతాదారులకు అందిస్తుందని ఎస్బిఐ రీజినల్ మేనేజర్ ఎం సత్యనారాయణ అన్నారు. సింగరేణి కంపెనీలో మణుగూరు ఓపెన్ కాస్ట్‌లో టెక్నికల్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న ముల్చంద్ దురదృష్టవశాత్తు మణుగూరు ఓపెన్ కాస్ట్‌లో జరిగిన ప్రమాదంలో మరణించారు. ఈ పథకంలో భాగంగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 06/06/2025న సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లు అండ్ ఎస్బిఐ రీజినల్ మేనేజర్ ఎం. సత్యనారాయణ చేతుల మీదుగా ఎస్బిఐ ప్రాంతీయ వ్యాపార కార్యాలయంలో మరణించిన వ్యక్తి నామినీ హరి దేవి విశ్వకర్మకు రూ. 1 కోటి చెక్కును అందజేసింది. సింగరేణి సంస్థ సీఎం డి ఎం బలరాం నాయక్ కు ఎస్బిఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి, సిజిఎం రాధాకృష్ణన్, జిఎం ప్రకాష్ చంద్ర బారోర్ , డీజీఎం శ్రీ ఘనశ్యామ్ సోలంకి సింగరేణి అధికారులు, సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు లకు హరిదేవి విశ్వకర్మ కృతజ్ఞతలు తెలిపారు

## నిజాయితీ చాటుకున్న హెల్పర్ ఎల్లయ్య

ఇల్లంతకుంట జూన్ 8 తెలంగాణ పత్రిక ఇల్లంతకుంట మండల కేంద్రంలో రహేంఖాన్ పేట గ్రామానికి చెందిన దొంతి శిరీష తన పర్సు ను పోగొట్టుకోగా మండల కేంద్రంలో హెల్పర్ గా విధులు నిర్వర్తించే అనంతారం గ్రామానికి చెందిన అక్కెం ఎల్లయ్య కు దొరికింది. వెంటనే అట్టి పర్సు ను వివరాలు తెలుసుకుని రహీంఖాన్ పేట గ్రామ మాజీ సర్పంచ్ కముటం రాములు అందజేశారు. హెల్పర్ నిజాయితీ కి పలువురు అభినందనలు తెలియజేశారు.



## పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే

# ఎవరినైనా వదులుకుంటాం

### ఎమ్మెల్యే రాగమయి దయానంద్



సత్తుపల్లి, జూన్ 08 (తెలంగాణ పత్రిక):నియోజకవర్గంలో ఏడాదిన్నర కాలంలో స్పష్టమైన మార్పు చూపించినట్లు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ తెలిపారు. సంక్షేమ పథకాలు అమలు చేసి,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలనీ ఐదు మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలకు తెలియజేశారు. నియోజక వర్గంలో ప్రతిఒక్కరి పనితీరుపై నిత్యం పరిశీలిస్తున్నామని, బాగా పనిచేసిన వారికి ప్రోత్సాహం ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటాం అని హెచ్చరించారు. ప్రజలు,కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండటమే మాకు తెలిసిన సేవ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి అక్రమ కేసులు బనాయించి వ్యక్తిగత కక్షలు తీర్చుకునే వ్యవహారాలన్నీ నియోజకవర్గ ప్రజలు చూశారని మనందరి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత స్వేచ్ఛగా ప్రజలు జీవిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఈ నియోజక వర్గానికి నిరాశ,నిస్పృహ, చీకటి అలుముకుందని. భయంకర పరిస్థితులను ప్రజలు చూశారని అన్నారు. సత్తుపల్లి పేరు వింటేనే మాఫియాను గుర్తుకు వచ్చేలా చేశారు. అసమర్థ పాలనతో ఈ నియోజకవర్గానికి ఉన్న పేరు ప్రతిష్టలను పాతాళానికి తొక్కేశారు. మేము తీసుకునే నిర్ణయాలతోనే మంచి ఫలితాలు వస్తున్నాయి గత పాలకులను భరించలేకే ప్రజలు ఏకపక్షంగా గెలిపించారు. మంచి చేస్తే అభినందిస్తా.. తప్పు చేస్తే దూరం పెడతా అని హెచ్చరించారు. త్వరలోనే ఒక్కో మండల నాయకులతో ముఖాముఖి, బేటీలు నిర్వహిస్తామని ఎవరు ఎంత అడ్డుపడిన నియోజకవర్గ పునర్నిర్మాణ యజ్ఞం ఆగదు అని తెలిపారు. నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి వివరించాలని కోరారు.

## ప్రతి ఇంటికోక ఛత్రపతి శివాజీ తయారుకావాలి - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 08: హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్బంగా శ్రీ శివాజీ మహారాజ్ సేవ సమితి ఆధ్వర్యంలో బోర్గంలో ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ముఖ్యఅతిథులుగా లిఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరు కావడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఛత్రపతి శివాజీ పట్టాభిషేక్తులైన రోజు, హిందూ సామ్రాజ్య దినోత్సవం రోజున బోర్గంలో శివాజీ విగ్రహ ఆవిష్కరణ జరుపుకోవడం శుభపరిణామం అన్నారు. హిందూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతు హిందూ ధర్మాన్ని సంరక్షిస్తూ హిందూ సమాజాన్ని చైతన్యం చేసిన హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ వీరత్వం కలిగిన యువత దేశానికి కావాలన్నారు. హిందూ సమాజం పైన జరుగుతున్నా దాడులకు, హిందూ ఆడబిడ్డలను లవ్ జిహాద్ పేరిట జరుగుతున్నా అన్యాయాలను ప్రతిఘటించడానికి ప్రతి ఇంట్లో ఒకరు ఛత్రపతి శివాజీ తయారు కావాలన్నారు. ఛత్రపతి శివాజీని గొప్ప వీరునిల తీర్చిదిద్దిన తల్లి జిజీయా భాయ్ నేటి మహిళలకు ఆదర్శం అన్నారు చిన్నప్పటినుండే పిల్లలకు ఉగ్గుపాలతో వీరత్వాన్ని నేర్పించాలని అన్నారు. గోవులను తల్లిగా భావించే హిందూ సమాజం మనోభావాలను దెబ్బతీసే విదంగా గోవద జరుగుతున్నా ప్రభుత్వాలు పట్టనట్టు వ్యవహరించడం పై మండిపడ్డారు గోవదను హిందువులు అంత ఒక్కటై ఎదుర్కోవాలని విజ్ఞప్తి చేసారు. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హిందూ మందిరాలపై దాడులు రోజురోజుకి పెరుగుతున్న ప్రభుత్వం ఓ వర్గానికి కొమ్ముకాస్తుదని మండిపడ్డారు. రాష్ట్రంలో హిందుదేవాలయాలపైన, హిందు ఆడబిడ్డలపైన దాడులు జరిగితే సాహించేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివాజీ మహారాజ్ సేవా సమితి ఇందూర్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు ముజే లక్ష్మణరావు కార్యదర్శి రవి, కోశాధికారి జగన్, ఉపాధ్యక్షులు దుర్గాప్రసాద్ %ఛ% రాజేశ్వర్ మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలి

### - సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ కౌన్సిలర్: పురుగుల మల్లయ్య యాదవ్ .బ్యాంకుల్లో తీసుకున్న లోన్లు సకాలంలో చెల్లించి తిరిగి లోన్లు పొందగలరు:ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ ప్రభాకర్



గుండాల, తెలంగాణ పత్రిక: గుండాల మండల పరిధిలోని వెల్మజాల గ్రామంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని కళాకారుల బృందం చే కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ కౌన్సిలర్ పురుగుల మల్లయ్య మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరు ఆర్థిక ప్రణాళిక బడ్జెట్ పై అవగాహన కలిగి ఉన్నప్పుడే దేశం ఆర్థికంగా ఉంటుందని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రతి ఒక్క పథకాన్ని బ్యాంకుల్లో ఖాతా కలిగిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి జాగ్రత్తగా ఉండాలని సైబర్ నేరాలకు గురైన వాళ్లు 1930 ఉచిత సలహా నెంబర్ కి 24గం.లోపు ఫోన్ చేసి తెలియపరచాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ కార్డ్,ఈశ్రమ్ కార్డు,ప్రధానమంత్రి సురక్ష బీమాయోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన,సుకన్య సమృద్ధి యోజన అటల్ పెన్షన్ యోజన,ముద్ర యోజన,పీఎంఈపిజి లోన్లు అర్హులైన ప్రతి ఒక్కరు స్థానిక బ్యాంకులలో లబ్ధి పొందాలని, ప్రతి ఒక ఖాతాదారుడు సిబిల్ స్కోర్ పై అవగాహన పెంచుకోవాలని బ్యాంకులలో లబ్ధి పొందే ఏ పథకాలకు సంబంధించిన సమాచారం అయిన సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ కౌన్సిలర్లు ఉచిత సేవలు అందిస్తారని తెలిపారు. అనంతరం ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ ప్రభాకర్ మాట్లాడుతూ మహిళా సంఘం సభ్యులు, రైతులు తీసుకున్న లోన్లు సకాలంలో చెల్లించి తిరిగి లోన్లు పొందగలరని సకాలంలో చెల్లించిన లబ్ధిదారులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సబ్సిడీలు వర్తిస్తాయని ప్రతి ఒక్క ఖాతాదారులు బ్యాంకులకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ కౌన్సిలర్ నోముల ప్రవీణ్, ఎస్బిఐ ఎఫ్ఐ ఆకుల సాంబ,కళాజాత బృందం విజయ్, వివోఏలు జయమ్మ,కలమ్మ,పురుషోత్తం గ్రామస్తులు మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 1987-88 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం విద్య బుద్ధులు నేర్పిన గురువులకు సన్మానం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 08 (తెలంగాణ పత్రిక):యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-88 పదోవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని బోమ్మలరామరం మండలం మర్యాల గ్రామంలో ఇదే బ్యాచ్ కు చెందిన గుండు ముత్తయ్య గౌడ్ వ్యవసాయ క్షేత్రంలో ఆయన అధ్యక్షతన నడుమ ఆదివారం రోజు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని మర్యాల గ్రామ మాజీ సర్పంచ్ చీర శ్రీశైలం నేతృత్వంలో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ..37 సంవత్సరాల తరువాత ఒకచోట చేరి గత స్మృతులను జ్ఞాపకాలను గుర్తుచేసుకొని కుటుంబ సభ్యులతో కలిసి ఇలాంటి సమ్మేళనం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు వారు చదువుకునే రోజుల్లో గడిపిన రోజులను గుర్తు చేసుకుని నెమర వేసుకోవడంతో పాటు ఒకరినొకరు ఆప్యాయతల మధ్య పరిచయం చేసుకోవడం జరిగింది. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. 1987-88 బ్యాచ్ పూర్వ విద్యార్థులందరికీ మెమొంటోళ్లను అందజేశారు. విద్యార్థినీ విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనాలను యోగ క్షేమాలను అడిగి తెలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ముఖ్యంగా ఆ గ్రామ విద్యార్థినిలు భరతనాట్యం , కూచి పూడి , కథకళి వంటి కార్యక్రమాలు పూర్వ విద్యార్థులను ఆకర్షించాయన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులందరు వారి వారి కుటుంబ సభ్యులతో కలిసి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ ,యాదగిరిగుట్ట దేవస్థానం ఏఈవో జీ రఘు,ఎల్ఐసి ఏజెంట్ ఆర్ వెంకటయ్య , కోట చంద్రమౌళి (సీఎం),సత్తిరెడ్డి , శశినాద్ ,ఆర్ శ్రీనివాస్ ,షిక్కా గణేష్ ,పూర్వ విద్యార్థినిలు నీలిమ (యుఎస్ఐ),ఉమా కాత్యాయని , శ్రీలత ,రాధిక,వసుధ,గురువులు విద్యావతి అందాలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## వేద మంత్రాలతో ఆంజనేయ స్వామి ఆలయం శంకుస్థాపన



తెలంగాణ పత్రిక: ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్/కొనిజర్ల జూన్ 8 ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామంలో, ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణ శంకుస్థాపన నిర్మాణం వేద పండితులతో శంకుస్థాపన చేశారు. కొత్తూరు బుగ్గపాడు ఆశ్రమగురువు బ్రహ్మశ్రీ ప్రసాద్ రావు పండితులచే శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవాలయం నిర్మాణానికి సింగరాయపాలెం గ్రామ కాపురస్తులైన తాత కైలాసం కుటుంబ సభ్యులు స్థలాన్ని అందజేశారు. గ్రామంలో నాలుగు రోడ్ల జంక్షన్లో నిర్మాణం చేపట్టితే గ్రామానికి మంచి జరుగుతుందని వేద పండితులు తెలియజేయడంతో దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు తీర్మానం చేశారు,నాలుగు కూడలి మధ్య తూర్పు ఈశాన్యం లో దేవాలయాన్ని ప్రతిష్టించాలని సంకల్పించడంతో కైలాసం, పొలంలో దేవాలయ నిర్మించడానికి పూనుకున్నారు. స్థలం ఇచ్చిన దాత కుటుంబ సభ్యులను గ్రామస్తులు అభినందించారు. గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఆంజనేయ దేవాలయ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైనారు. సింగరాయపాలెం గ్రామ పెద్దలైన ఏలూరి శ్రీనివాస్ రావు సమక్షంలో శంకుస్థాపన కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయింది.

## పూర్వ విద్యార్థుల 30వ ఆత్మీయ సమ్మేళనం




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 08 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-96 పదవ తరగతి విద్యార్థులు 30వ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్యతో పాటు రిటైర్డ్ ఉపాధ్యాయులైన జగ్గారెడ్డి, చంద్రారెడ్డి, రాములు, సుందరయ్యలు పాల్గొని మాట్లాడారు. నాటి పరిస్థితులను జీవన విధానాలను గుర్తు చేస్తూ నేటి సమాజంలో ఏ విధంగా నడుచుకోవాలో, ఎలా జీవించాలో ఆరోగ్యపరమైన సామాజికపరమైన సలహాలు సూచనలు చేశారు. ప్రతి విద్యార్థి వివిధ రకాల ఉద్యోగాలు, వ్యవసాయం చేస్తుండటంతో వారి జీవితాల్లో స్థిరపడినందుకు సంతోషం వ్యక్తం చేశారు. అంతేకాకుండా పిల్లల పెంపకం విషయంలో, చదివించటంలో జాగ్రత్తలు తీసుకోవాలని... నేటి యువతరానికి స్ఫూర్తిని ఇచ్చే విధంగా సమాజానికి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు చదువు నేర్పిన గురువులను సన్మానించారు. ఈకార్యక్రమంలో జాలపల్లి మల్లారెడ్డి, గోవిందారం శ్రీనివాస్, మాదూరి రాజు, కర్నే రామకృష్ణారెడ్డి, దొంతుల నర్సింగారావు, బాసంగారి శ్రీనివాస్, కర్న శ్రీనివాస్ రెడ్డి, జేరిపోతుల ఎల్లం, మాతంగి రంగరాజు, గాజుల రవి తదితరులు పాల్గొన్నారు.

## జాణంపేటలో భవానిమాత ఆలయ విగ్రహ పునః ప్రతిష్ఠ మహోత్సవం

షాద్‌నగర్, జూన్ 8 (తెలంగాణ పత్రిక):పట్టణంలోని 14వ వార్డు జాణంపేటలో భవానిమాత ఆలయంలో విగ్రహ పునః ప్రతిష్ఠ మహోత్సవం భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ ఘనంగా సాగిన పూజా కార్యక్రమాల్లో శాసనమండలి సభ్యుడు నవీన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలనే ఆకాంక్షతో అమ్మవారిని ప్రార్థించాను. ఇలాంటి ఆలయ మహోత్సవాలు సమాజంలో ఐక్యతను, సాంస్కృతిక వారసత్వాన్ని నిలబెట్టే సాధనంగా నిలుస్తాయి. దేవాలయాలు భక్తి భావానికి ఆధార స్తంభాలు" అని అన్నారు. ఈ మహోత్సవాన్ని మాజీ కౌన్సిలర్ బచ్చలి నర్సింహ ఆధ్వర్యంలో స్థానిక భక్తుల సహకారంతో జాగరూకతతో నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తజనసంద్రంగా మారింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్ కొందూటి నరేందర్, సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి కృపకు లోనయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు. కానుగ అనంతయ్య, చిన్న యాదగిరి, యుగేందర్, దినేష్ సాగర్, మంగ శ్రీశైలం, పిట్టల మల్లేష్, శివ, మధు, శివ చారి, సుధీర్, గుట్ట రాజు, పిఎన్ గౌడ్, అన్వారీ రాజు తదితరులు. ప్రజల నిబద్ధత, స్థానిక యువత చొరవతో దైవ కార్యక్రమం అత్యంత శ్రద్ధతో, శోభాయమానంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు.



# ముఖ్యమంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపిన ఎంఎల్ఏ సంజయ్

**- నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి**



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 8జగిత్యాల పట్టణం లో నూతనంగా విలీనం అయిన ప్రాంతాలకు ఇరవై కోట్లు నిధులు,జగిత్యాల పట్టణానికి స్పెషల్ గ్రాంట్ కింద యాభై కోట్ల నిధులు,రాయికల్ మున్సిపల్ అభివృద్ధికి పదిహేను కోట్లు మొత్తం గా ఎనభై ఐదు కోట్లు రాయికల్, జగిత్యాల పట్టణ అభివృద్ధికి కోరగానే నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసం లో కలిసి పుష్ప గుచ్ఛన్ని అందజేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి పని చేసి జగిత్యాల పట్టణ అభివృద్ధికి,యావర్ రోడ్డు విస్తరణకు కృషి చేస్తానని,మంజూరైన నిధులతో పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పన అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.

# రాష్ట్ర మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**- రాజ్ భవన్ లో ప్రమాణస్వీకారం చేసిన అడ్లూరి.లక్ష్మణ్ కుమార్**



ధర్మపురి పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 8కాంగ్రెస్ పార్టీలో1986 లో సామాన్య కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొంటూ తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ఎదిగి సోమవారం రాష్ట్ర గవర్నర్ చే ప్రమాణ స్వీకారం చేయడం చూస్తుంటే ధర్మపురి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలోనే కాకుండా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సోమవారం క్యాబినెట్ విస్తరణ జరిపిన నేపథ్యంలో రాష్ట్రం మంత్రివర్గంలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, సీనియర్ కాంగ్రెస్ నేత, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మంత్రి పదవి వరించింది.సోమవారం మధ్యాహ్నం రాజ్ భవన్ లో గవర్నర్ చే మంత్రిగా లక్ష్మణ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు.అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అనే నేను అంటూ రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేశారు.విద్యార్థి దశలో 1986-1994 ఎన్ ఎస్ యు ఐ నాయకుడిగా,1996 -2001వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా పని చేసిన లక్ష్మణ్ కుమార్ 2006లో ధర్మారం జెడ్పీటీసీ గా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా జడ్పీ చైర్మన్ గా,ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా పనిచేశారు.2009 నూతనంగా ఆవిర్భవించిన ధర్మపురి రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి కొద్ది ఓట్ల తేడాతో ఓటమి చెందారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఉప ఎన్నికల్లో పోటీ చేశారు.2014 స్వరాష్ట్రంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి టిఆర్ఎస్ అభ్యర్థి చేతిలో ఓటమి చెందారు. 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను ఓటమి అంచుల వరకు తీసుకువెళ్లి విజయం సాధించినా,నాటి అధికార ప్రభుత్వ ఒత్తిడికి అధికార యంత్రాంగం సాంకేతిక తదితర కారణాలు చూపెడితే లక్ష్మణ్ కుమార్ ఓడినట్టు ప్రకటించారు.తమ ఓటమిని సవాల్ చేస్తూ లక్ష్మణ్ కుమార్ హైకోర్టు ను ఆశ్రయించారు.హైకోర్టు ఆదేశాలతో ఈవీఏంలు భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్ తాళాలు తెరవడానికి ఆదేశించింది.నాటి ప్రభుత్వ యంత్రాంగం స్ట్రాంగ్ రూమ్ తాళం కీ లేవు అనడంతో హైకోర్టు ఆదేశాలతో స్ట్రాంగ్ రూమ్ తాళాలు పగలగొట్టారు.ఎన్నికల నియమావళి నిబంధనల మేరకు అందులో ఉండాల్సిన డాక్యుమెంట్స్ లేకపోవడంతో అప్పటి కలెక్టర్ ఈ అంశాలను కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదిక సమర్పించింది. కేంద్ర ఎన్నికల సంఘ ప్రతినిధి ఈ సంఘటనపై విచారణ జరిపారు.2023 అసెంబ్లీ ఎన్నికల్లో ధర్మపురి సిట్టింగ్ ఎమ్మెల్యే, క్యాబినెట్ మంత్రి, కొప్పుల ఈశ్వర్ పై ఇరవై రెండు వేలకు పైగా ఓట్ల మెజార్టీతో లక్ష్మణ్ కుమార్ విజయం సాధించారు.లక్ష్మణ్ కుమార్ ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ గా కొనసాగుతుండగా అనూహ్యంగా రాష్ట్ర మంత్రిగా కాంగ్రెస్ అధిష్టానం అవకాశం కల్పించడం జగిత్యాల జిల్లా కాంగ్రెస్ శ్రేణులు ముఖ్యంగా ధర్మపురి నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.

# దుబాయ్ లో గల్ఫ్ చేయూత యూత్ నర్సాపూర్ డబ్ల్యూ యువకులు



నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జూన్ 8( తెలంగాణ పత్రిక) నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండలంలోని నర్సాపూర్ డబ్ల్యూ గ్రామ వాసులు గత కొన్ని సంవత్సరాల క్రితం నుండి బతుకుదెరువు కొరకై దుబాయ్ వెళ్లడం జరిగింది అక్కడ వివిధ కంపెనీల్లో వర్క్ చేస్తూ ఆ గ్రామ యువకులు ఒక్క యూనిట్ గా ఏర్పడి గత 5 సంవత్సరాల క్రితం గల్ఫ్ చేయూత యూత్ ప్రారంభించారు అక్కడ వారి యొక్క నెలవారి శాలరీ నుండి ఆ యొక్క సేవ యూత్ లో డబ్బులు జమ చేయడం జరుగుతుంది ఆ యొక్క డబ్బుని గ్రామంలో ఎవరికైనా పేదవారికి ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడానికి ఆ యొక్క డబ్బుని వినియోగిస్తున్నారు వీరు గత కొన్ని రోజుల క్రితం కొందరికి సహాయం చేయడం కూడా జరిగింది వారు ఆదివారం రోజున యూత్ ప్రారంభించిన రోజు రావడంతో యువకులు ఒకచోట చేరుకొని కష్టసుఖాలను మాట్లాడుకొని ఆనందంతో గడిపారు ఇకముందు కూడా ఏ ఆపదలో ఉన్న మా వంతు సాయం చేస్తామని యువకులు చెప్పడం జరిగింది యూత్ సభ్యులు బర్కం రాజు వన్నెల పోశెట్టి మామడ ఉదయ్ కిరణ్ ప్రశాంత్ రాజు శేఖర్ ప్రవీణ్ రాజకుమార్ మోతే రాజన్న అశోక్ వన్నెల రాజేశ్వర్ హనుమంతు నడిపి అన్న తదితరులు పాల్గొన్నారు

# గిరి ప్రదక్షిణ లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 08 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం కొండ చుట్టూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వారి సతీమణి అనిత గిరిప్రదక్షిణ లో పాల్గొన్నారు.శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి స్వాతి జన్మనక్షత్రం సందర్భంగా ఆదివారం ఉదయం యాదగిరిగుట్టలో గిరి ప్రదక్షిణ లో పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వాగతం పూర్ణకుంభం తో పలకగా దర్శనం అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామి ప్రసాదాన్ని అందజేశారు.కాగా ఈ గిరిప్రదక్షిణ లో వేల మంది పాల్గొన్నారు.

# ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద దేశం మనదే

**- బిజెపి మండల అధ్యక్షుడు రాంబాబు**

తెలంగాణ పత్రిక ( ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి):ప్రపంచంలో అతిపెద్ద నాలుగవ దేశంగా నిలిచిన మన దేశం ఆర్థిక పరంగా అభివృద్ధి కారణం దేశ ప్రధాని నరేంద్ర మోడీ అనే కారణమని మండల అధ్యక్షుడు రాంబాబు అన్నారు. భారతీయ జనతా పార్టీ రెబ్బెన మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు మల్రాజ్ రాంబాబు అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు ధోనిశ్రీశైలం ఆదేశాల అనుసారం ఆదివారం రోజు మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులు మల్రాజు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలోని ప్రధాని నరేంద్ర మోడీ గారు 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ

# రాజన్న ఆలయ గోశాలను సందర్శించిన వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చెల్మెడ లక్ష్మినరసింహారావు





వేములవాడ, జూన్,8, తెలంగాణ పత్రిక. వేములవాడ రాజన్న గోశాలలో కోడేలు మృత్యువాత పడుతున్న నేపథ్యంలో పరిశీలించి మీడియాతో మాట్లాడిన బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు. కోడెల మరణానికి ప్రధాన కారణం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖనే.మేము అధికారంలో ఉన్నప్పుడు గోశాలను ఎన్నడూ రాజకీయం చేయలేదు.చేసే తప్పంతా చేసి ఎదుటి వారిపై బురదజల్లెలా మంత్రి పరిస్థితి ఉంది.కలెక్టర్ కన్వీనర్ గా ఉండి ఒక్కో రైతుకు రెండు కోడెలు ఇవ్వాల్సిన నిబంధనలను తుంగలో తొక్కింది మంత్రి సురేఖ.తన సిఫారసు లెటర్ మీద గీసుకొండ రాంబాబుకు 60 కోడెలను ఇచ్చింది నిజం కాదా.60 కోడెల్లోని 49 కోడెలు మాయమైంది నిజం కాదా, అన్ని పత్రికల్లో, చానెల్లలో వచ్చింది నిజం కాదా.దీనికంతటికి కారణం, అసలైన ముద్దాయి మంత్రి సురేఖనే.మంత్రి చేసిన నిర్వాకం వల్ల డిసెంబర్ 1నుండి కోడెల పంపిణీ ఆపితే 500 ఉండాల్సిన స్థానంలో 1300కు చేరిన మాట వాస్తవం కదా.ఇక్కడ అసలైన రాజకీయం ఎవరు చేస్తున్నారో ఆలోచన చేయలే.స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అవగాహన లేకుండా కోడేలన్నీ లంపి స్కిన్ వచ్చి చనిపోతున్నాయని అంటున్నారు కానీ వెటర్నరీ డాక్టర్లు మాత్రం సరైన పోషక ఆహారం అందక చనిపోతున్నాయని అన్నారు.ఇలా సరైన పోషణ లేక కోడెలు చనిపోవడం చాలా బాధాకరం. రోజుకు 10 టన్నుల పశుగ్రాసం వస్తుందని అంటున్నారు కానీ రెండు టన్నులు కూడా గోశాలకు రావడం లేదు.మరి మిగిలిన గడ్డి ఎవరు మేస్తున్నారు, నెలకు 5లక్షల రూపాయలు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయి.బీహార్ లో గడ్డి స్కాం లో మంత్రి ఇరుక్కునట్లే ఇక్కడ కూడా ఎవరో ఒకరు ఇరుక్కుంటారు.కోడె మొక్కులతో ఏటా 22కోట్లు వస్తున్న అందులో కేవలం 18లక్షలు ఖర్చు పెడితే కోడెలు బాగుంటాయి..జూన్15 నుండి ఆలయాన్ని మూసి వేస్తామని ప్రకటించి భక్తులను ఆగం చేశారు.రాజన్న సన్నిధికి నిత్యం 20 వేలకు పైగా భక్తులు వస్తుండగా కనీసం వారికి కూడా సరియైన వసతి సౌకర్యాలు కల్పించడం లేదు.గంట తరబడి నిరీక్షించి క్యూ లైన్ లోనే భక్తులు పడిపోతున్న పట్టించుకోవడం లేదు.గత ప్రభుత్వం తయారుచేసిన నమూనా చిత్రాలు, ప్లాన్ ఇంకా నడుస్తుంది.పత్రికలలో ఇవే ప్రచురితమవుతున్నాయి.గత ప్రభుత్వం రూపొందించిన ఛాయాచిత్రాలు అభివృద్ధి పేరుతో పత్రికలో వస్తున్న కథనాలను కాంగ్రెస్ సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటుంది.ఇవే ఉంటాయా మరి మారుతాయా.కనీస మీ డిపిఆర్ అయినా ఎవరికైనా వివరించారా అని ప్రశ్నించారు.కోడెల మృతికి కారణం అధికారుల, ఈ.ఓ నా మరి ఇంకెవరు.దురదృష్టం ఏమిటంటే కోడెల మృతి పట్ల, గోశాల నిర్వహణ పట్ల మంత్రికి అవగాహన లేదు.ఇలాంటి పరిస్థితులు మళ్ళీ రావద్దు.వీరి చేతగాని తనం, అసమర్థ పాలన వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి.ఇప్పటికైన రాజన్న కోడెల సంరక్షణ సరిగా చేపట్టాలి.రద్దీకి తగినట్లు సౌకర్యాలు కల్పించాలి.తక్షణమే సంబంధిత వారిపై చర్యలు తీసుకొని గడ్డి స్కామ్ లో కూడా విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, బి ఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పద్మశాలి యువజన సంఘం ఎన్నిక



తెలంగాణ పత్రిక. తేదీ.08/6/25.కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం భవనంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి కుల పెద్దల సమక్షంలో నూతనంగా పద్మశాలి యువజన సంఘం ఎన్నికలు నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా ఇందులో భాగంగా ఈ ఎన్నికల్లో ఎవరి ప్రోత్సలం లేకుండా ప్రతి ఒక్కరి అంగీకారంతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పద్మశాలి యువజన సంఘం వాంకిడి మండల అధ్యక్షులుగా ఎంగలి రాకేష్ కుమార్ ఉపాధ్యక్షులుగా జంజరాల సంతోష్, చిప్పసాయి ప్రధాన కార్యదర్శిగా ఎంగలి సాయి విగ్నేష్ కార్యదర్శిగా వేముల రాకేష్ కోశాధికారి సామల అఖిల్ ప్రచార కార్యదర్శి బంక సాయి చరణ్ కార్యవర్గ సభ్యులు తేలివార్ రామకృష్ణ పోతన వారు రాకేష్ రామల చంద్రయ్య లు నియమితులయ్యారు ఈ కార్యక్రమంలో వాంకిడి పద్మశాలి సంఘం అధ్యక్షులు వడ్డేపల్లి సతీష్ గారు ఉపాధ్యక్షులు మచ్చ బండు గారు కార్యదర్శి నాగుల మొండయ్య గారు కోశాధికారి వడ్డేపల్లి వెంకటేశం గారు నాగుల రవి గారు మరియు కుల పెద్దలు కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# బడి మనది... బడిని కాపాడుకునే బాధ్యత కూడా మనదే

**- ప్రముఖ సామాజిక కార్యకర్త, చైతన్య స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు డాక్టర్ వేముల మార్కండేయులు పిలుపు**



సిరిసిల్ల టౌన్ జూన్ 8(తెలంగాణ పత్రిక)కుసుమరామయ్య బాలుర ఉన్నత పాఠశాల,సిరిసిల్ల ఉపాధ్యాయులు ఈరోజు ఇందిరానగర్ ,బివైనగర్లలో బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక కార్యకర్త, చైతన్య స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు డాక్టర్ వేముల మార్కండేయులు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని, ఉన్నత విద్యావంతులు, అనుభవజ్ఞులు టీచర్లుగా పనిచేస్తున్నారని అన్నారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి అనేక అవార్డులు అందుకున్నారని, గత రెండేళ్లుగా పాఠశాలలో చదువుకున్న పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారని, బాసర ట్రిబుల్ ఐటీ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో అడ్మిషన్లు పొందారని అన్నారు. అటల్ టింకరింగ్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ వంటి ఆధునిక సౌకర్యాలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని సిరిసిల్ల పట్టణంలోని తల్లిదండ్రులు వారి పిల్లలను ఈ పాఠశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాకాల శంకర్ గౌడ్, కుమ్మరి మల్లేశం, సమ్మయ్య, సామాజిక కార్యకర్తలు రామకృష్ణ, నవీన్ తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# కోడెల పంపిణీకి ఏర్పాట్లు చేయాలి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**- గోశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.**
**- తిప్పాపూర్ లోని గోశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.**



వేములవాడ, జూన్,8, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణంలో తిప్పాపూర్ గోశాల లోని కోడెల పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం తిప్పాపూర్ లోని గోశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, గోశాలలో ఉన్న ఆరోగ్యవంతమైన కోడెలు స్థానిక రైతులకు ఉచితంగా సోమవారం నాడు పంపిణీ చేస్తున్నామని, కోడెల పంపిణీకి ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కోడెల పంపిణి చేసే రైతులకు సంబంధించి సంపూర్ణ వివరాలు సేకరించాలని, రైతుల దగ్గరి నుంచి డిక్లరేషన్ తీసుకున్న తర్వాత మాత్రమే వాటిని పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు. గోశాలలో అనారోగ్యంగా ఉన్న కోడెల ఆరోగ్య స్థితిగతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో ఉన్న కోడెల కు పశువైద్య అధికారులు చికిత్స అందిస్తున్నట్లు కలెక్టర్ తెలుసుకున్నారు. గోశాల పరిసరాలను శుభ్రం చేసి, గడ్డిని తొలగించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ అన్వేష్,పశు వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యధా విధిగా ప్రజావాణి కార్యక్రమం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రనిధి జూన్ 08 (తెలంగాణ పత్రిక) వివిధ సమస్యల పై ప్రజలు అర్జీలు ఇచ్చేందుకు ఈ నెల 9వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం యధా విధిగా నిర్వహించడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి ,వివిధ సమస్యల పై ఫిర్యాదులు ఇచ్చేందుకు రావొచ్చని తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చంటి రాహుల్ కిరణ్



తెలంగాణ పత్రిక జూన్ 08 మునిపల్లి మండలం పెద్ద చల్మెడ మాజీ సర్పంచ్ ప్రభు కుమార్ మేన మామ కొడుకు వివాహము కార్యక్రమం కంకోల్ లక్ష్మి ఫంక్షన్ హాల్ లో నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చంటి రాహుల్ కిరణ్ తాజా మాజీ ఎంపీపీ గౌడిగామా శైలజ శివశంకర్ మండల్ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శశి కుమార్ మండల యువత అధ్యక్షులు ఆనంద్ రావు రాయికోడ్ మండల యువ నాయకులు మలు పటేల్ మరియు నాయకులు బంధువులు తదితరులు పాల్గొన్నారు

# విద్యతోనే విలువలు పెరుగుతాయి...



రాయికోడ్ జూన్08తెలంగాణ 4ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరికి విద్యతోనే విలువలు పెరుగుతాయని వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు. మరెల్లి సంగమేశ్వర్ అలాగే గోల్డ్ మెన్. కొండ విజయకుమార్ అన్నారు. ఆదివారం నాడు హైదరాబాద్ బిర్లా మందిరం ఆడిటోరియం ఆవరణలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో 10వ తరగతి ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించిన విద్యార్థులు చెర్లరాయిపల్లి గ్రామం. మాడుపతి శృతి మరియు న్యాలకంటి భాగ్యశ్రీ ఇద్దరికి సన్మాన సత్కరం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రస్తుత తరుణంలో విద్యతోనే విలువలు పెరుగుతాయని చదువుల పట్ల ప్రతేక ధ్రుష్టి సాదించి ఉన్నత స్థాయి మార్కులు సాదించెందుకు కృషి చేయాలన్నారు. ఇలాంటి కార్యక్రమలు ఏర్పాటు చేసిన రాష్ట్ర అధ్యక్షులు మరెల్లి సంగమేశ్వర్ గారికి విద్యార్థుల తల్లితండ్రులు ధన్యవాదములు తెలియజేసారు. ఇట్టి కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా. అధ్యక్షులు. పృథ్వి రాజ్. ప్రధానకార్యదర్శి. పట్లోళ్ళ మల్లికార్జున్. రాయికోడ్ మండలం అధ్యక్షులు. కర్చల్ దాదువై పవన్ కుమార్. మాడుపతి నర్సిములు స్వామి. న్యాలకంటి గణపతి. పట్లోళ్ళ బీమ్ శంకర్. తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో కలకలం రేపిన మర్డర్..



మల్యాల మండలం (తెలంగాణ పత్రిక) జూన్ 8మల్యాల మండలం కొండగట్టుకు చెందిన ఉప్పు రమణారెడ్డిని హత్య చేసి కొండగట్టు గుట్ట పైకి వెళ్లే మెట్ల దారి పక్కన కందకం లో పూడ్చిపెట్టిన ఘటన కలకలం రేపింది. పోలీస్ స్టేషన్ కు అందిన ఫిర్యాదుతో ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీసి అక్కడే పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

# క్రమశిక్షణతో కష్టపడే తత్వంతో ముందుకు సాగితే సాధించలేనిది ఏది లేదని...





**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**
**- సమీక్ష ఎంటర్ప్రైజెస్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే**

ఆమనగల్లు జూన్ 8 (తెలంగాణ పత్రిక):యువత అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆర్థిక అభివృద్ధి సాధించి, సమాజ శ్రేయసుకు పునరంకితం కావాలని ఆయన సూచించారు. హైదరాబాద్ చైతన్యపురి లో నూతనంగా ఏర్పాటు చేసిన సమీక్ష ఎంటర్ప్రైజెస్(అల్కొసైన్ ప్రైవేట్ లిమిటెడ్) ను ఆదివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన స్కిల్ యూనివర్సిటీతో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని అన్నారు. యువత స్కిల్స్ పెంచుకున్నప్పుడే పోటీ ప్రపంచంలో రాణించగలరని అభిప్రాయపడ్డారు. యువతలో నైపుణ్యాలు పెంచి, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. క్రమశిక్షణతో కష్టపడే తత్వంతో ముందుకు సాగితే సాధించలేనిది ఏది లేదని అన్నారు. సమాజంలో మనకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకునే విధంగా తమను తాము తీర్చిదిద్దుకునేలా ఉండాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, ఆమనగల్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఇటిక్యాల రమణారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ తాళ్ల రవీందర్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు ఎంగలి ప్రసాద్, సమీక్ష ఎంటర్ప్రైజెస్ నిర్వాహకులు చిలువేరు అశోక్, ఈడెం కుమార్, రావిరాల అనిల్, పున్న శివకృష్ణ, మన తెలంగాణ దినపత్రిక రిపోర్టర్ ఏలే నిరంజన్, స్థానిక నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మృగశిర కార్తె- చేపల మార్కెట్లలో రద్దీ...



తల్లాడ. (తెలంగాణ పత్రిక) జూన్ -8మృగశిర కార్తె అయినందున అన్నదాతలు కళ్ళల్లో ఆనందం నైరుతి రుతుపవనాలు రావడం మొదలైనందున ఆనందంతో పల్లెల్లోని రైతులు చేపలు తినడం విశేషం. అన్నదాతకు వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు వృద్ధి చెందాలని భావించి మృగశిర కార్తె జరుపుకుంటారు .రోగనిరోధక శక్తి పెంచి సీజనల్ వ్యాధులు రాకుండా ఉంచడంలో చాపలు ప్రత్యేకమైన ఆహారం అని ప్రజలు భావిస్తారు. గంగపుత్రు లైన జాలర్లు ఈ కార్తి నుంచి చాపల వేట కొనసాగించడం మొదలు పెడతారు వారికి ఇష్టమైన దేవతకు పూజలు చేసుకుని చెరువులో దిగి చేపలు పట్టడం కోసం ఒకరోజు ఎంచుకుంటారు దానినే మృగశిర కార్తెగాభావిస్తారు.

# నరేంద్రమోడీ కాయకత్వంలో సేవ సూపరిపాలన పేదల సంక్షేమంలో 11 ఏళ్ళు పూర్తి





**- బీజేపీ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు జెండా ఆవిష్కరణ**
**- ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా కౌన్సిలర్ నెంబర్ నాగబాబు**

చర్ల జూన్ 08(తెలంగాణ పత్రిక)చర్ల మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పరిపాలన విజయాలపై సందర్భంగా పార్టీ జెండావిష్కరణ, కార్యశాల నూతన మండల కమిటీ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడానికి సంబంధించిన బీజేపీ మండల కార్యశాల బీజేపీ మండల శాఖ చర్ల అధ్యక్షులు నూప రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్త మండల కమిటీ సభ్యులకు పరిచయం, బూత్ స్థాయిలో పార్టీ బలోపేతంపై చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా కౌన్సిలర్ నెంబర్ నాగబాబు పాల్గొని మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ విజయంతో దేశ సామర్థ్యం మరోసారి నిరూపితమైందని, ప్రధాని మోదీ నాయకత్వం దేశ ప్రతిష్ఠను అంతర్జాతీయంగా పెంచిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీ లు, 420 హామీల అన్ని మోసం అని విమర్శించారుకాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు అని పేరు చెప్పి ఇందిరమ్మ కమిటీలతో కాంగ్రెస్ కార్యకర్తలకు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం దౌర్భాగ్యం అని అన్నారు. నిరుపేదలైన అర్హులకే ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసారు. బీజేపీ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలకు 11 సంవత్సరాల మోడి సారధ్యంలో కేంద్ర ప్రభుత్వ విజయాలు తెలిపి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఈ నెలలో ఇచ్చిన కార్యక్రమాలు పర్యావరణ దినోత్సవం, యోగా డే, శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, ఎమర్జెన్సీ డే విధించి 50 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా చేర్చించటం మొదలగు కార్యక్రమాలు కార్యకర్తలు విజయవంతంగా అన్ని గ్రామాలలో అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గునూరి రమణ, జిల్లా కౌన్సిలర్ నెంబర్ బాబా పాహిం, ప్రధాన కార్యదర్శి పొడియం నరసింహ, ఉపాధ్యక్షులు గంజి వెంకటరావు, ముత్తారపు శ్రీనివాస చారి, బత్తుల వెంకటేశ్వర్లు, కార్యదర్శి కుప్పా మాధవరావు సరియం ధర్మరాజు, చింతూరి విశ్వనాధం, ప్రశాంత్, పూణెం సుబ్బారావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా బడిబాటలు...

**- ప్రభుత్వ పాఠశాలల వైపు గ్రామాలలో అడుగులు**



వెల్గటూర్ జూన్ 08(తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జయశంకర్ బడిబాట కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలలో విజయవంతంగా నిర్వహించబడుతుంది. ఈనెల 5వ తారీఖు నుంచి ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమంలో చాలా గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని తీర్మానం కూడా చేయడం జరిగింది. 6 నుండి 10 తేదీల వరకు నిరంతరంగా నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమం లో వెల్గటూర్ మండలంలోని అనేక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల యొక్క నమోదు కార్యక్రమం పెరిగింది. మండలంలోని పాషిగామ ప్రాథమిక పాఠశాలలో గత సంవత్సరం బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు సంపత్ ,మహేష్ ల యొక్క పనితీరును, సేవలను గుర్తించిన గ్రామస్తులు ఈ సంవత్సరం ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను పూర్తిగా బంద్ చేసి, గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు పంపించడం జరుగుతుంది. మూడవరోజు బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల విద్యాధికారి ప్రభాకర్ గారు పాషిగామా గ్రామాన్ని సందర్శించి మండలంలో ఇతర గ్రామాలకు స్ఫూర్తిగా నిలిచినఉపాధ్యాయులను, గ్రామస్తులను అభినందించడం జరిగింది. అదేవిధంగా మండలంలో మూసివేసిన కుమ్మరిపల్లి, వెంకటాపూర్ గ్రామాల లో పర్యటించి గ్రామస్తుల సహకారంతో వాటిని కూడా పున: ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు సంపత్,మహేష్, శ్రీనివాస్, గ్రామస్తులు బార్పటి జనార్ధన్, గోపతి నరేష్, పోడేటి సతీష్, ప్రశాంత్,రాజు, మహిళా సమాఖ్య ప్రతినిధులు ప్రమీల,వనిత, అనుషా,లావణ్య,లత,రజిత,దివ్య అంగన్వాడి టీచర్ రాజేశ్వరి ఆశా కార్యకర్త జ్యోతి, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెలు అందజేత

**- తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త.**



శివంపేట/ తెలంగాణపత్రిక 08శివంపేట మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన పాంబండ మంజుల ముత్యాలు కూతురు పవిత్ర, వివాహనికి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి పుస్తె మెట్టెలు ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్ల రఘుగౌడ్ రామకృష్ణ గౌడ్ పాంబండ శ్రీనివాస్ సత్తయ్య ప్రవీణ్ నర్సింలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా



శివంపేట /తెలంగాణ పత్రిశివంపేటమండలం పిల్లుట్లగ్రామం లో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సాహంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించిన తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఈ కార్యక్రమంలో చింత స్వామి పిల్లుట్ల ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్ పిల్లుట్ల తెరాస అధ్యక్షులు బుర్ర ఆంజనేయులు గౌడ్ బుర్ర పెద్ద పోచ గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ బుర్ర తిరుపతి గౌడ్ బుర్ర శ్రీనివాస్ మంగలి శ్రీనివాస్ బాసంపల్లి శ్రీధర్ గౌడ్ రాఘవేందర్ గౌడ్ కర్రె అంజాగౌడ్ డప్పు నర్సింలు దాసరి లింగం గుర్రాల మల్లేష్ గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ప్రెస్ మీట్..

**- మాట్లాడిన మండల కాంగ్రెస్ నాయకులు.**



తల్లాడ,( తెలంగాణ పత్రిక) జూన్ -8కల్లూరు ఎస్సై మీద జరిగిన దానికి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కి సంబంధం లేదని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. బి.ఆర్.ఎస్ నేతలు మట్ట రాగమయి దయానంద్ పై విమర్శలు తీసుకురావడం సరికాదని మాట్లాడారు తప్పు చేస్తే తప్పుకి శిక్ష అనుభవించాల్సిందే అని ఎమ్మెల్యే రాగమయి హెచ్చరించారు వ్యక్తిగత కక్షతో బి ఆర్ ఎస్ అనుచరులు కావాలని రాజకీయం చేయడం సరికాదని మండల నాయకులు తెలిపారు ఎస్సై హరితపై జరిగిన దాడిని తల్లాడ కాంగ్రెస్ పార్టీ తరపున మేము ఖండిస్తున్నాం అని తెలిపారు

# ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు

**- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**

కామారెడ్డి, జూన్ 8,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు తో భరోసా కామారెడ్డి నియోజకవర్గం దోమకొండ మండల కేంద్రంలోఇందిరమ్మ మోడల్ ఇంటిని పరిశీలించి అనంతరం హరిజన వాడ లోని ఇల్లు లేని లబ్ధిదారు లకు ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కేటాయించడం జరిగింది.ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఇంద్రమ్మ ఇల్లు పనులను ముగ్గువేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల్లో ఉన్న ఇల్లు లేని నిరుపేదలకు ఇచ్చిన మాట ప్రకారం ఇల్లు కట్టించి హామీలను అమలు చేస్తున్నాం.కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ దళితుల ఇంటి పార్టీ కాంగ్రెస్ హామీ ఇస్తే తప్పకుండా నెరవేరుస్తుంది.



# చందుర్తి మండల నూతన ఎస్ఐ ని కలిసిన ఉమ్మడి ప్రెస్ క్లబ్ సభ్యులు

చందుర్తి మండలం, తెలంగాణ పత్రిక, జూన్ 8. చందుర్తి మండలం ఎస్ఐ గా నూతనంగా బాధ్యతలను స్వీకరించిన జిల్లెల రమేష్ ను చందుర్తి ఉమ్మడి ప్రెస్ క్లబ్ సభ్యులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరవేయడంలో మీడియా పాత్ర కీలకమని అన్నారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి రోజు నిఘా ఉంటుందని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.



# వెంకటేశ్వర బాయ్స్ హాస్టల్లో ను ప్రారంభించిన ఎమ్మెల్యే

గద్వాల్/లింగం బాయి (తెలంగాణ పత్రిక) జూన్ 08గద్వాల జిల్లా కేంద్రంలోని లింగం బాయ్ కాలనీ నందు మాజీ కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు స్వగృహం నందు శ్రీ వెంకటేశ్వర బాయ్స్ హాస్టల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.శ్రీ వెంకటేశ్వర బాయ్స్ హాస్టల్ ను ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది.హాస్టల్ లో రూమ్స్ ను సౌకర్యాలను పరిశీలించిన ఎమ్మెల్యే హాస్టల్ ఓనర్ నరహరి శ్రీనివాసులు ఎమ్మెల్యేకి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు,మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, జిల్లా సీనియర్ నేత జి.వేణుగోపాల, శేషం పల్లి నర్సింహులు, మాజీ కౌన్సిలర్స్ నాగిరెడ్డి, రిజ్వాన్, ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్, నాయకులు ఆలూరు రామయ్య శెట్టి,గోవిందు ధర్మ నాయుడు రామాంజనేయులు, గాంధీ వీరేష్, పరశురాముడు, ఎం కె ప్రవీణ్, మోహన్ యాదవ్,మౌలాలి ప్రదీప్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మా ప్రాణాలని కాపాడండి విద్యుత్ అధికారులారా

మామడ మండల్ రిపోర్టర్ జూన్ 8( తెలంగాణ పత్రిక) నిర్మల్ జిల్లా మామడ మండలంలోని కోరిటికల్ గ్రామంలో ఎస్సీ కాలనీతో పాటుగా నాగలక్ష్మి కాలనీలో ఉన్న ఇనుప విద్యుత్ కాంబలు ఆ కాలనీలోని రోడ్లపై ఉండడంతో ఆ కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు వచ్చేది వర్షాకాలం కాబట్టి పిల్లలు పెద్దలు వారు నడిచే తోవల్లో ఈ ఇనుప కంబలకు కరెంటు వచ్చే అవకాశం ఉందని వారు విద్యుత్ అధికారులను మొరపెట్టుకుంటున్నారు ఇదివరకే ఇదే గ్రామంలో కరెంట్ వైర్ కు తగిలి ఒక గేదె మృతి చెందింది ఈ విషయం అధికారులకు పేపర్ ప్రకటనలో కూడా ఇవ్వడం జరిగింది ఈ ఘటనను చూసి విద్యుత్ అధికారులు తొందరగా పరిష్కారం చేయాలని కాలనీవాసులు కోరడం జరిగింది



# బలహీన వర్గాల అభివృద్ధి -కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 8:మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కల్వపల్లి గ్రామానికి చెందిన మేడబోయిన గంగాభవాని కూతురు, కాల్వపల్లి తండా గ్రామానికి చెందిన ధీరవత్ హరికోటి , పార్వతి కూతుర్లకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యపడుతుందని మొదటి నుండి కూడా బలహీన వర్గాలకు పెద్దపీట వేసిన కాంగ్రెస్ పార్టీ , ప్రకటించిన మంత్రి వర్గ విస్తరణలో ఎస్సీలకు రెండు, బీసీకి ఒకటి కేటాయించి మరొకసారి సామాజిక న్యాయం పాటించడంలో చరిత్ర సృష్టించినదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఇస్తుందని కాంగ్రెస్ పార్టీతోనే అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వపల్లి మాజీ సర్పంచ్ మండల కాంగ్రెస్ నాయకులు జంగిలి లింగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ తండా గ్రామ శాఖ అధ్యక్షులు శిరీశాల సాలయ్య, ధీరావత్ లింగా నాయక్, ఇస్లావత్ కృష్ణ , నూకపంగా మోహన్ కుమార్, మేడబోయిన సతీష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ మండల మహాసభను జయప్రదం చేయండి

**- మండల కార్యదర్శి విట్టల్ గౌడ్ పిలుపు.**

కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 8కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్ ని ఉద్దేశిస్తూ సిపిఐ మండల కార్యదర్శి ఏ. విట్టల్ గౌడ్ మాట్లాడుతూ..... గత కొన్ని రోజుల నుంచి గ్రామాలలో గ్రామ శాఖ సమావేశాలు నిర్వహించడం జరిగిందని గ్రామాలలో ప్రజా సమస్యలపై తీర్మానాలు చేయడం జరిగిందని, సిపిఐ పార్టీ పేద ప్రజల కోసం నిరంతరం పోరాడే పార్టీ అని అన్నారు. ఈనెల 10వ తేదీన కోటగిరి మండల కేంద్రంలో శ్రీ నలంద స్కూల్లో మండల మాసభను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామాలలో ఉన్న శాఖ కార్యదర్శులు శాఖ సభ్యులు హాజరవుతారని పత్రికేయులతో తెలిపారు. కోటగిరి గ్రామంలో ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐ పార్టీకే ఉందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించడానికి మాసభలలో తీర్మానాలు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నల్లగంగాధర్ చెరుకు తోట సాయిలు కే.గోపి ఎండి అన్వర్ తదితరులు పాల్గొన్నారు



# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

**- ఎస్ఐ ప్రవీణ్ కుమార్**

మునగాల - ప్రతినిధి, జూన్ 8, (తెలంగాణ పత్రిక)మత్తు పదార్థాలకు,గంజాయికి యువత దూరంగా ఉండాలని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ మండల యువతకు ఆదివారం ఒక పత్రిక ప్రకటనలో సూచించారు. మత్తు పదార్థాల వినియోగం కారణంగా యువత జీవితాలు దుర్వినియోగమవుతున్నాయని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసలుగా మారి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. మత్తుతో జీవితాలు చిత్తు చేసుకోవద్దని, మాదక ద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత అన్నారు. యువత డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు అలవాటు పడడం వల్ల దైనందిన విషయాలపై దృష్టి పెట్టకుండా క్రమేపీ ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారి,నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం ప్రతీ ఒక్కరు గమనించాలన్నారు. ఈ డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలంటే యువత,ప్రజలు, పోలీసులు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పోరాడుతేనే విజయం సాధించగలుగుతామని, డ్రగ్స్ మహమ్మారి ఎందరో జీవితాలను నాశనం చేస్తుందని దేశానికే వెన్నెముక అయిన యువతను కబలిస్తున్న ఈ డ్రగ్స్ ను నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్సై కోరారు.



# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

**- వకలాభరణం శ్రీనివాస్.**

వేములవాడ రూరల్, జూన్,8, తెలంగాణ పత్రిక.తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద ప్రజలకు కూడ, గూడు ఇబ్బంది లేకుండా చేయడమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్ అన్నారు. ఈరోజు వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు వేగంగా నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో ఐదు లక్షల రూపాయిలు ఆర్థిక సాయం అందుతుందని అన్నారు. ప్రభుత్వం అందించే సహాయం గురించి అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వ నిధులు విడుదల చేస్తుందని ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని అన్నారు. ఇల్లు మంజూరు చేయించిన వేములవాడ ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి నూకలమర్రి ఇందిరమ్మ లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరియు గ్రామ శాఖ అధ్యక్షులు పాలకుర్తి పరశు రాములు, యూత్ కాంగ్రెస్ రూరల్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్ కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పొత్తూరి నరసయ్య, రాజ్ నాయక్, పొట్ల మధు కాంగ్రెస్ నాయకులు రోమాల ప్రశాంత్ ,బొద్దు సుధీర్, సామల రజిని, జీవన్ నాయక్ మేడుదల శీను ఇందిరమ్మ లబ్ధిదారులు బొద్దు లక్ష్మి, మెరుగు లత, మల్యాల లక్ష్మి పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా బొడ్రాయి గ్రామ దేవతల ప్రతిష్టాపన





మంగపేట,జూన్,08(తెలంగాణ పత్రిక) మండలంలోని కొత్తపేట (చేరుపెల్లి) గ్రామంలో ఈ నెల 5 నుండి 8 వరకు బొడ్రాయి గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని బ్రహ్మశ్రీ గాదె నరేష్ ఆచార్యులు వారి రుత్విక బృందంచె శ్రీ నాభిశల బొడ్రాయి భూలక్ష్మి మాలక్ష్మి సహిత ముత్యాలమ్మ మైసమ్మ గంగానమ్మ నాగులమ్మ ఎర్రమ్మ శ్రీ అభయాంజనేయ స్వామి గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు బొడ్రాయి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు గురువారం రోజున ప్రారంభమైన గ్రామ దేవతల విగ్రహాలా ప్రతిష్ఠాని ఆదివారం రోజున గ్రామస్తులు అంగరంగ వైభవంగా విగ్రహాల ప్రాణ ప్రతిష్టతో పాటు మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఒకరికి ఒకరు ఆప్యాయత ను పాలకరించుకున్నారు. పల్లెటూరులో అత్యంత ప్రామాణికంగా కొలిచే బొడ్రాయి గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన కు ప్రతి ఇంటి ఆడబిడ్డని ఆహ్వానించి కుటుంబ సమేతంగా ఇలా కొల్లుగా వేడి బిందెలతో కుంకుమ,గంధం నీటిని తీసుకెళ్లి విగ్రహాల మీద అభిషేకాలు చేసి కోరిన కోరికలు మొక్కులు తీర్చాలని మనసారా మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం సాంస్కృతిక సంప్రదాయం ప్రకారం ఇంటి ఆడబిడ్డలకు చీరె,సారె సమర్పించుకున్నారు. ఆదివారం రాత్రి 11 నుంచి ఉదయం 5గంటల వరకు ఊరి కట్టుతో బలి కార్యక్రమాన్ని డప్పు చప్పులతో నిర్వహించారు సోమవారం రోజున ఆడబిడ్డలు అమ్మ వారి బోనాలు సమర్పణతో బొడ్రాయి ఉత్సవాలు ముగుస్తాయి

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 08 (తెలంగాణ పత్రిక) మోటకొండూర్ మండల కేంద్రంలోని విశ్వశాంతి హై స్కూల్ కు చెందిన 2004- 2005 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పుడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి అప్పటి తీపి జ్ఞాపకాలు ఎవరు వేసుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విజయలక్ష్మి ప్రిన్సిపాల్ వినోద్ రెడ్డి టీచర్లు ప్రభాకర్ రెడ్డి చిన్నయ్య,బాలయ్య విద్యార్థులు కుమార్,బాలరాజు,రాజన్న,శ్రీధర్ రెడ్డి,ఉపేందర్, కిరణ్, కరుణాకర్, సుదీప్తి,రేణుక,ప్రవీణ్,క్రాంతి కుమార్, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# నూతన మంత్రులకు శుభాకాంక్షలు

**- కరీంనగర్ కో ఆపరేట్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి**

కరీంనగర్ తెలంగాణ పత్రిక జూన్ 8:తెలంగాణ రాష్ట్ర మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన వివేక్ వెంకటస్వామి కి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి వాకిటి శ్రీహరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్యాబినెట్లో అన్ని వర్గాలకు సముచిత న్యాయం కల్పించడం జరిగిందని అన్నారు. ప్రకటించిన మంత్రి వర్గ కూర్పు విషయంలో కాంగ్రెస్ అధిష్టానం సముచిత నిర్ణయం తీసుకున్నదని నా అభిప్రాయం ముఖ్యంగా ఉత్తర తెలంగాణకు సంబంధించి నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ధర్మపురి నుండి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ని,పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుండి వివేక్ వెంకటస్వామి ని, తీసుకోవడం వల్ల ఇటు ఆదిలాబాద్, నిజామాబాద్ నియోజకవర్గాలకు సముచిత స్థానం లభించిందని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ నుండి పొన్నం ప్రభాకర్ కి ఇది వరకే మంత్రి వర్గంలో చోటు లభించిందిఈ మంత్రివర్గ కూర్పు చేసినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ అధిష్టానానికి కరీంనగర్ జిల్లా పక్షాన కరీంనగర్ అర్బన్ బ్యాంక్ పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాడిశెట్టి భూమయ్య,, బ్యాంకు డైరెక్టర్లు,నాగుల సతీష్, మార్వాడాజు, బొమ్మ రాతిసాయికృష్ణ, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు



## నన్ను అరెస్ట్ చేసినంత మాత్రాన ఉద్యమం ఆపే ప్రసక్తే లేదు.... దశరథ్ నాయక్




ఆమనగల్లు జూన్ 8 తెలంగాణ పత్రికరేవంత్ సర్కార్ అధికారంలోకి రాకముందు అనేక మాయ మాటలు చెప్పి గిరిజనులను మోసం చేసిందని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. కాంగ్రెస్ సర్కార్ గిరిజనులకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు న్యాయపోరాటం . ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న గిరిజన సమావేశానికి హాజరుకావడానికి వెళుతున్న దశరథ్ నాయక్ ను రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. తనను అరెస్టు చేసినంత మాత్రాన ఉద్యమం ఆపే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

## రేషన్ కార్డులు కలిగిన వారు ఎలాంటి ఆందోళన చెందవద్దు:జిల్లా కలెక్టర్ హనుమంత రావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 08 (తెలంగాణ పత్రిక) ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా వచ్చే మూడు మాసాలకు సంబంధించిన రేషన్ కోటాను ఈ నెల 30 వ తేది వరకు ఒకేసారి పంపిణీ చేయడం జరుగుతుందని,ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జూన్,జూలై,ఆగస్టు నెలలకు సంబంధించిన బియ్యం కోటాను రేషన్ దుకాణాల ద్వారా రేషన్ కార్డులు కలిగిన వారు ఒకేసారి పొందవచ్చని అన్నారు.రేషన్ కార్డులు కలిగిన వారు ఎలాంటి ఆందోళన చెందవద్దని తెలిపారు.ఎలాంటి అపోహ లకు గురి కావద్దని ఈనెల 30 వరకు చౌక ధరల దుకాణ డీలర్లు మూడు మసాల కోటాను రేషన్ కార్డు కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.

## మండల యాదవ కార్యవర్గం ఎన్నిక అధ్యక్షులుగా దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 8 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల యాదవ కుల బాంధవుల సన్నాహక సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యాదవ రాష్ట్ర అధ్యక్షులు కుక్కు దేవేందర్ యాదవ్ హాజరయ్యారు అనంతరం ఆయన సమక్షంలో నూతన కార్యవర్గమును ఎన్నుకున్నారు అధ్యక్షులుగా దోమకొండ కృష్ణ కాంతి యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొంగు మల్లేశం, కోశాధికారిగా గొడుగు దేవయ్య, ఉపాధ్యక్షులుగా ఎక్కలదేవి చంద్రం, చెరుకూరి అనిల్, అగతి పోశయ్య, చేకూటి మహేష్, సంయుక్త కార్యదర్శులు మండే శ్రీనివాస్, సలహాదారులు కావేటి బాలమల్లు, గణపురం బిక్షపతి, కార్యవర్గ సభ్యులు పెంబర్తి వెంకటి, నాయిని రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం పాటుపడతామని అందరి సలహా సూచనల మేరకు సంఘ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు వారి ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు

## ప్రజా వాణి రద్దు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 8జగిత్యాల కలెక్టరేట్లో సోమవారం నాడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు.భూ భారతి అవగాహన సదస్సులు జగిత్యాల జిల్లాలోని అన్ని మండలములో నిర్వహిస్తున్నందున అధికారులు భూ భారతి అవగాహన సదస్సులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.



# తమ పార్టీలో ఉనికి కోసమే ధర్నాలు

## - పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక..- మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్.

చిగురుమామిడి,జూన్8జూన్ (తెలంగాణ పత్రిక):తమ పార్టీలో ఉనికిని కాపాడుకునేందుకే ప్రతిపక్ష పార్టీలు పాట్లు పడుతున్నాయని,ధర్నాలకు దిగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. చిగురుమామిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పత్రికా సమావేశంలో మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకుర్ రవీందర్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన కొనసాగుతుందని,ప్రజలు ప్రజా సంక్షేమ పథకాల పట్ల సంతృప్తిగా ఉ న్నారన్నారు. రాష్ట్రంలో గత పది సంవత్సరాలలో లేని ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు.పదేళ్ల పాలనలో బడుగు బలహీన వర్గాల వారికి ఒక్క పక్కా ఇల్లు కట్టించిన పాపాన పోలేదని, దత్తత గ్రామము చిన్న ముల్కనూర్ లో 247 ఇండ్లు, హుస్నాబాద్ లో 200 ఇండ్లు కలిపి నియోజక వర్గములో 450 మాత్రమే ఇచ్చారన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయించారని,ప్రతి ఇంటికి 5లక్షల రూపాయలు ఇస్తారన్నారు.మండలంలో నిరుపేదలై అర్హులైన 305 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలిచ్చారు. మంజూరులో ఎలాంటి అవకతవకలు జరిగలేదని, గ్రామాలలో గ్రామసభలను నిర్వహించి మండలంలో నాలువేల పైచిలుకు అర్హుల జాబితాను ఎంపిక చేశారన్నారు.గత ప్రభుత్వం బీసీ కార్పొరేషన్,ఎస్సీ కార్పొరేషన్ లను కనుమరుగు చేసిందన్నారు.బీసీ బంధు, దళిత బంధు పేరుతో బడుగు బలహీన వర్గాలను మోసం చేసిందన్నారు.కొద్దిపాటి బీసీ బంధు యూనిట్లలో, సీఎంఆర్ఎఫ్,దళిత బంధు పేరుతో పైసలు దండుకున్నారన్నారు.బిఆర్ ఎస్ నాయకులు అవినీతీ గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుందన్నారు.మంత్రి



పొన్నం ప్రభాకర్ నిరంతరం నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని,ఇప్పటికే 1200 కోట్లు కేటాయించారన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అవినీతికి, అవకతవకలకు తావులేకుండా ఎంపిక చేయాలని అధికారులకు సూచించారన్నారు .గతములో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కమిషన్లు వసూలు చేశారని, ఆధారాలతో నిరూపిస్తామని, కాంగ్రెస్ నాయకులు అవినీతికి పాల్పడినట్లైతే నిరూపించాలని దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు చేస్తున్నామన్నారు. ఈ పత్రికా సమావేశంలో డిసిసి అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, యువజన అధ్యక్షులు బోయిని వేణుగోపాల్,మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి షాబుద్దీన్, మండల నాయకులు పూల లచ్చిరెడ్డి,పూదరి వేణుగోపాల్, అందె సురేష్,గట్టు ప్రశాంత్, బొమ్మగాని వెంకటేశం,మార్క రాజు,కవ్వంపెల్లి సంజీవ్, జిల్లెల రమేష్, దేవేందర్ రెడ్డి, చెందబోయిన రాజు, అనువోజు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భారీగా పెరుగుతున్న ఇళ్ల అద్దెలు



హైదరాబాద్: హైదరాబాద్‌లో ఇటీవలి కాలంలో ఇళ్ల ధరలు అద్దెలను మించి పెరిగాయని నివేదికలు చెబుతున్నాయి. 2025 మార్చి నాటికి, నగరంలోని స్థిరాస్తి మార్కెట్ గణనీయమైన వృద్ధిని సాధిస్తోంది.హైదరాబాద్.. తెలంగాణ రాజధాని. విశ్వనగరంగా గుర్తింపు పొందింది. పదేళ్లలో గణనీయమైన అభివృద్ధి సాధించడంతో ఇక్కడికి కంపెనీలు క్యూ కడుతున్నాయి. దీంతో తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఉద్యోగులు హైదరాబాద్‌లో స్థిరపుతున్నారు. కొందరు అద్దెకు ఉంటుండగా, కొందరు ఇళుల కొనుగోలు చేస్తున్నారు.హైదరాబాద్‌లో ఇటీవలి కాలంలో ఇళ్ల ధరలు అద్దెలను మించి పెరిగాయని నివేదికలు చెబుతున్నాయి. 2025 మార్చి నాటికి, నగరంలోని స్థిరాస్తి మార్కెట్ గణనీయమైన వృద్ధిని సాధిస్తోంది, ముఖ్యంగా ఐటీ కారిడార్‌లు మరియు ఉన్నత స్థాయి రెసిడెన్షియల్ ప్రాంతాలైన గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్, హైటెక్ సిటీ వంటి ప్రాంతాల్లో ఈ ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది.

సాధారణంగా, హైదరాబాద్‌లో గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్ల ధరలు స్థిరంగా పెరుగుతున్నాయి. 2024లో ఒక స్క్వేర్ ఫీట్ ధర సగటున రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు ఉండగా, 2025 నాటికి ఇది కొన్ని ప్రాంతాల్లో రూ.11 వేల నుంచి రూ.12,500 దాటింది. దీనికి ప్రధాన కారణాలు ఐటీ రంగ విస్తరణ, మెరుగైన మౌలిక సదుపాయాలు, నగరంలోకి వలస వచ్చే జనాభా పెరుగుదల.అద్దెల విషయానికొస్తే, హైదరాబాద్‌లో అద్దె ధరలు కూడా పెరిగినప్పటికీ, ఇళ్ల ధరలతో పోలిస్తే అవి నిష్పత్తిలో తక్కువ వేగంతో పెరుగుతున్నాయి. గచ్చిబౌలిలో 2 ఃఊఐ అపార్ట్‌మెంట్ అద్దె సగటున రూ.25 వేల నుంచి రూ.35 వేల వరకు ఉంటే, అదే ప్రాంతంలో ఇంటి కొనుగోలు ధర రూ.80 లక్షల నుంచి రూ.1.2 కోట్ల వరకు ఉంటోంది. దీని ఫలితంగా, రెంటల్(అద్దె ద్వారా వచ్చే ఆదాయం శాతం) సగటున 4?5% వద్ద ఉంటోంది, ఇది ఇళ్ల ధరల పెరుగుదలతో సమానంగా లేదు.ఈ పరిస్థితి కొనుగోలుదారులకు ఒక సవాలుగా మారుతోంది, ఎందుకంటే అద్దెకు ఇళ్లు తీసుకోవడం కంటే కొనడం ఖరీదైన ఎంపికగా మారింది. అయితే, ఈ ధరల పెరుగుదల నగర ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని, రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులకు ఇది ఇప్పటికీ ఆకర్షణీయమైన ప్రాంతంగా ఉందని సూచిస్తోంది.

## పెబ్బేరు హైవే జగన్ ట్రావెల్ బస్సు అదుపు తప్పి లారీని ఢీకొట్టింది --జగన్ ట్రావెల్ బస్సు హెల్పర్ నాగేంద్రప్రసాద్ అక్కడికక్కడే మృతి

వనపర్తి జిల్లా జూన్ 08 తెలంగాణ పత్రిక: పెబ్బేరు హైవే పైన తెల్లవారుజామున సమయం అందాజా మూడున్నర గంటల సమయంలో తోమాలపల్లి విలేజి సమీపంలో పాలిటెక్నిక్ కాలేజ్ ఎదురుగా హైదరాబాద్ వైపు పోయే రోడ్డు మీద చిత్తూరు నుండి హైదరాబాదు వెళుతున్నటువంటి జగన్ ట్రావెల్ కి సంబంధించిన ప్రైవేటు బస్సు %చీా01దీ%9555 గల డ్రైవర్ నరేష్, నివాసం తగ్గాయిపల్లి గ్రామం కడప జిల్లా అను వ్యక్తి బస్సు వేగంగా అజాగ్రత్తగా నడిపి తన ముందు వెళ్తున్నటువంటి ఒక కర్ణాటక బస్సు %ఖూా57ఖీ%1615 తగిలించి దాన్ని తప్పించబోయి దాని పక్కన వెళ్తున్నటువంటి మరొక లారీ %వీఎ30దీఱ%1334ని ఢీకొట్టడం వల్ల జగన్ ట్రావెల్స్ బస్సులో డ్రైవర్ పక్కన కూర్చున్నటువంటి హెల్పర్ నాగేంద్రప్రసాద్ తండ్రి పేరు సుబ్బారాయుడు వయసు 19 సం.రాలు నివాసం బాల్ నగర్ కాజీపేట కడప జిల్లా అను వ్యక్తి బస్సు యొక్క ముందు అద్దం పగలం వల్ల బస్సు ముందు భాగంలో పడి దాని తర్వాత అదే బస్సు తనపై ఎక్కడం వల్ల అతని యొక్క తలకు బలమైన గాయం తగిలి అక్కడికక్కడే మరణించడం జరిగింది. అంతేకాక ఇదే బస్సులో ప్రయాణిస్తున్నటువంటి ప్రయాణికులైన చిత్తూరు జిల్లాకు చెందిన స్వాతి, కడప జిల్లాకు చెందిన క్రాంతి ఇద్దరికీ కాలు విరగడం జరిగింది. బస్సు నడిపిన టువంటి బస్సు డ్రైవర్ నగేష్ కు కూడా కాలు విరగగా గాయపడిన వారిని అందరిని ఆసుపత్రికి పంపించడం జరిగింది. మృతుని



యొక్క తండ్రి సుబ్బారాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది అన్ని ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపారు.

## మహిళా ఎస్ఐ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షిస్తాం

కల్లూరు జూన్ 8 (తెలంగాణ పత్రిక) కల్లూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ డి.హరిత మీద దాడికి పాల్పడిన రాయల రాము, ఆయన అనుచరుల పట్ల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని మహిళల జోలికి వస్తే కఠినంగా శిక్షిస్తామని ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి నిప్పులు చెరిగారు.కల్లూరు మార్కెట్ యార్డ్ నందు నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో కలిసి ఆమె మాట్లాడుతూ కల్లూరు పోలీస్ స్టేషన్ మహిళా ఎస్సై హరిత పట్ల మద్యం మత్తులో ఆమె పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తామని శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన రాయల రాము మహిళా ఎస్సై పై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.సభ్య సమాజం క్షమించదని చట్టం,న్యాయం,ధర్మం అనే ఈ మూడు పదాలకు అర్థం తెలుసు కాబట్టి నిందితునీ పట్ల కఠినమైన సెక్షన్లు నమోదు చేసి శాంతి భద్రతలకు విగాథం కలిగించకుండా చట్టానికి పూర్తి స్వేచ్ఛను ఇచ్చామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య 15 సంవత్సరాలు సత్తుపల్లి నియోజకవర్గంలో ఎంతమంది పసుపు కుంకాలు తుడిపేశారు ఒక్కసారి గుర్తు చేసుకోండి అని హెచ్చరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమాయకులపై పోలీసు కేసులు బనాయించి వేధించింది నిజం కాదా అని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించింది తమరేనని అందుకే వందల కోట్ల పంచిన ప్రజల మిమ్మల్ని తిరస్కరించారని నిప్పులు జరిగారు. ప్రజాస్వామ్యంలో రాజకీయాలు చేయండి కానీ మహిళలను అడ్డం పెట్టుకొని మిమ్మల్ని విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలోనే సత్తుపల్లి నియోజకవర్గాన్ని నెంబర్ వన్ స్థానంలో ఉంచిన ఘనత ఎమ్మెల్యే డాక్టర్ మట్ట దంపతుల కే దక్కుతుందని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలో గడపగడపకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తుంటే చూసి ఓర్వలేకే సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ కుటుంబం పై బురద జల్లుతున్నారని ఎద్దేవ చేశారు. టిఆర్ఎస్ నాయకులు ఓట్ల కోసం ఎంత దిగజారుడు రా ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, సొసైటీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్,పోట్రు అర్జున్ రావు, ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు శివకుమార్ నాయక్, మాజీ ఎంపీటీసీ దామాల రాజు, జిల్లెల్ల కృష్ణారెడ్డి,లింగాల గ్రామ నాయకులు ఏనుగు సత్యంబాబు, ప్రముఖ న్యాయవాది పెద్దబోయిన రామ నరసింహారావు, లక్కినేని కృష్ణ,దారా రంగా,ఎనుముల రాము యాదవ్, దామాల సురేష్ బాబు,ఉబ్బన శ్రీనివాసరావు, నల్లగట్ల పుల్లయ్య, బైర్ల కాంతారావు,కంభంపాటి శ్రీనివాసరావు, బంక బాబు, రాజబోయిన శ్రీనివాసరావు,నోటి కృష్ణారెడ్డి, మట్ట రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాలు



బెజ్జంకి జాన్ 8 తెలంగాణ పత్రిక బెజ్జంకి మండలం వీరాపూర్గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలోఆదివారం ఉదయం పోచమ్మ బోనాలు సాయంత్రం ఎల్లమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు తో ఊరేగింపు గా డప్పు చెప్పులతో శివ సత్తుల పూనకాలతో ఎల్లమ్మ ఆలయానికి చేరుకొని నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో గౌడ కులస్తులు తాళ్ల పెల్లి రాజేశం, తాళ్లపెల్లి తిరుపతి, ముంజ శ్రీనివాస్, వడ్లకొండ అంజయ్య గట్టు అంజయ్య, గుర్రం రాజయ్య, గుర్రం అర్జున్, పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇంటి భూమి పూజలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి



నర్సంపేట జూన్ 08 (తెలంగాణ పత్రిక) దుగ్గొండి మండలం బొబ్బరోణి పల్లె గ్రామంలో ఇందిరమ్మ ఇంటి భూమి పూజ ముగ్గు కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇంటి నిర్మాణ పనులను లబ్దిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వ సూచించిన నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని తెలిపారు. లబ్ధిదారులకు విడతల వారీగా మొత్తం ఐదు లక్షల రూపాయలు అందజేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు మండల యువజన నాయకులు మందా అనిల్ కొలుగూరి సుమంత్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## యునైటెడ్ స్కూల్ నూతన భవన ప్రారంభోత్సవంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాహుల్ కిరణ్




తెలంగాణ పత్రిక జూన్ 08మునిపల్లి మండల కేంద్రంలోని తాటిపల్లి గ్రామంలో గొల్ల మల్లేశం గారి యునైటెడ్ స్కూల్ నూతన భవన ప్రారంభోత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాహుల్ కిరణ్ చంటి కార్యక్రమంలో మునిపల్లి మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నల్ల బెల్లి మండలం గొల్ల పల్లి గ్రామ స్మశాన వాటిక రోడ్డు నిర్మాణం కోసం ఆర్థిక సాయం అందజేసిన బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి ...

నల్లబెల్లి జూన్ 08 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి మండలం గొల్లపల్లి గ్రామ స్మశన వాటిక కు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్న క్రమంలో ఇట్టి విషయాన్ని గ్రామ ప్రజలు నల్లబెల్లి మండల మాజీ ఎంపీపీ డాక్టర్ డా" బానోతు సారంగపాణి దృష్టికి తీసుకు వెళ్లగా తను స్పందించి తన సొంత ఖర్చులతో స్మశాన వాటిక రోడ్డు ను బాగు చేయిస్తా, అని మాట ఇచ్చి ఈరోజు రోడ్డు పనులు పూర్తయిన సందర్భంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, చాలా కాలంగా స్మశాన వాటికకు వెళ్లడానికి అంతిమయాత్ర జరిగే క్రమంలో అనేక ఇబ్బందులకు ఎదుర్కనే క్రమంలో మా గ్రామ ప్రజల బాధను అర్థం చేసుకొని మంచి మనసుతో మాకు ఈ రోడ్డు నిర్మాణానికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించి రోడ్డు నిర్మాణం చేయించిన మాజీ ఎంపీపీ డాక్టర్ బానోతు సారంగపాణి కి మా గ్రామ అభివృద్ధి కమిటీ గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదములు . ఈ రోడ్డు నిర్మాణంలో గొల్లపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు స్వామి, ఎర్ర కృష్ణయ్య, దాసి రాజకుమార్, కూస కళింగరాజు,శ్రీపతి కొమురయ్య, చల్ల రాజయ్య, లేంకాల సాయిలు, సింగరా బోయిన కట్టయ్య, కర్టూరి సురేందర్, ఇమ్మడి రమేష్ , పొన్నాల యుగేందర్, లతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు...



# నేడు మిర్యాలగూడ కు మంత్రులు రాక ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పత్రాలు పంపిణీ





తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 8:సోమవారం సాయంత్రం 5:00 గంటలకు మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు ప్రభుత్వ జూనియల్ కళాశాల గ్రౌండ్ లో నిర్వహించే...ఇందిరమ్మ ఇళ్లుల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ , సన్నబియ్యం పంపిణీ భూ భారతి చట్టం పై అధికారులతో సమీక్ష సమావేశానికి విచ్చేస్తున్న ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క, పౌర సరఫరాల శాఖ ఇరిగేషన్ శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్,రోడ్లు భవనాల శాఖ సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు అతిరథ మహారథులు పాల్గొంటున్నారు. కావున మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ శాఖ, మండల నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, కిసాన్ సెల్, జడ్పీటీసీ లు, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు, కౌన్సిలర్స్, ఇన్చార్జ్ లు , యూత్ కాంగ్రెస్ నాయకులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కోరారు.

# టిప్పర్ డీ - 3 మూగజీవాలు మృతి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 8:అవంతిపురం గ్రామానికి చెందిన సిరికొండ వెంకటమ్మ భర్త వీరయ్య యొక్క 3 గేదెలు రెండు దూడలు మేత కోసం వెల్లి తిరిగి ఇంటికి రాకపోగా రాత్రి 11:30 గంటల సమయంలో వెంకటమ్మ తన గేదెలను వెతికి ఇంటికి తీసుకొని వస్తుండగా అదే సమయంలో ఆలగడప వైపు నుండి మిర్యాలగూడ వైపు వస్తున్న టిప్పర్ డ్రైవరు తన టిప్పర్ను అతివేగంగా అజాగ్రత్తగా నడిపి గేదెలను డీ కొనడంతో మూడు గేదెలు ఒక దూడ అక్కడికక్కడే మృతి చెందాయి.ఒక దూడకు బలమైన గాయాలు కావడంతో గేదెల యజమాని అయిన వెంకటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు టిప్పర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య వివరాలు తెలిపారు.

## కారు ఢీకొని మహిళా మృతి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 8:కారు ఢీకొని మహిళ మృతి. వివరాల ప్రకారం:మిర్యాలగూడ షాబునగర్ కి చెందిన పొట్లూరి అలివేలు (45) తల్లి బొజ్జ యశోద తో కలిసి గుంటూరుకు వెళ్లి తిరిగి వస్తుండగా జూన్ 7 తేదీన సాయంత్రం 6 గంటలకు గుంటూరు నుండి మిర్యాలగూడ కు లారీలో వస్తుండగా మార్గమధ్యలో కిష్టాపురం గ్రామ శివారులో రోడ్డు దాటుతున్న క్రమంలో రాత్రి 10 గంటల సమయంలో గుంటూరు నుండి మిర్యాలగూడ వైపుకు వస్తున్న. ఏపీ 07 డి 8989 కారు డ్రైవర్ తన కారును అతివేగంగా జాగ్రత్తగా నడిపి రోడ్డు దాటుతున్న అలివేలును టక్కరి ఇవ్వగా బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మరణించినది. మృతురాలు తల్లి బొజ్జ యశోద ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.




# కొండగట్టు మెట్ల దారి వద్ద ఉప్పు రమణారెడ్డి దారుణ హత్య... నిందితుల వివరాలు వెల్లడించిన: సీఐ




మల్యాల, జూన్ 8 (తెలంగాణ పత్రిక): మల్యాల మండలంలో సోమవారం ఉదయం దారుణం జరిగింది. కొండగట్టు మెట్ల దారి పక్కన ఉప్పు రమణారెడ్డి అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీశారు. తహశీల్దార్ సమక్షంలో పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం చేశారు. మృతుడి అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు సీఐ నీలం రవి తెలిపారు. ఈ హత్య కేసులో 8 మంది నిందితులను అదుపులో తీసుకొని విచారణ చేపడుతున్నట్లు హత్య వెనుక కారణాలపై విచారణ కొనసాగుతోందన్నారు. పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామన్నారు. ఆయనతోపాటు ఎస్ఐ నరేష్ కుమార్ ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో అర్హులైన పేదవాడికి న్యాయం తాజా మాజీ ఉపసర్పంచ్ శిరీష ప్రకాష్ గౌడ్..



చిగురుమామిడి,జూన్08: (తెలంగాణ పత్రిక): చిగురుమామిడి మండలం ముదిమానిక్యం గ్రామములో పదహారు మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా తాజా మాజీ ఉప సర్పంచ్ ముంజ శిరీష ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా నిరుపేదల సొంతింటి కలను నెరవేరుస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం అందిస్తుందని ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఒక్క గ్రామం కూడా లేదని అన్నారు.ఇది నిజమైన ఇందిరమ్మ రాజ్యం అర్హులైన పేదవాడికి న్యాయం జరుగుతుందన్నారు.ఇంటి నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న నిరుపేదలకు ఈ ఇంటి నిర్మాణం వారి కళలను సహకారం చేస్తున్నాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అర్హత గల నిరుపేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లతో పేద కుటుంబానికి నేడు పెద్ద పండుగ అయిందని అన్నారు. ఇంకా రెండో విడత.మూడో విడతలో ఇందిరమ్మ ఇండ్లు త్వరలో నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. కులము.మతము.పార్టీ అని చూడకుండా ప్రతి కుటుంబము సమాజంలో గౌరవంగా బ్రతకాలని చూస్తుందన్నారు.ఇది పేదల భవిష్యత్తును తీర్చిదిద్దే ప్రభుత్వమన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సహాయ పరికరాల దరఖాస్తు గడువు పొడగించాలి

షాద్ నగర్, జూన్ 8 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):వికలాంగుల కోసం ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్న సహాయ పరికరాల దరఖాస్తు గడువును ఈ నెల 30 వరకు పొడగించాలంటూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పీఆర్డీ) డిమాండ్ చేసింది. ప్రభుత్వ విడుదల చేసిన నోటిఫికేషన్ను తక్షణమే సవరించకుంటే ఆందోళన తప్పదని కమిటీ స్పష్టం చేసింది.ఈ మేరకు రంగారెడ్డి జిల్లా ఎన్పీఆర్డీ అధ్యక్షుడుఆశన్నగారి,భుజంగారెడ్డి మాట్లాడుతూ జూన్ 6న ప్రభుత్వం విడుదల చేసిన టీవీసీసీ/%జ%1/119/2024 నంబర్తో కూడిన నోటిఫికేషన్ ప్రకారం, జూన్ 7 నుండి 18 వరకు మాత్రమే ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొంది. కేవలం 11 రోజుల వ్యవధిలో అవసరమైన ధృవపత్రాలు సేకరించడం చాలా మందికి సాధ్యపడదు. ముఖ్యంగా గ్రామీణ వికలాంగులకు ఇది అసాధ్యం. దాంతో అనేకమంది లబ్ధిదారులు ఈ అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది" అని వివరించారు.భారీగా రూ.35 కోట్లు మంజూరు చేయడంపై ప్రభుత్వాన్ని ప్రశంసించిన ఆయన, గడువు పరిమితి విషయంలో సవరణ అవసరం ఉందన్నారు. అలాగే ఆన్లైన్ దరఖాస్తులతో పాటు ఆఫ్లైన్ ప్రక్రియకు కూడా అవకాశం కల్పించాలని కోరారు.వికలాంగులు సంవత్సరాలుగా




ఎదురు చూస్తున్న ఈ పథకం, తగిన సమయం కల్పించకపోతే, వారిలో తీవ్ర నిరాశను కలిగించే అవకాశం ఉందని భుజంగారెడ్డి పేర్కొన్నారు. "టీవీసీసీ చైర్మన్ ముత్తినేని వీరయ్య తక్షణమే జోక్యం చేసుకొని, సంబంధిత అధికారుల దృష్టికి సవరణ అవసరాన్ని తీసుకెళ్లాలి. లేకపోతే జాతీయ వేదిక ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం" అని హెచ్చరించారు.

# స్టాఫ్ నర్సుల దశాబ్దాల కళ నెరవేర్చిన ప్రభుత్వం మంత్రి దామోదర రాజనర్సింహ



సంగారెడ్డి జూన్ 8 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం..%ా%... జిల్లాలోని స్టాఫ్ నర్సా దశాబ్దాల కళ ప్రభుత్వం నెరవేరుస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదివారం తెలిపారు. నర్సింగ్ డైరెక్టర్ ఏర్పాటుతో నర్సింగ్ విద్యా బలోపేతం అవుతుందని పేర్కొన్నారు జిల్లాలో నాణ్యమైన విద్యా పరిమాణాలతో నరసులను తయారుచేసి మత, శిశు మరణాలు తగ్గించడమే లక్ష్యమని తెలిపారు. త్వరలోనే మార్గదర్శకాలు విడుదల అవుతాయని సూచించడం జరిగినది. అంటే జిల్లాలో విద్య బలంపీఠం చేయడానికి నర్సింగ్ డైరెక్టర్ ఏర్పాటుతో మరికొన్ని ప్రమాణాలు నర్సుల యొక్క సంఖ్య స్టాఫ్ నర్స్ ల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలియపరిచారు. జిల్లాలో ఇలాంటి మంచి పనులు చేస్తున్నటువంటి మంత్రి గారికి నర్సుల విభాగం నుండి అందరూ ధన్యవాదాలు తెలిపారు. మంత్రిగారు మా గురించి పట్టించుకోని మాకు మేలు చేస్తే ఆయనకు ఎప్పుడూ రుణపడి ఉంటామని శిశు మరణాలు శాఖల అధికారులు తెలపడం జరిగినది.

# జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా పసుమర్తి

కల్లూరు జూన్ 8 (తెలంగాణ పత్రిక)జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా పసుమర్తి చందర్ రావు తో ఆదివారం కల్లూరు డి ఎన్ పి ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ అధ్యక్షతన ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ రాష్ట్ర మహిళా నాయకులు ఉప్పల శారద ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత లు కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ఆర్య వైశ్యులు ఆర్థికంగా , రాజకీయపరంగా సామాజికపరంగా అభివృద్ధి పొందాలని సమాజంలో జరుగుతున్న సమస్యల పట్ల స్పందిస్తూ ఆర్యవైశ్య సమాజానికి అండగా ఉండాలని పేద ఆర్యవైశ్యులు కృషి చేయాలని కోరారు. అనంతరం పసుమర్తి చందర్ రావు మాట్లాడుతూ జిల్లాలో జిల్లా ఆర్యవైశ్య సంఘానికి ప్రత్యేక భవనం ఖమ్మం లో నిర్మించేందుకు కృషి చేస్తానని ఆర్యవైశ్యులకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 21 మండలాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక వనమా కిరణ్, గోళ్ళ రాధాకృష్ణ, కోశాధికారిగా పసుమర్తి వెంకటేశ్వరరావు, ప్రచార కార్యదర్శిగా కే బలరాం




,వర్కింగ్ ప్రెసిడెంట్ గా జి జగదీష్ కుమార్, నాగ బండి శ్రీనివాస్ ,మహిళా విభాగం దోసపాటి సంధ్యారాణి, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి పసుమర్తి రాంబాబు ఎన్నికైనట్లు వారు తెలిపారు.

# ప్రతిభకు పట్టం కడుతూ యువతకు ప్రేరణ ఇస్తున్న కోరుట్ల పట్టణ జనసేన పార్టీ.




కోరుట్ల తెలంగాణ పత్రిక జూన్ 8.కోరుట్ల పట్టణంలోని వంశీ డ్యాన్స్ అకాడమీ ప్రథమ సంవత్సర విజయోత్సవ వేడుకను పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో కోలాహలంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కోరుట్ల పట్టణ సీఐ సురేష్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల్లో మంచి ఉత్తేజం, చైతన్యం నింపే దిశగా ఈ డాన్స్ అకాడమీని నెలకొల్పారు అని ఈ పోటీ ప్రపంచంలో నేటి యువత అన్ని రంగాల్లో ముందు ఉండాలని అబ్దుల్ కలాం గారి స్ఫూర్తితో దేశ భవిష్యత్ నిర్మాణంలో తమ వంతు కృషి చేయాలని సందేశన్ని తెలిపారు, అలాగే రిటైర్డ్ ఆర్మీ సంధ్య కిషోర్ మాట్లాడుతూ నేడు పిల్లలు మొబైల్ ఫోన్ల వాడకంలో చూపిస్తున్న శ్రద్ధ వారి భవిష్యత్ ప్రణాళికల పైన చూపట్లేదు అని పిల్లలు సరైన దారిలో ప్రేరణ పొందాలని దేశ సేవలో కూడా పాలు పంచుకోవాలని దిశ నిర్దేశం చేశారు. తరువాత హిందువాహిని జిల్లా అధ్యక్షులు మరియు అధ్యాపకులు గట్ల ప్రకాష్, పిల్లల్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ డాన్స్ అకాడమీ ఎంతో మంచి డాన్సర్లను తయారు చేయాలని వారు చాల గొప్ప గొప్ప వేదికల పైన ప్రదర్శనలు ఇచ్చి కోరుట్ల పట్టణ పేరు ప్రఖ్యాతలను మరియు వారి డాన్స్ మాస్టర్ పేరుని నలు దిశల తెలిసేలా కష్ట పడాలని తెలిపారు, అలాంటి ప్రతిభనే వారి యొక్క విద్య రంగంలో కూడా చూపించి అందరికి ఆదర్శప్రాయంగా ఉండాలని శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు మరియు సనాతన ధర్మ పరిరక్షణ హిందూ ఐక్యవేదిక తెలంగాణ కన్వీనర్ అయిన వోద్నాల రామారావు మాట్లాడుతూ డాన్స్ మాస్టర్ వంశీ గత సంవత్సరం ఒక చిన్న ప్రమాదంలో తన కాళ్లకు ఫ్రాక్చర్ అయిన కూడ తనలోని తపనతో తన తల్లిదండ్రుల కళ్ళలో ఆనందం చూడాలని అతని కాలులో రాడ్ ఉన్న, ప్రమాదం జరిగిన ఆరు నెలలకే తిరిగి ఈ డాన్స్ అకాడమీ పెట్టి పిల్లలకు డాన్స్ నేర్పిస్తూ ఈరోజు కోరుట్లలో ఒక మంచి డాన్స్ మాస్టర్ గా గుర్తింపు పొందాడని కొనియాడారు, తనలాంటి ప్రతిభ ఉన్న యువకులకు జనసేన పార్టీ ఎల్లవేళలా అండదండలుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ ఎస్. ఐ. శ్రీకాంత్, పట్టణ ప్రముఖులు, వివిధ శాఖల అధికారులు మరియు జనసైనికులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# జవాన్ కప్ విజేత పోలీస్ టీం బహుమతులు ప్రధానం చేసిన. కొత్తగూడెం డిఎస్పి ఏఆర్ రెహమాన్.

కొత్తగూడెం ఆర్ సి జూన్ 8 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం. ...మీడియా ఎలెవన్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా ప్రకాశం స్టేడియంలో జరుగుతున్న జవాన్ కప్ క్రికెట్ టోర్నమెంట్ లో పోలీస్ జట్టు విజేతగా నిలిచింది. ఆదివారం జరిగిన ఫైనల్లో సింగరేణి టీమ్ పై 75 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన సింగరేణి తొలుత బౌలింగ్ ఎంచుకుంది... నిర్ణీత 18 ఓవర్లలో పోలీస్ టీమ్ 7 వికెట్ ల నష్టానికి 175 పరుగులు సాధించింది.ఆ జట్టులో బాల , హనుమంతు చెరో 44 పరుగులు భారీ స్కోరుకు బాటలు వేసారు.. సింగరేణి టీమ్ బౌలర్ లు రాంబాబు 3, అరూప్, శివ రెండు వికెట్లు సాధించారు. లక్ష్య చేదనకు బరి లోకి దిగిన సింగరేణి ఆదిలోనే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది... చివరికి 16 ఓవర్లలో 100 పరుగులు మాత్రమే సాధించి పరాజయం పాలైంది... మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా ట్రాఫిక్ ఎస్ ఐ నరేష్ ఎంపికయ్యారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ రవి కుమార్, డీఎస్పీ రెహ్మాన్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే షాబిర్ పాషా, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్




శ్రీనివాస్ 1 టౌన్ 3 టౌన్ సి ఐ లు కరుణాకర్, శివ ప్రసాద్ , సింగరేణి స్పోర్ట్ అధికారి పాలడుగు శ్రీనివాస్, టీ యూ డబ్ల్యూ జే జిల్లా అధ్యక్షులు ఇమ్మంది ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.. అనంతరం మాజీ సైనికులకు ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా మొదటి విజేత కు లభించే 30000 తో పాటు మొత్తం 70000 సైనికుల సంక్షేమ నిధికి జమ చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు..

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143